

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 50, పేజీలు : 10+4 వెల : 6.50



తమిళనాట పరువుహత్య..
యువకుని చంపిన బంధువులు 3లో

ఢిల్లీ, ఉత్తర భారతంలో పలుచోట్ల భూప్రకంపనలు 7లో


ఉగాది శుభాకాంక్షలు



శ్రీ శోభకృత్ ఉగాది పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

# ఆ 'సెల్ ఫోన్లు' ఏం చెప్పాయి!

## 10 గంటలు పైగా సుదీర్ఘంగా సాగిన కవిత మూడోరోజు విచారణ

### ఆమె వాడిన ఫోన్ల చుట్టూ తిరిగిన ప్రశ్నలు

### గతంలో తాను వాడిన ఫోన్లను మీడియాకు చూపి ఇడికి ఇచ్చిన కవిత

### విచారణ రాజకీయ కోణంలో సాగుతోందని ఇడికి కవిత లేఖ

### కార్యాలయం వద్ద 144 సెక్షన్ అమలు, భారీగా పోలీసు బలగాల మొహరింపు



ఇడికి అందజేసే ముందు ఫోన్లను మీడియాకు చూపుతున్న కవిత

**ప్రశ్నలే.. ప్రశ్నలు!**

ఢిల్లీ సర్కారుకు, సౌత్ గ్రూప్‌కు మధ్యవర్తి మీరేనా..?

ఢిల్లీ మద్యం వ్యాపారంతో మీకున్న సంబంధం ఏమిటి..?

ఆధారాలు ధ్వంసం చేసేందుకు సెల్‌ఫోన్లు ధ్వంసం చేసిన మాట నిజమేనా..?

ఎన్ని సెల్‌ఫోన్లు ధ్వంసం చేశారు?.. ఎవరు చెప్పారు?

ఇలా చేయడం చట్ట విరుద్ధమని మీకు తెలుసా..?

అని ఇడి అధికారులు అడిగినట్లు సమాచారం



మంగళవారం రాత్రి న్యూఢిల్లీలో విచారణ అనంతరం కారులో కవిత

**హైదరాబాద్, మార్చి 21. ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బిఆర్ఎస్‌సి ఎంఎల్‌సి, తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ కవితను ఢిల్లీలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు వరుసగా రెండవ రోజు గంటల పాటు సుధీర్ఘంగా విచారించారు. ఉదయం 11.30 గం టలకు మొదలైన కవిత విచారణ రాత్రి 9.40 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం గంట పాటు భోజన విరామం ఇచ్చిన ఈడీ అధికారులు మధ్యలో ఒక ≫2

# నెలాఖరులోగా 1442 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

### -మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బోధనాసుపత్రుల్లో 1442 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామక ప్రక్రియను నెలాఖరులోగా పూర్తి చేయాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వెరిఫికేషన్ సహా ఇతర ప్రక్రియలు పూర్తి అయిన నేపథ్యంలో తుది ఫలితాలు విడుదల చేసేందుకు అవసరమైన చర్యలు సత్వరంగా చేపట్టాలని మంత్రిఅధికారులకు సూచించారు. ఆరోగ్యశ్రీ పథకం అమలు, పురోగతిపై మంత్రి హరీష్ రావు మంగళవారం నెలవారీ సమీక్షను నిర్వహించారు. జూమ్ మీటింగ్ ద్వారా నిర్వహించిన సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, ఆరోగ్యశ్రీ సీఈవో విశాలాచ్చి, డీఎంఈ రమేష్‌రెడ్డి, నిమ్స్, ఎంఎన్‌జే డైరక్టర్లు, ఆరోగ్యశ్రీ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. డీఎంఈ,డీపీహెచ్, టీవీవీపీ పరిధిలోని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ కేసులు పెరగటం పట్ల మంత్రి హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు. 2021-22 సంవత్సరంతో పోల్చితే 2022-23 సంవత్సరంలో ఫిబ్రవరి నెల చివరి వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ ≫2

# సోదాల్లో మరిన్ని ప్రశ్నపత్రాలు

### రాజశేఖర్, రేణుక ఇళ్లలో లభ్యం

### లీకేజ స్కాంలో కీలక డాక్యుమెంట్లు స్వాధీనం

### గ్రూప్ 1 ప్రిలిమ్స్‌లో 100 మార్కులు వచ్చిన అభ్యర్థులపై ఆరా

### హైకోర్టులో విచారణ ఏప్రిల్ 11కు వాయిదా

### బండి సంజయ్‌కి సిట్ నోటీసులు.. 24న విచారణ

**హైదరాబాద్, మార్చి 21. ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీకేజి ఘటనలో మంగళవారం మరిన్ని పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో అరెస్టయి సిట్ కస్టడీలో వున్నతొమ్మిది మంది నిందితులను మంగళవారం నాడు నాలుగవ రోజు విచారించిన సిట్ అధికారులు ఈ సందర్భంగా రేణుక, రాజశేఖర్ ఇంట్లో సోదాలు నిర్వహించి మరిన్ని ప్రశ్నా పత్రాలతో పాటు కీలక డాక్యుమెంట్లను జప్తు చేశారు. ఇదే సమయంలో ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో జరిగిన విచారణ ఏప్రిల్ 11వ తేదీకి వాయిదా పడింది. ఈ కేసులో పేపర్ లీక్ వల్ల గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో వంద మార్కులు సాధించినట్లుగా చెబుతున్న అభ్యర్థులపై సిట్ అధికారులు ఆరా తీయసాగారు. ఇందులో భాగంగా జగిత్యాల సహా పలుచోట్ల తనిఖీలు నిర్వహించి కీలక సమాచారం సేకరించారు. మరోవైపు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్‌పై వ్యాఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు సిట్ అధికారులు మంగళవారం సాయంత్రం నోటీసులు జారీ చేశారు. దీనిపై ఈ నెల 24వ తేదీన సిట్ కార్యాలయానికి వచ్చి తగిన ఆధారాలు, వివరణ ఇవ్వాలని ఆదేశించారు.




మంగళవారం నిందితులను తీసుకువెళ్తున్న పోలీసులు

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ ఘటనపై సిట్ విచారణ వేగం పుంజుకుంది. ఈ కేసులో అరెస్టయిన తొమ్మిది మంది నిందితులను మంగళవారం హిమాయత్‌నగర్‌లోని సిట్ కార్యాలయంలో ఆరు గంటలకు పైగా విచారించిన సిట్ అధికారులు ఇదే సమయంలో కీలక నిందితులు రాజశేఖర్, రేణుకల ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మణికొండలోని రాజశేఖర్ ఇంట్లో గ్రూప్ వన్ సహా పలు పరీక్షలకు సంబంధించిన మరిన్ని ప్రశ్నా పత్రాలుల భ్యమయ్యాయి. ఇవన్నీ గ్రూప్ వన్ ప్రిలిమ్స్ జరగడానికి ముందుగానే అతను కొట్టేసినట్లు సిట్ అధికారులు భావిస్తున్నారు. ఇదే సమయంలో వికారాబాద్ జిల్లా గండీ డ్‌లో రేణుక ఇంట్లోనూ సిట్ అధికారులు సోదాలు నిర్వహించగా ఏఈ పరీక్షల ప్రశ్నా పత్రాలతో పాటు మరికొన్ని కీలక డాక్యుమెంట్లు లభించినట్లు సమాచారం. ఈ డాక్యుమెంట్లు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్‌కు సంబంధించినవిగా సమాచారం. సోమవారం బడంగ్‌పేట్‌లోని ప్రవీణ్ ఇంట్లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించగా కొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలతో పాటు ఇంకొన్ని డాక్యుమెంట్లు లభించాయి. ≫7

## సెక్షనాఫీసర్ శంకరలక్ష్మి విచారణ

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నా పత్రాల లీకేజి వ్యవహారం మంగళవారం కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో తొమ్మిది మంది నిందితులను అరెస్టు చేసిన సిట్ అధికారులు వారిని తమ కస్టడీలోకి తీసుకుని విచారిస్తుండడం తెలిసిందే. ఈ కేసులో కీలకంగా వున్న టెక్నికల్ విభాగం ఉద్యోగి రాజశేఖర్, కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ వద్ద పిఎగా వున్న ప్రవీణ్‌లను ఇప్పటికే పలుమార్లు విచారించిన సిట్ అధికారులు కీలక సమాచారం సేకరించారు. ఇందులో భాగంగా కమిషన్ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి పేషీలో సెక్షన్ ఆఫీసర్‌గా వున్న శంకర లక్ష్మిని సిట్ అధికారులు మంగళవారం సిట్ కార్యాలయానికి పిలిపించి కొంత సేపు విచారించారు. శంకర లక్ష్మి కంప్యూటర్‌ను తమకు అనుకూలంగా మలచుకున్న రాజశేఖర్, ప్రవీణ్‌లు ఆ కంప్యూటర్ నుంచి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ సహా ఏఈ, టౌన్ ప్లానింగ్ ≫2



# మళ్లీ వ్యాపిస్తున్న కరోనా

### రికవరీలు పెరుగుతున్నా ఆగని వైరస్ ఉధృతి

**జెనీవా, మార్చి 21:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్త కొత్త వేరియంట్లు ప్రజలను మరింతగా కలవరపెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.26 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.20 లక్షలమంది చనిపోయారు. మరో 40,193 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.56 కోట్లకుపెరిగాయి. మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు తేలింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.73 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2.02 కోట్లమంది చనిపోయారు. మరో 6475 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లోనే కొనసాగుతున్నారు. రికవరీలు 24.29 కోట్లకుపైగా ఉంటే మరో 23.73 లక్షలమంది వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.54 కోట్లమందికి కరోనాసోకి 16.18 లక్షలమంది చనిపోయారు. మరో 7410 మందిపరిస్థితివిషమించింది. రికవరీలు 12.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.28 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.49కోట్లమందికికరోనాసోకి 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,521 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.87 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తూనే ఉన్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.81 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,184 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 లక్షలకుపైగా నమోదుకాగామరో 4,63,047 మందిపరిస్థితి మరింత విషమంగా తయారయింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి వైరస్‌సోకి 2,58,623 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నప్పటికీ మరో 4,66,976 మందిఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతుండటం గమనార్హం. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.39 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,500 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగామరో 1,26,720 మందిపరిస్థితి మరింత విషమంగా ఉన్నట్లు ఆదేశాల ఆరోగ్యశాఖ నివేదికలు స్పష్టంచేస్తున్నాయి.






# రెండువేల నోట్లు ఆపలేదు..

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, మార్చి 21:** వాణిజ్యబ్యాంకుల ఎటిఎంలలో రెండువేలనోట్లను ఉపసంహరించాలని ఎలాంటి ఉత్తర్వులు జారీచేయలేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పేర్కొన్నారు. అలాగే రెండువేల కరెన్సీనోట్లను ప్రింటింగ్ నిలిపివేయాలని, తద్వారా ఈ కరెన్సీనోట్లను బ్యాంకుఎటిఎంలలో నిలిపివేయాలని నిర్ణయించినట్లు వచ్చిన వార్తలు నిరాధారమని ఆమె అన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకింగ్ అధిపతులతోజరిగిన సమావేశంలోనే ఆర్థిక మంత్రి ఈ సమాచారం స్పష్టంచేసారు. ఇటీవలికాలంలో బ్యాంకులు ఇకపై రెండువేల రూపాయల కరెన్సీనోట్లను తప్పించాలని, చిన్న డినామినేషన్‌నోట్లను ఉంచడంద్వారా ప్రజలకు ప్రయోజనం కల్పించాలనినిర్ణయించాయని వార్తలు వెలువడటంతో కస్టమర్లలో ఆందోళన పెరిగింది. అలాగే రెండువేల ≫2

# సిసోడియా బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, మార్చి 21. ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు విచారణను వాయిదా వేసింది. సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కో ర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సిసోడియా తరపున వాదించిన ఆయన న్యాయవాది తన క్లయింట్ ఈ కేసులో సిబిఐ, ఈడీ వర్గాలకు పూర్తి గా సహకరిసున్నారని, సిబిఐతో పాటు ఈడీ నిర్వహించిన దాడుల్లో ఇప్పటి వరకు సిసోడియాకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్షాలు లభించలేదని తెలిపారు. సిసోడియాను ఇప్పటికే రోజులతరబడి కస్టడీలో వుంచుకుని విచారణ జరిపారని, కస్టడీ పొడిగింపు కూడా అవసరం లేదని ఆయన వాదించారు. సిసోడియా భార్య అనారోగ్యం తో బాధపడుతున్నారని, కుమారుడు విదేశాల్లో వున్నందున ఆయనకు వెంటనే బెయిలు మంజూరు చేయాలని న్యాయవాది కోర్టును కోరారు. లిక్కర్ పాలసీలో ≫2



మంగళవారం జైనూర్ మండలంలో జరిగిన పాదయాత్రలో కాంగ్రెస్ నేత భట్టి

# కొమురం భీం ఆశయాలు నెరవేరడం లేదు

### బ్రిటిష్, నిజాంల కాలంలోనూ ఇంత నియంతృత్వం లేదు

### అటవీ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం: భట్టి విక్రమార్క

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** బట్టి పాదయాత్ర ఆరవ రోజుకు చేరింది. మంగళవారం రోజు పాదయాత్ర జైనూర్ మండలం జామ్నే నుంచి ప్రారంభమై రాసి మెట్ట, బుసిమెట్ట, బుసి మెట్ట క్యాంపు మీదుగా కెరిమెరి గ్రామానికి చేరుకున్నది. పాదయాత్రలో తమ బాధలను, గోడును గిరిజనులు వెళ్ళబోసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలే, పింఛన్లు ఇవ్వడం లేదు. మిషన్ భగీరథ నీళ్లు రావట్లేదు. నాసిరకమైన రేషన్ బియ్యం తినడం వల్ల కడుపునొప్పి వస్తుందని చెప్పారు. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ కూడా రావడం లేదు, వైద్యం అందడం లేదు. పీజీ చదివినా కూడా సర్కార్ నౌకరి దొరకడం లేదు. ప్రతి గ్రామంలో అటవీ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతూన్నాయి,ఇలా సమస్యల వలయంలో జీవిస్తున్నామని వారి ఆవేదన అడుగడుడునా వివరించే ప్రయత్నం చేశారు. జైనూర్ మండలం జామ్నే గ్రామం నుంచి కెరిమెరి వెళ్తుండగా మార్గమధ్యంలోని బూసిమెట్ట క్యాంపు(అంది సమాజం తెగ) గిరిజనులు ఎదురొచ్చి, ప్రభుత్వం తీసుకువచ్చిన ≫2



మంగళవారం న్యూఢిల్లీలో జూనియర్ ఆర్చెరీ టీమ్‌ను సన్మానిస్తున్న కేంద్రమంత్రి అర్జున్ ముండా

## నకిలీ జనన,మరణ సర్టిఫికెట్లపై ముగిసిన విజిలెన్స్ విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి21:** జిహెచ్‌ఎంసీలో కలకలం రేసిన జనన,మరణ ఫేక్ సర్టిఫికేట్లపై విజిలెన్స్ విచారణ ముగిసింది. ఈవీడిఎం డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి విజిలెన్స్ నివేదికను జిహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేశ్‌కుమార్‌కు అందజేశారు. మొత్తం 400 మీసేవా కేంద్రాల్లో 21వేల నకిలీ జనన,మరణ ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసినట్లు గుర్తించారు. 40 మీసేవా కేంద్రాల్లో... ఒక్కో కేంద్రంలో 100 కంటే ఎక్కువ నకిలీ జనన,మరణ ధృవపత్రాలు జారీ చేసినట్లు విజిలెన్స్ విచారణలో తేలింది. నివేదికను పరిశీలించిన జిహెచ్‌ఎంసీ అధికారులు నకిలీ ధృవపత్రాలు జారీ చేసిన 100 మీ సేవా కేంద్రాలపై కేసులు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు కేసులు నమోదు చేయాలని హైదరాబాద్, సైబరాబాద్,రాచకొండ,సిద్దిపేట పోలీస్ కమిషనరేట్లకు జిహెచ్‌ఎంసీ అధికారులు సిఫార్సు చేశారు. గతేడాది మార్చి నుంచి డిసెంబర్ మధ్య జారీ అయిన 31,454 ధృవపత్రాలను ఇప్పటికే జిహెచ్‌ఎంసీ రద్దు చేసింది. అందులో 27,328 బర్త్,4126 డెత్ సర్టిఫికేట్లు ఉన్నాయి.

# రెండువేల నోట్లు ఆపలేదు..

≫కరెన్సీ నోట్లను దశలవారీగా ఉపసంహరించాలనినిర్ణయించినట్లు కూడా వార్తలు వెలువడ్డాయి. అంతకు ముందు ఇండియన్‌బ్యాంకు ఎటిఎంలలో రెండువందల రూపాయలనోట్లను ఎక్కువ లోడ్‌చేసింది. అలాగే 2వేల కరెన్సీ నోట్లను ఎటిఎంలలో లోడ్‌చేయలేదు. అయితే కస్టమర్లు బ్యాంకు బ్రాంచ్‌లకు వచ్చి రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను మార్పిడిచేసుకోవచ్చని, అలాగే 2వేలనోట్లను బ్యాంకుశాఖల్లో డిపాజిట్లుచేసుకోవచ్చని ఇండియన్‌బ్యాంకు స్పష్టంచేసింది. ఎక్కువశాతం రెండువందల కరెన్సీనోట్లనే లోడింగ్ చేస్తున్నట్లు కూడా ప్రకటించింది. కస్టమర్లకు అవసరం అయితే ఈ ఉన్నతస్థాయి కరెన్సీనోట్లను బ్యాంకశాఖల్లో విత్‌డ్రా చేయవచ్చు.అలాగే డిపాజిట్‌చేయవచ్చని,ఎటిఎంలలోకూడా రెండువేలనోట్లు డిపాజిట్‌చేసుకోవచ్చని బ్యాంకు స్పష్టంచేసింది. మార్చి ఒకటవ తేదీనుంచే ఎటిఎంలలో రెండువేల నోట్లకు బదులుగా రెండు వందలనోట్లు తమ బ్యాంకు ఎటిఎంలలో లభిస్తాయని బ్యాంకు తెలిపింది.

## బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

≫ మార్పు లు, చేర్పులు చేయడం ఒక మంత్రిగా సిసోడియా తన విధులను నిర్వహించారని, ఇందులో తప్పు పట్టాల్సిన అవసరం ఏముందని, ఈ విషయం అప్పట్లో ఢిల్లీ లెఫ్టి నంట్ గవర్నర్ సక్సేనాకు కూడా తెలుసునని న్యాయవాది తెలిపారు. దీనిపై సిబిఐ తరపున వాదించిన న్యాయవాది సిసోడియాకు బెయిలు ఇస్తే సాక్షాలు తారుమారు అయ్యే ప్రమాదం వుందని, వాటిని ధ్వంసం చేసే అవకాశాలు కూడా వున్నాయని తెలిపారు. ఈ కేసులో 60 రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు చేయాల్సి వుందని, ఇందుకు సిబిఐ కసరత్తులు చేస్తోందని, ఈ సమయంలో సిసోడియా బయటకు వస్తే విచారణ సమయంలో రాజీ పడాల్సి వుంటుందని న్యాయవాది తెలిపారు. ఈ కేసులో సి సోడియా పాత్ర కచ్చితంగా వుందని, ఇందుకు ఆయన తరచూ ఫోన్‌లను మార్చడమే సాక్షమని సిబిఐ తరపు న్యాయవాది తెలిపారు.

## 'శోభకృత్'నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి21:** రాష్ట్ర ప్రజలకు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 'శోభకృత్' నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది.. రైతులకు,ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చనున్నదని సిఎం కెసిఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీరు, తాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణలో నిత్య వసంతం నెలకొన్నదని సిఎం తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా దాని అనుబంధ రంగాలు,వృత్తులు బలపడి,తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని సిఎం కెసిఆర్ అన్నారు. తెలంగాణ సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. 'శోభకృత్' నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు భారత దేశం మరింత గొప్పగా అభివృద్ధి సాధించాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు.

## పేపర్ లీకేజీ నిందితురాలు రేణుక సస్పెన్షన్

### ఆమె భర్త డాక్యా నాయక్ కూడా సస్పెన్షన్

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) పేపర్ లీకేజీ కేసులో మరో ముందడుగు పడింది. పేపర్ లీకేజీ కేసులో టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్‌ను సస్పెండ్ చేయగా.. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌రెడ్డిని ఉద్యోగం నుంచి టర్మినేట్ చేస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు పేపర్ లీకేజీలో ప్రవీణ్, రాజశేఖర్ తరువాత ప్రధాన నిందితులుగా ఉన్న రేణుక, ఆమె భర్త డాక్యా నాయక్‌ను కూడా వారు పనిచేస్తున్న సంస్థల నుంచి సస్పెండ్ చేశారు. వనపర్తి జిల్లా సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో హిందీ టీచర్‌గా పనిచేస్తున్న రేణుకను సస్పెండ్ చేసినట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అలాగే వికారాబాద్ జిల్లా కుల్కచర్లలో ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రేణుక భర్త డాక్యా నాయక్‌ను కూడా విధుల నుంచి తప్పించి సస్పెండ్ చేసినట్టు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది. రేణుక చంచల్‌గూడ మహిళా జైల్లో.. డాక్యా నాయక్ చంచల్‌గూడ జైల్లో ఉండగా.. వారిని విచారణ నిమిత్తం సిట్ అధికారుల సమక్షంలో ఉన్న సంగతి తెలిసిందే.

# 1442 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

≫ కేసులు గణనీయంగా పెరిగాయన్నారు. డీఎంఈ పరిధిలో 72,225 నుంచి 1,08,223కు పెరగగా.. టీవీవీపీలో 66,153 నుంచి 99,744కు పెరిగాయన్నారు. డీపీహెచ్ పరిధిలో కొత్తగా ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం కావడం వల్ల 14,965 కేసులు నమోదు అయ్యాయి. ఈ పెరుగుదలకు కృషి చేసిన వైద్య ఆరోగ్య సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. కొత్తమెడికల్ కాలేజీల ద్వారామరిన్ని పీజీసీట్లు అందుబాటులోకి రావడం, ఆసుపత్రుల్లో సౌకర్యాలు పెరగటం, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరగటం, డైరక్టర్ ఆఫ్‌పబ్లిక్ హెల్త్ పరిధిలోని ఆసుపత్రుల్లోనూ ఆరోగ్యశ్రీ సేవలు మొదలుపెట్టడం వల్ల ఈ గణనీయమైన మార్పు సాధ్యమైందన్నారు. ఆరోగ్యశ్రీ బృందంతోపాటు, ఆరోగ్య మిత్రలు చేస్తున్న కృషి కూడా ఇందులో ఉందన్నారు. ఈహెచ్‌ఎస్, జేహెచ్‌ఎస్ పథకాలు మరింత ప్రతిభావంతంగా అమలయ్యేలా చూడాలన్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వెల్‌నెస్ సెంటర్ల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని మంత్రి ఆదేశించారు.

# కొమురం భీం ఆశయాలు నెరవేరడం లేదు

≫ ధరణి వల్ల తమకు కొత్త పాసుపుస్తకాలను ఇవ్వలేదని, పాత పాస్ పుస్తకాలను చూపిస్తూ భట్టికి ఫిర్యాదు చేశారు. తమకున్న భూమిని ధరణిల్లో ఎక్కించకుండా, ఆన్‌లైన్ చేయకుండా, చేస్తే మేము చచ్చినట్టే కదా బతికి ఉన్న మమ్మల్ని ప్రభుత్వం సచ్చినోళ్ల కింద చూస్తున్నది. రైతుబంధు మొదటి సారీ వచ్చింది తర్వాత రావట్లేదు. గిరిజనులకు ఇచ్చిన పట్టా భూములను రెవెన్యూ అధికారులు దఱణిలో ఆన్‌లైన్ చేయకపోవడంతో, రుణమాఫీ కాకపోవడంతో పాటు రైతుబంధు, రైతు భీమా గిరిజనులు కోల్పోతున్నారు. నాసిరకం రేషన్ బియ్యం ఇస్తున్నందున తినలేక పోతున్నామని, బియ్యం తీసువచ్చి ఆయనకు చూపించారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచగా మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం పొయ్యిలో పెట్టుకోవడానికి అడవి నుంచి కట్టెలు తెచ్చుకోనివ్వట్లేదు. అడవిలో ఉన్న గిరిజన బిడ్డలు ఎట్లా వండుకోవాలి, ఏమి తినాలి, అడవిలో హక్కులు లేకుండా చేస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం భూమి పట్టాలు ఇచ్చింది. కేసిఆర్ ప్రభుత్వం కొత్త పట్టా పాస్ బుక్కులు ఇవ్వడం లేదు. ధరణి ఆన్‌లైన్‌లో మా భూములు వివరాల ఎక్కించడం లేదు. ధరణిలో పేరు లేకపోతే బతికి ఉన్నా చచ్చినట్టే కదా? అంటూ గిరిజనుల వద్ద ఉన్న పాత పాస్ పుస్తకాలు తీసుకువచ్చి బట్టి విక్రమార్కకు చూపిస్తూ గోడును వెళ్ళబోసుకున్నారు. అటవీ అధికారులు మమ్మల్ని అడవిలోకి పోనివ్వడం లేదు, కాయలు, పండ్లు, తేనే, కుంకుడు కాయలు కూడా తెచ్చుకొనివ్వడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఈ ఇచ్చిన రైతు రుణాల మాఫీ చేస్తాం అన్నారు. కానీ మాకు మాఫీ కాలేదు. బ్యాంక్ వాళ్ల లోన్లు కట్టాలని మమ్మల్ని వేధిస్తున్నారు. ఇండ్లు లేవు..కనీసం బాత్ రూమ్‌లు కూడా లేవు ఆడవాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. తినడానికి కూడా రేషన్ బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదు. ఆ బియ్యం కూడా దొడ్డు బియ్యం మాత్రమే... మీరే చూడండి.. ఈ బియ్యంతో అన్నం ఎలా తినాలి. కాంగ్రెస్ ప్రభుత్వం 9 రకాల వస్తువులు ఇచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కరేంట్ కూడా తీసేస్తున్నారు. మేము ఎలా బతకాలి, అని వారి ఆవేదనను భట్టి ముందు వెలిబుచ్చారు. ఆయన స్పందిస్తూ సమస్యలన్నిటికి పరిష్కారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రావడమే అడవి తల్లి గిరిజన ఇల్లు లాంటిది, అడవిని గిరిజనులు కాపాడుకుంటారు కానీ నష్టం చేయరు. అడవితో మమేకమై బతుకుతున్నారు. ఇబ్బంది పెడితే ఉద్యమం తప్పదు తెలంగాణ తెచ్చుకుందే ఆత్మగౌరవాన్ని భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోం. గిరిజన బ్రతుకులు మార్చడం కొసం కాంగ్రెస్ హయాంలో ఎస్టి,ఎస్సి సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చాం. ధనిక రాష్ట్రంలో ఐటిడీఏలను నిర్వీర్యం చేసి గిరిజన బతుకు ఆగం చేస్తున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం.

**బ్రిటిష్, నిజాములను తలపిస్తున్న బిఆర్‌ఎస్ పాలన....**

గిరిజనుల బాధలు ఉంటే ఈ ప్రభుత్వం ఎంత కర్కశంగా ఉందో అర్థమవుతుంది. నిజాం, బ్రిటిష్ పరిపాలనలో కూడా గిరిజనులపై ఇంత నియంతృత్వం లేదు జల్, జంగల్, జమీన్ అని అడవి బిడ్ల కోసం పోరాటం చేసిన కొమరం భీమ్‌ను అరెస్ట్ చేసిన బూసిమెట్ట క్యాంపు ప్రాంతాన్ని మంగళవారం పాదయాత్రలో సందర్శించారు. భట్టి మాట్లాడుతూ అడవి మనది, అడవిపై హక్కులు కూడా మనవే మనల్ని ఆపేదెవరు, మీహక్కులను కాపాడుతాను, మీ వెనుక కాంగ్రెస్ పార్టీ ఉంది, వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమే, అప్పుడు మీ అందరికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి ఎల్ మురుగన్‌తో భేటీ అయిన గుయానా వ్యవసాయ మంత్రి జుల్ఫికర్ ముస్తాఫా

## వారం - వర్జ్యం

**22-3-2023 బుధవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
పాడ్యమి రా.09-40; ఉత్తరాభాద్ర సా.04-46
వర్జ్యం తె.04-24 ల 05-57
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు.శుభ కార్యాలు నిర్వహిస్తారు.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** సంతోషంగా గడుపుతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**సింహం:** వాహన ప్రాప్తి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** గృహ సౌఖ్యం. ఒత్తిడికి లోనవుతారు. శుభ వార్తలు వింటారు.

**తుల:** సామాన్య ధన లాభాలుంటాయి. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**ధనస్సు:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**మకరం:** ఉన్నతాధికారులకు బాగుంటుంది.విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త.

**కుంభం:** ఆకస్మిక సంఘటనలు జరిగే అవకాశం. సామాన్య విజయం.

**మీనం:** ప్రశాంతంగా గడుస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది.

- **పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

## శంకరలక్ష్మి విచారణ

≫ మరికొన్ని ప్రశ్నా పత్రాలను కాజేసినట్లు తేలడం విదితమే. శంకర లక్ష్మి తన కంప్యూటర్ పాస్ వర్డ్‌ను టేబుల్‌పై వున్న చిన్న పుస్త కంలో రాసి వుం చగా దానిని తెలుసుకుని కంప్యూటర్‌ను హ్యాక్ చేసినట్లు రాజశేఖర్, ప్రవీణ్‌లు చెప్పడం తెలిసిందే. అయితే ఇదంతా అబద్ధమని శంకర లక్ష్మి ఇంతకు ముందే కమిషన్ కార్యాలయంలో జరిగిన సిట్ విచారణలో వెల్లడించారు. ఇప్పుడు ఇదే విషయమై సిట్ అధికారులు ఆమెను సిట్ కార్యాలయానికి పిలిపించి కొన్ని అం శాలపై ప్రశ్నలు సంధించి వాటికి సమాధానాలు రాబట్టారు.

# ఆ 'సెల్ ఫోన్లు' ఏం చెప్పాయి!

≫ సారి టీ బ్రేక్ ఇ చ్చారు. ఈడీ కార్యాలయంలో ఈ నెల 11వ తేదీన కవితను ఈడీ అధికారులు తొమ్మిది గంటల పాటు విచారించడం తెలిసిందే. ఈ సందర్భంగా కవి త ఫోన్‌ను ఈడీ అధికారులు జప్తు చేయడం విదితమే. ఈ విచారణ తరువాత ఈ నెల 16వ తేదీన మరోసారి విచారణకు రావాలని కవితను కోరగా ఆమె సుప్రీం కో ర్టులో పిటిషన్ దాఖలు చేసి, అనారోగ్య కారణాలతో విచారణకు గైర్హాజర్ అయ్యారు. దీంతో ఈడీ అధికారులు మరోసారి కవితకు నోటీసులు ఇచ్చి ఈ నెల 20వ తేదీన విచారణకు రావాలని ఆదేశించారు. ఇందులో భాగంగా కవిత సోమవారం నాడు ఈడీ కార్యాలయానికి విచారణకు వెళితే పదిన్నర గంటల పాటు విచారించి, మంగళవారం మరో దఫా విచారణకు రావాలని ఈడీ అధికారులు ఆదేశించారు. ఈడీ ఆదేశాల మేరకు కవిత ఉదయం 11.30 గంటలకు ఈడీ కార్యాలయానికి విచారణకు చేరుకోగా రాత్రి తొమ్మిదిన్నర గంటల వరకు విచారణ సాగింది. కవిత రెండవ రోజు విచారణలో గతంలో ఆమె వాడిన ఫోన్ల చుట్టూ సాగినట్లు తెలిసింది. ఈ స్కాం వెలుగు చూశాక కవిత అనేక ఫోన్లను ధ్వంసం చేసినట్లు ఆరోపణలు రావడం తెలిసిందే. ఇందులో భాగంగా తాను ఎలాంటి ఫోన్లను ధ్వంసం చేయలేదని పేర్కొన్న కవి త తాను గతంలో వాడిన పది ఫోన్లను సీల్డ్ కవర్‌లో వుంచి వాటిని మీడియాకు చూపి, ఆనక ఈడీ అధికారులకు సమర్పించారు. కాగా కవిత విచారణను ఈడీ అధికా రులు వీడియో తీశారని తెలిసింది. కవితను అక్రమ నగదు రవాణా నిరోధక చట్టం సెక్షన్ 50తో పాటు సెల్‌ఫోన్‌ల ధ్వంసంపైనా ప్రశ్నించారని తెలిసింది. ఈడీ జాయి ంట్ డైరెక్టర్ జోగిందర్ నేతృత్వంలో మహిళా అధికారి సమక్షంలో ఈ విచారణ సాగింది. కాగా కవిత విచారణ సందర్భంగా ఈడీ కార్యాలయ పరిసరాలలో 144 సెక్షన్ విధించి పెద్ద ఎత్తున పోలీసు బలగాలను రంగంలో దించారు.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత ఈడీ నాలుగవ దఫా విచారణ ముగిసింది. గత డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లోని కవిత ఇంట్లో ఏడు గంటల పాటు సాగిన ఈడీ విచారణ ఈ నెల 11వ తేదీన ఢిల్లీలో రెండవ దఫా విచారణ జరగడం తెలిసిందే. తాజాగా సోమవారం నాడు ఉదయం పదిన్నర గంటల పాటు సాగి న విచారణ మంగళవారం నాడు పది గంటల పాటు కొనసాగింది. ఉదయం 11.30 గంటలకు మొదలైన విచారణ రాత్రి తొమ్మిదిన్నన గంటల వరకు సాగింది. మధ్యన ఒకసారి గంట పాటు భోజనం కోసం, ఆ తరువాత టీ బ్రేక్ కోసం పావు గంట విరామం ఇచ్చారు. కాగా కవిత రెండవ రోజు విచారణ ప్రధానంగా గతంలో ఆమె వాడిన సెల్‌ఫోన్ల చుట్టే సాగినట్లు తెలిసింది. లిక్కర్ స్కాంకు సంబంధించి హైదరాబాద్‌లో సౌత్ గ్రూప్ సమావేశాల గురించి కవితను ప్రశ్నించిన ఈడీ అధికారులు ఇదే సమయంలో ఆ సమయంలో వాడిన ఫోన్ల గురించి వివరాలు అడిగారని సమాచారం. ఈ స్కాంలో సౌత్ గ్రూప్ నుంచి ఆప్‌కు వంద కోట్ల రూపాయలు వెళ్లిన వివరా ల గురించి కవితను ఈడీ అధికారులు మరోమారు ప్రశ్నించినట్లు సమాచారం. ఢిల్లీ సర్కారుకు సౌత్ గ్రూప్‌కు మధ్యవర్తి మీరేనా...? ఢిల్లీ మద్యం వ్యాపారంతో మీకున్న సంబంధం ఏమిటీ...? ఈ స్కాంలో మీ పాత్ర ఎంతవరకు వుంది...? అని ఈడీ అధికారులు కవితను ఒకటికి పలుమార్లు ప్రశ్నించారని తెలిసింది. దీంతో పాటు ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొని అరెస్టయిన వారిని ఇదివరకు ఎప్పుడైనా కలిశారా...? సమీర్ మహేంద్రుతో ఎన్నిసార్లు భేటీ అయ్యారు...? అరబిందో డైరక్టర్ శరత్ చంద్రారెడ్డిని ఎన్నిసార్లు కలిశారు...? వారితో ఎంతకాలం నుంచి పరిచయం వుంది...? ఇందులో లిక్కర్ స్కాం వెలుగుచూసిన తరువాత వేరే ఏదైనా వ్యాపారాలు చేబట్టారా...? అని ఈడీ అధికారులు కవితను ప్రశ్నించారని సమాచారం. ఈ కేసులో ఆధారాలు ధ్వంసం చేసేందుకు సెల్‌ఫోన్లు ధ్వంసం చేసిన మాట నిజమేనా ...? ఎన్ని సెల్‌ఫోన్లు ధ్వంసం చేశారు...? వాటిని ఎవరు చెబితే ధ్వంసం చేశారు...? ఇలా చేయడం చట్ట విరుద్ధమని మీకు తెలుసా...? అని ఈడీ అధికారులు అడిగినట్లు సమాచారం. తాను సెల్‌ఫోన్లను ధ్వంసం చేసినట్లు వచ్చిన ఆరోపణలను కవిత ఖండించారని తెలిసింది. తాను గతంలో వాడిన సెల్‌ఫోన్లను ఇస్తున్నట్లు, వీటిని తాను ఎక్కడ ఖరీదు చేసిందో..? కూడా కవిత ఈడీ అధికారులకు వివరించారని సమాచారం. ఈ స్కాంలో తన పాత్ర ఏమీ లేదని, కావాలనే తనను కొందరు ఇరికించారని కవిత వాపోయినట్లు సమాచారం. తన విచారణ రాజకీయ కోణంలో సాగుతున్నట్లుగా కవిత వాపోయినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి కవిత ఈడీ అధికారుల కు ఒక లేఖ అందించారు. ఒక మహిళను కావాలని టార్గెట్ చేయడం సరైన పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకున్నా, కేవలం ఎవరో చేసిన ఆరోపణల కారణంగా అనుమానితురాలుగా పేర్కొంటూ గంటల తరబడి సుదీర్ఘంగా విచారించడం అన్యాయమని కవిత చెప్పారని సమాచారం. కాగా కవితను ఈడీ కార్యాలయంలోని మూ డవ అంతస్తులో విచారించారు. ఓవైపు కవిత విచారణ సాగుతుండగానే కవిత తరపు న్యాయవాదులకు ఈడీ అధికారుల నుంచి ఫోన్ వెళ్లింది. వెంటనే కార్యాలయాని కి రావాలని కోరగా కవిత తరపున వ్యక్తిగతంగా వున్న న్యాయవాది సోను భర త్ కుమార్ మరికొందరు న్యాయవాదులతో కలిసి రాత్రి ఏడు గంటల సమయంలో ఈ డీ కార్యాలయానికి వచ్చారు. అయితే సోను భరత్ కుమార్ ఒక్కరినే లోపలికి అనుమతించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఈడీ అధికా రుల పిలుపు మేరకు వారు అడిగిన వివరాలు అందించేందుకు వచ్చామని తెలిపారు.

**విచారణ సుదీర్ఘంగా సాగడంతో అరెస్టుపై వార్తలు...9.40 గంటలకు బయటకు రావడంతో బిఆర్‌ఎస్ శ్రేణుల్లో సంతోషం**

ఇదిలావుండగా లిక్కర్ స్కాంలో కవితను ఈడీ అధికారులు ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో వరుసగా రెండవ రోజు సుదీర్ఘంగా పది గంటలపాటు విచారించడంతో ఒక దశలో ఆమెను అరెస్టు చేస్తారేమోనని వార్తలు వెలువడ్డాయి. ఒక దశలో ఈడీ కార్యాలయం వద్ద అదనపు బలగాలను మొహరించడం, ఎస్కార్ట్ వాహనం రావడ ంతో కవిత అరెస్టు తప్పదనే ప్రచారం జరిగింది. అయితే విచారణ అనంతరం రాత్రి తొమ్మిది గంటల 40 నిమిషాల సమయంలో కవిత ఈడీ కార్యాలయం నుంచి బయటకు రావడంతో బిఆర్‌ఎస్ శ్రేణులు సంతోషంతో ఊపిరి పీల్చుకున్నాయి. విచారణ తరువాత ఈడీ కార్యాలయం బయటకు వచ్చిన కవిత మీడియాతో మాట్లాడ కుండానే నేరుగా ఢిల్లీలోని కెసిఆర్ ఇంటికి వెళ్లారు.ఇంటికి వెళ్లాక ఆమె బంధువులు హారతి పట్టి దిష్టి తీశారు. కవిత ఇప్పటి వరకు మూడు సార్లు ఆమె విచారణకు హాజరయ్యారు. దీంతో ఇప్పటి వరకు 30 గంటల పాటు ఆమె విచారణను ఎదుర్కొన్నారు. కాగా, 22న ఉగాది పండుగ ఉండటంతో ఆమెను విచారణకు పిలవడం లేదని సమాచారం. 24వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ ఉంటంతో అప్పటి వరకు ఆమెను ఈడీ విచారణకు పిలువకపోవచ్చునని సమాచారం.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:21/03/23

```
DAY - SINGAM SERIES  Dr No:179
1st Prize Rs.100000/- 284139
2nd Prize Rs.7000/- 90444
3rd Prize Rs.3500/-
17501 19359 22014 26965 29692
35186 36164 56579 88976 96702
4th Prize Rs.200/-
0212 0473 2159 3264 3834 4813 5232
6606 7029 8060
5th Prize Rs.100/-
0521 0966 1824 3620 4406 5111 5731
5922 6607 9449
6th Prize Rs.50/-
0172 1341 2477 3565 5950 7176 9497
0304 1399 2479 3774 5965 7307 9522
0403 1547 2591 3788 6103 7465 9553
0461 1549 2627 3799 6113 7525 9688
0481 1594 2684 3850 6143 7595 9729
0558 1867 2752 4000 6176 7604 9802
0578 2000 2763 4002 6377 7840 9862
0662 2025 2923 4049 6393 7857 9943
0686 2060 2999 4560 6449 7894 9948
0791 2099 3156 4699 6706 8024 9977
1053 2165 3174 5136 6781 8156
1106 2194 3227 5203 6831 8692
1291 2226 3381 5513 6844 8806
1314 2368 3461 5681 6961 9431
1332 2437 3479 5906 6974 9452
```

```
DAY - KUIL SERIES  Dr No:179
1st Prize Rs.100000/- 346824
2nd Prize Rs.7000/- 80018
3rd Prize Rs.3500/-
06654 09376 24940 34036 44665
60428 68658 75284 79147 95699
4th Prize Rs.200/-
0144 0348 1042 1850 3836 4687 6120
6398 6807 8049
5th Prize Rs.100/-
0206 1327 2174 2352 2448 4663 5335
8313 9339 9919
6th Prize Rs.50/-
0011 1405 2855 4433 6051 7866 9161
0101 1413 2981 4462 6450 8272 9248
0179 1487 3067 4476 6567 8283 9276
0289 1534 3078 4486 6584 8339 9361
0296 1614 3110 4527 6730 8398 9367
0317 1627 3203 4543 6938 8416 9438
0395 1691 3423 4630 7245 8479 9619
0413 1726 3488 4915 7379 8480 9659
0465 1853 3555 4919 7385 8542 9838
0657 1949 3593 4927 7612 8626 9874
0803 2055 3633 5452 7645 8663
0885 2326 3732 5560 7691 8710
1053 2330 3850 5823 7803 8845
1301 2454 3853 5905 7830 8888
1344 2816 3924 5995 7848 8985
```

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:21/03/23

```
DAY - ROSA SERIES  Dr No:179
1st Prize Rs.100000/- 469296
2nd Prize Rs.7000/- 37752
3rd Prize Rs.3500/-
03024 09336 32710 34677 45932
48328 61110 76262 90084 99380
4th Prize Rs.200/-
0976 2277 2348 4400 5057 5329 6772
7997 8602 9617
5th Prize Rs.100/-
0975 1447 1677 3180 3565 3861 4669
6877 7167 7507
6th Prize Rs.50/-
0094 1390 3406 4711 6397 8060 9270
0182 1451 3434 4723 6404 8180 9331
0241 1860 3477 4797 6431 8456 9398
0285 1865 3493 4840 6482 8460 9533
0403 1904 3654 4960 6514 8546 9576
0485 1922 3657 5007 6812 8621 9590
0522 2239 3888 5049 6855 8700 9678
0572 2377 3896 5136 6909 8754 9702
0760 2454 3919 5566 7170 8784 9911
0841 2455 3941 5571 7294 8899 9956
0974 2533 4199 5756 7437 8907
1197 2593 4282 5827 7442 8999
1219 2614 4358 6125 7784 9014
1223 2942 4548 6242 7803 9019
1246 3315 4641 6377 7913 9059
```

```
DAY - DEAR SERIES  Dr No:179
1st Prize Rs.100000/- 118357
2nd Prize Rs.7000/- 11796
3rd Prize Rs.3500/-
05037 06572 20007 39388 56416
60548 74270 77709 84273 92376
4th Prize Rs.200/-
0673 0958 1433 2095 5096 5463 5858
6486 7201 9696
5th Prize Rs.100/-
0219 0734 0918 1045 2742 2973 4249
4325 9397 9799
6th Prize Rs.50/-
0121 1468 3351 4730 5774 6466 8762
0209 1915 3377 4820 5813 6835 8896
0215 1998 3436 4843 5819 7007 9070
0346 2013 3538 4884 5857 7037 9361
0393 2206 3694 4895 5871 7174 9451
0406 2483 3738 4921 5900 7566 9677
0457 2580 3771 5113 5961 7636 9734
0503 2737 3775 5142 5989 7735 9913
0682 2784 3805 5157 6092 7890 9974
1061 2839 4001 5458 6133 7994 9979
1095 2842 4025 5475 6219 8013
1233 3021 4048 5515 6239 8371
1242 3137 4174 5651 6305 8408
1390 3176 4310 5670 6322 8550
1421 3227 4342 5689 6448 8726
```

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:21/03/23

```
DAY - THANGAM SERIES  Dr No:179
1st Prize Rs.100000/- 191682
2nd Prize Rs.7000/- 84315
3rd Prize Rs.3500/-
14210 17481 17828 28364 38337
41589 54534 56008 83727 84425
4th Prize Rs.200/-
1117 1128 2445 3233 3598 3946 4240
7012 9406 9949
5th Prize Rs.100/-
0333 2016 3036 3544 4141 4259 7058
7975 8236 8450
6th Prize Rs.50/-
0103 1863 2864 4190 5288 6521 9374
0160 2014 3028 4232 5498 6850 9382
0218 2106 3053 4274 5557 6882 9525
0232 2116 3136 4283 5582 7198 9651
0281 2130 3142 4408 5660 7306 9758
0534 2132 3235 4426 5745 7556 9764
0769 2139 3254 4452 6081 7670 9775
0874 2153 3339 4459 6105 7967 9865
1106 2234 3414 4474 6129 8186 9981
1139 2388 3497 4574 6163 8370 9998
1230 2476 3498 4585 6302 8616
1429 2563 3753 4709 6382 8671
1603 2613 3814 4803 6471 8686
1668 2710 3992 4929 6500 8970
1802 2739 4027 5209 6509 9244
```

```
DAY - VAIRAM SERIES  Dr No:38
1st Prize Rs.50000/- 844173
2nd Prize Rs.7000/- 57709
3rd Prize Rs.3500/-
10358 19087 22373 35510 37917
39560 44080 85068 85195 90056
4th Prize Rs.200/-
0741 0840 1048 1489 3208 4166 5189
6312 7475 8586
5th Prize Rs.100/-
0440 1670 4290 4526 4655 5050 5150
7800 8060 9663
6th Prize Rs.50/-
0031 0836 2256 3967 5374 6806 8889
0035 0911 2291 3981 5751 6926 8892
0038 0919 2298 4007 5796 6948 9129
0057 1158 2449 4135 5811 7006 9133
0088 1288 2478 4184 5842 7105 9155
0148 1311 2789 4322 6040 7357 9324
0159 1403 3191 4325 6043 7388 9438
0192 1404 3287 4551 6161 7398 9553
0196 1424 3324 4674 6258 7407 9887
0276 1442 3520 4692 6416 7705 9978
0424 1847 3631 4866 6471 7897
0567 1859 3670 5032 6521 7927
0640 1882 3812 5166 6658 8246
0696 1908 3890 5223 6680 8352
0708 2146 3930 5314 6719 8365
```

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:21/03/23

```
DAY - NALLANERAM SERIES  Dr No:179
1st Prize Rs.50000/- 175162
2nd Prize Rs.7000/- 79483
3rd Prize Rs.3500/-
00416 08715 16538 35567 60168
65500 88282 96770 97142 97660
4th Prize Rs.200/-
0409 3396 4534 5614 5825 6082 6851
7980 8514 9763
5th Prize Rs.100/-
0649 2269 3816 3868 4560 4857 5554
5675 8836 9048
6th Prize Rs.50/-
0016 2131 3900 5202 6290 8105 9177
0126 2386 4046 5306 6372 8151 9181
0160 2413 4096 5340 6374 8210 9212
0577 2484 4177 5352 6393 8221 9280
0695 2923 4210 5428 6428 8236 9300
0844 3054 4266 5455 6598 8373 9375
1106 3262 4462 5499 6726 8407 9689
1214 3335 4820 5599 6878 8629 9804
1353 3566 4936 5811 6881 8670 9847
1458 3642 5013 6060 6940 8704 9971
1460 3650 5037 6101 7027 8900
1507 3713 5098 6152 7481 8930
1762 3814 5101 6193 7570 8936
1938 3882 5114 6232 8013 8985
2072 3892 5179 6245 8083 9131
```

```
DAY - MANI SERIES  Dr No:38
1st Prize Rs.50000/- 353486
2nd Prize Rs.7000/- 28156
3rd Prize Rs.3500/-
08667 22520 32734 43501 46973
57863 59565 61254 79116 84776
4th Prize Rs.200/-
0010 0382 2000 2385 3207 3413 3767
4050 8088 8134
5th Prize Rs.100/-
0020 0233 1015 1255 2473 2615 4577
6272 8427 8854
6th Prize Rs.50/-
0144 1881 3199 4938 5757 6834 8706
0314 1913 3342 4965 5886 6864 8746
0399 1921 3356 4981 5967 7284 8822
0474 2004 3519 5022 6123 7350 9344
0500 2141 4012 5144 6127 7461 9352
0613 2252 4037 5164 6149 7552 9425
0854 2731 4176 5195 6190 7558 9456
0942 2808 4178 5200 6205 7678 9612
1151 2867 4246 5230 6215 7823 9908
1256 2872 4250 5273 6305 7915 9961
1304 2905 4522 5433 6521 8067
1331 2990 4672 5536 6551 8257
1457 3050 4772 5562 6664 8324
1665 3108 4816 5596 6672 8552
1873 3197 4893 5654 6759 8566
```

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:21/03/23

```
DAY - KUMARAN SERIES  Dr No:179
1st Prize Rs.50000/- 542934
2nd Prize Rs.7000/- 69129
3rd Prize Rs.3500/-
23559 29664 30535 31422 31456
51809 68216 70374 91916 93973
4th Prize Rs.200/-
0849 1366 3372 4202 4599 7521 7580
7681 8916 9916
5th Prize Rs.100/-
0515 0662 1543 1780 3394 3853 4192
5405 5777 9219
6th Prize Rs.50/-
0136 1564 3025 4658 6667 7561 8985
0143 1609 3120 4832 6701 7637 9121
0331 1765 3135 4877 6721 7969 9170
0396 1835 3187 5147 6759 8109 9286
0541 2069 3254 5351 6943 8246 9448
0968 2097 3320 5474 7027 8279 9519
0980 2148 3501 5522 7041 8304 9603
1050 2434 3584 5564 7051 8455 9656
1089 2512 3636 5606 7089 8494 9768
1104 2659 3703 5761 7185 8530 9864
1138 2682 3889 5842 7267 8610
1345 2725 3977 5942 7382 8820
1462 2795 4013 6488 7410 8838
1485 2860 4038 6536 7492 8914
1515 2940 4203 6584 7511 8934
```

```
DAY - VISHNU SERIES  Dr No:179
1st Prize Rs.50000/- 483697
2nd Prize Rs.7000/- 32324
3rd Prize Rs.3500/-
00009 16233 27137 27811 57837
71895 75917 78569 81651 99291
4th Prize Rs.200/-
2062 2869 4383 6265 6858 7494 7862
8335 8651 9898
5th Prize Rs.100/-
0476 0923 1926 2553 2610 3018 3134
4171 5819 7342
6th Prize Rs.50/-
0119 2318 3825 4835 5985 7609 9135
0161 2355 4025 4887 5994 7813 9263
0164 2399 4131 4917 6158 8003 9310
0280 2540 4165 4969 6309 8265 9315
0430 2609 4356 5063 6483 8269 9370
0649 2660 4495 5088 6753 8300 9491
0713 2710 4519 5243 6769 8388 9536
0733 2808 4538 5251 6870 8462 9538
0813 2893 4543 5466 6924 8573 9548
1044 3187 4632 5520 7040 8635 9869
1133 3295 4677 5797 7332 8782
1178 3304 4685 5799 7408 8908
1411 3586 4779 5806 7482 9000
1512 3659 4782 5901 7549 9056
2225 3746 4788 5970 7593 9108
```

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:21/03/23

```
SWARNALAXMI SERIES  Dr No:179
1st Prize Rs.50000/- 281429
2nd Prize Rs.7000/- 53682
3rd Prize Rs.3500/-
15369 18759 23541 34904 59974
64570 75398 84253 96364 99567
4th Prize Rs.200/-
0619 1013 1137 1397 1594 3142 3404
4005 7057 8673
5th Prize Rs.100/-
1232 1776 2802 5994 6045 6478 6632
8921 9313 9805
6th Prize Rs.50/-
0031 1615 3629 5075 6735 7922 9084
0109 1644 3862 5076 6806 7954 9139
0436 1646 3898 5244 6944 8071 9264
0473 1678 4018 5321 7041 8080 9279
0499 1763 4043 5474 7126 8133 9543
0535 1990 4086 5538 7135 8199 9848
0576 2786 4101 5857 7209 8203 9905
0645 2809 4129 5879 7287 8245 9984
0943 2930 4385 6030 7448 8248 9991
0998 3046 4413 6031 7461 8267 9997
1065 3226 4584 6243 7591 8424
1250 3261 4607 6305 7656 8568
1279 3419 4700 6400 7830 8736
1455 3426 4783 6489 7839 8862
1564 3466 4952 6685 7850 9006
```

```
DAY - LION SERIES  Dr No:38
1st Prize Rs.50000/- 523826
2nd Prize Rs.7000/- 15946
3rd Prize Rs.3500/-
13579 24759 38892 45705 53691
63490 74382 84794 92357 96906
4th Prize Rs.200/-
0497 0727 1421 3113 4386 5143 5165
7492 7567 7943
5th Prize Rs.100/-
0121 2256 2524 5222 6203 6373 6777
6902 7692 9751
6th Prize Rs.50/-
0000 2135 3710 4933 5775 7169 9092
0081 2161 3905 5058 5980 7230 9289
0204 2203 3997 5160 6084 7474 9332
0223 2209 4017 5228 6160 7813 9663
0234 2216 4023 5253 6226 7840 9687
0307 2274 4033 5408 6320 7847 9715
0659 2279 4042 5412 6491 7888 9739
0729 2343 4048 5419 6525 8257 9782
1327 2722 4119 5439 6542 8515 9788
1551 2770 4126 5473 6544 8607 9865
1576 2796 4265 5522 6612 8758
1656 2918 4538 5549 6706 8769
1684 3055 4708 5556 6810 8799
1694 3070 4784 5664 6898 8847
2024 3616 4892 5666 6989 8959
```

# పంట రుణాల్లో వెనుకబడిన బ్యాంకులు

- లక్ష్యం రూ.67,864 కోట్లు.. ఇచ్చింది రూ.42,499 కోట్లు
- నాన్ ప్రియార్టీ రంగానికే ప్రాధాన్యత
- రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వెల్లడి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రైతులకు మంజూరు చేసే వ్యవసాయ పంట రుణాలకు సంబంధించి బ్యాంకులు వెనుకబడిపోయాయి. అయితే నాన్ ప్రయార్టీ సెక్టార్‌లోని వాణిజ్యం, వ్యాపారం తదితర వాటికి మాత్రం బ్యాంకులు అత్యధికంగా రుణాలు మంజూరు చేయడం విశేషం. వానాకాలం, యాసంగి పంట రుణాలు మంజూరు చేయడంలో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నిర్ధారించిన లక్ష్యాల సాధనలో విఫలమయ్యాయి. హైదరాబాద్‌లో మంగళవారం రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఇందులో ప్రవేశపెట్టిన పురోగతిపై సమీక్ష జరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలోని వానాకాలం, యాసంగి సీజన్లలో 67,864.39 కోట్ల రూపాయల మేర పంట రుణాలు ఇవ్వాలని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ లక్ష్యాలను నిర్ణయించింది. అయితే ఈ లక్ష్యాల్లో 62.62 శాతం మేర 42,499.10 కోట్ల రూపాయలను మాత్రమే రైతులకు మంజూరు చేశాయి. వీటిలో వానాకాలం సీజనులో 40,718 కోటన రూపాయలను పంట రుణాలుగా ఇవ్వాలని నిర్ణయించగా, 58.68 శాతం మేర 23,892.82 కోట్ల రూపాయలను, ప్రస్తుత యాసంగి సీజనులో 27,146.39 కోట్ల రూపాయను లక్ష్యానికి గాను 68.54 శాతం మేర 18,606.28 కోట్ల రూపాయలను పంపిణీ చేశాయి. ఇక నాన్ ప్రయార్టీ సెక్టార్‌లోని వాణిజ్యం, వ్యాపారం తదితర వాటికి మాత్రం లక్ష్యాన్ని మించి 556.27 శాతం రుణాలు మంజూరు చేశాయి. నాన్ ప్రయార్టీ రంగానికి 47,784.40 కోట్ల రూపాయల లక్ష్యానికిగాను 2,65,810.02 కోట్ల రూపాయలను మంజూరు చేశాయి.



### వ్యవసాయ రుణాల మంజూరు 62 శాతమే: మంత్రి నిరంజన్‌రెడ్డి

వ్యవసాయ రంగానికి బ్యాంకులు ఇచ్చే రుణ లక్ష్యంలో కేవలం 62 శాతం మాత్రమే చేరుకున్నాయని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. ఈ రుణాల విషయంలో మరింత ఉదారంగా వ్యవహరించాలని చెప్పారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగుకు బ్యాంకులు రుణాలు అందించి ప్రోత్సాహించాలని కోరారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించి వాటి స్థాపన మీద దృష్టి సారించాలని చెప్పారు. అలాగే డైయిరీ రంగం మీద అధ్యయనం చేసి వాటికి ప్రణాళికాబద్ధంగా సహకరించాలన్నారు. అలాగే విదేశాలకు వెళ్లే విద్యార్థులకు ఇచ్చే బ్యాంకు రుణాల గరిష్ట పరిమితి 7.5 లక్షల నుండి పెంచాలని సూచించారు. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన భూముల ధరను బ్యాంకులు పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడానికి క్షేత్ర స్థాయి అవకాశాలను పరిశీలించాలని పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ బొమ్మతో రూ.100 నాణెం.. త్వరలో మార్కెట్‌లోకి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 21:** టిడిపి వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శత జయంత్యుత్సవాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఎనీఆర్ బొమ్మతో రూ.100 వెండి నాణెం ముద్రణపై కేంద్రం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. 50శాతం వెండి, 40శాతం రాగి, 5శాతం నికెల్, 5శాతం జింకుతో నాణెం తయారీ ఉండాలని కేంద్రం నిర్ణయించింది. ఎన్టీఆర్ బొమ్మతో రూ.100 నాణెం త్వరలో మార్కెట్‌లోకి రానుందని అధికారులు వెల్లడించారు.

## తమిళనాడులో పరువు హత్య

### యువకుడిని చంపిన యువతి బంధువులు

**చెన్నై, మార్చి 21:** తమిళనాడులో మరో పరువు హత్య జరిగింది. తమ అనుమతి లేకుండా ప్రేమ వివాహం చేసుకున్నాడన్న కోపంతో యువతికి చెందిన వ్యక్తులు ఓ యువకుడిని దారుణంగా నరికి చంపారు. మంగళవారం ఈ ఘటన జరిగింది. కృష్ణగిరి జిల్లా కిట్టంబట్టి గ్రామానికి చెందిన జగన్(28) స్థానికంగా టైల్స్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కృష్ణగిరి జిల్లాలోని కోటాయి ప్రాంతానికి చెందిన శంకర్ కుమార్తె శరణ్యతో గత కొన్నేళ్లుగా జగన్‌కు ప్రేమ వ్యవహారం నడుస్తోంది. పెద్దల అనుమతి లేకుండా వారిద్దరూ నెలరోజుల క్రితం వివాహం చేసుకున్నారు. అది శరణ్య బంధువులకు ఆగ్రహం తెప్పించింది. దాంతో, జగన్‌ను చంపాలని నిర్ణయించుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం టైల్స్ పనిలో భాగంగా జగన్..కిట్టంబట్టి నుంచి కావేరిపట్నంకు బైక్‌పై వెళ్తున్నాడు. కెఆర్‌పి డ్యామ్ సమీపంలోకి రాగానే జగన్‌పై దాడి జరిగింది.

ఈ దాడిలో జగన్‌ని కత్తితో గొంతు కోశారు. దాంతో, జగన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ హత్యకు పాల్పడింది శరణ్య సోదరుడితోపాటు వారి బంధువులని స్థానికులు చెబుతున్నారు. జగన్ హత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారహితం: ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యత రాహిత్యంగా ఉన్నాయని ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. నిర్మల్ మున్సిపాలిటీలో 42 ఉద్యోగాలను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అమ్ముకున్నారన్నారు. ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగుల విషయంలో మంత్రి వ్యాఖ్యలు సరికాదన్నారు.


**Form No.3 [See Regulations-15(1)(a)]/16(3)**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-II)**
**First Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**

**Case No. OA 904 of 2022**

Summons under sub section (4) of section 19 of the Act, read with sub rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

CANARA Bank, Ameerpet Branch.. ...Applicant Bank
Vs
M/s. Delight Automobiles & Another ...Defendants

Between
CANARA Bank, Ameerpet Branch Hyderabad
Rep. by. its Rajneesh Rawat, S/o. C.S. Rawat, aged 51 years, Occ: Chief Manager, R/o. Hyderabad ...Applicant Bank
And
1) M/s.Delight Automobiles (Borrower)
Rep. by E. Rama Krishna (Prop.) Regd. Office , Sy.No. 138/AA, Pothireddypally Cross Road, Sangareddy District - 502295 ...Defendants N0.1

**SUMMONS**

Whereas, **OA.No.904/2022** was Listed before **Hon'ble Registrar/PO** on **13/03/2023** (Date of Filling/Last date of Hearing).
Whereas this Hon'ble Tribunal is pleased to issue Summons/Notice on the said application Under Section 19(4) of the Act,(OA) filed against you for Recovery of debts of **Rs.9,00,61,254-24 Paisa** (Application along with copies of documents etc., Annexed).
In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under.
(i) To show cause within Thirty days of the Service of Summons as to why relief prayed for should not be granted.
(ii) to disclose particulars of Properties or assets other than properties and assets specified by the applicant under serial Number 3A of the Original Application.
(iii) You are Restrained from dealing with or disposing of Secured Assets or such other Assets and properties disclosed under serial Number 3A of the Original Application, pending hearing and disposal of the Application for attachment of properties.
(iv) You shall not transfer by way of Sale, Lease or otherwise, except in the Ordinary Course of his business any of the assets over which Security interest is created and / or other Assets and Properties specified or disclosed under serial Number 3A of the Original Application without the prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the Sale Proceeds realized by Sale of Secured Assets or other assets and Properties in the ordinary course of business and deposit such Sale proceeds in the Account maintained with the bank or financial institutions holding Security interest over such Assets.
You are also directed to file the Written Statement with a Copy thereof furnished to the Applicant and to Appear before PO/Registrar on **28/04/2023 at 10.30 AM** failing which the application shall be heard and decided on your Absence.
Given under my hand and the Seal of this Tribunal on this date /03/2023.

Sd/- Registrar/PO,
Debts Recovery Tribunal, Hyderabad.

**Form No.3 [See Regulations-15(1)(a)]/16(3)**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-II)**
**First Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**

**Case No. OA 422 of 2020**

Summons under sub section (4) of section 19 of the Act, read with sub rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

CANARA Bank, Vivekananda Nagar Branch.. ...Applicant Bank
Vs
M/s. Nagesh Earth Works ...Defendant

Between
CANARA Bank, Vivekananda Nagar Branch,Kukatpally RR Dist.
Rep. by. its Authorised Officer, Rep.. by B. Revanth Sainath S/o. B. Subba Rao Aged about 34 years, Occ: Branch Manager. ...Applicant Bank
And
M/s. Nagesh Earth Works (Borrower)
Rep. by its Prop. Ch. Nagesh S/o. C. Chandraiah, Aged 35 years, Occ: Business R/o. Road No. 2. KPHB Colony , Kukatpally , RR. Dist. ...Defendants

**SUMMONS**

Whereas, **OA.No.422/2020** was Listed before **Hon'ble Registrar/PO** on **15/03/2023** (Date of Filling/Last date of Hearing).
Whereas this Hon'ble Tribunal is pleased to issue Summons/Notice on the said application Under Section 19(4) of the Act,(OA) filed against you for Recovery of debts of **Rs.46,25,901.30 Paisa** (Application along with copies of documents etc., Annexed).
In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under.
(i) To show cause within Thirty days of the Service of Summons as to why relief prayed for should not be granted.
(ii) to disclose particulars of Properties or assets other than properties and assets specified by the applicant under serial Number 3A of the Original Application.
(iii) You are Restrained from dealing with or disposing of Secured Assets or such other Assets and properties disclosed under serial Number 3A of the Original Application, pending hearing and disposal of the Application for attachment of properties.
(iv) You shall not transfer by way of Sale, Lease or otherwise, except in the Ordinary Course of his business any of the assets over which Security interest is created and / or other Assets and Properties specified or disclosed under serial Number 3A of the Original Application without the prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the Sale Proceeds realized by Sale of Secured Assets or other assets and Properties in the ordinary course of business and deposit such Sale proceeds in the Account maintained with the bank or financial institutions holding Security interest over such Assets.
You are also directed to file the Written Statement with a Copy thereof furnished to the Applicant and to Appear before PO/Registrar on **28/04/2023 at 10.30 AM** failing which the application shall be heard and decided on your Absence.
Given under my hand and the Seal of this Tribunal on this date /03/2023.

Sd/- Registrar/PO,
Debts Recovery Tribunal, Hyderabad.

**Form No.3 [See Regulations-15(1)(a)]/16(3)**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-II)**
**First Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**

**Case No. OA 424 of 2020**

Summons under sub section (4) of section 19 of the Act, read with sub rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

CANARA Bank, Balanagar Branch. ...Applicant Bank
Vs
M/s. Risheet Travels & 4 others ...Defendant

Between
CANARA Bank, Balanagar Branch, RR Dist. Rep. by. G. Srinivas Babu , S/o G. Narayana Swamy, Aged 41 years, Occ: Chief Manager, R/o. Hyderabad ...Applicant Bank
And
1. Smt. M. Saritha D/o. M. Yadaiah, ( Partner / Gurantor) Aged about 34 years, Occ: Business R/o, H.No.4-1-67, Plot No.401, S.V. Home, Snehapuri Colony, Nacharam, Uppal, RR District - 500076
2. Smt. A. Lalitha Kumari, W/o. A. Prasad Babu, ( Partner / Gurantor) Aged about 35years, Occ: Business, R/o. H.No. 3-22/1, Ranga Reddy Nagar, Quthbullapur, Medchal District - 500037
3. Smt. M. Rani Rudramma, W/o. M. Vidyasagar, ( Partner / Gurantor) Aged about 46 years, Occ: Business R/o. H.No.15-31-58/2, LIG Flats, 3rd Phase, KPHB Colony, Kukatpally, Hyderabad - 500072 ...Defendants

**SUMMONS**

Whereas, **OA.No.424/2020** was Listed before **Hon'ble Registrar/PO** on **02/03/2023** (Date of Filling/Last date of Hearing).
Whereas this Hon'ble Tribunal is pleased to issue Summons/Notice on the said application Under Section 19(4) of the Act, (OA) filed against you for Recovery of debts of **Rs.63,06,665.66 Paisa** (Application along with copies of documents etc., Annexed).
In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under.
(i) To show cause within Thirty days of the Service of Summons as to why relief prayed for should not be granted.
(ii) to disclose particulars of Properties or assets other than properties and assets specified by the applicant under serial Number 3A of the Original Application.
(iii) You are Restrained from dealing with or disposing of Secured Assets or such other Assets and properties disclosed under serial Number 3A of the Original Application, pending hearing and disposal of the Application for attachment of properties.
(iv) You shall not transfer by way of Sale, Lease or otherwise, except in the Ordinary Course of his business any of the assets over which Security interest is created and / or other Assets and Properties specified or disclosed under serial Number 3A of the Original Application without the prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the Sale Proceeds realized by Sale of Secured Assets or other assets and Properties in the ordinary course of business and deposit such Sale proceeds in the Account maintained with the bank or financial institutions holding Security interest over such Assets.
You are also directed to file the Written Statement with a Copy thereof furnished to the Applicant and to Appear before PO/Registrar on **24/04/2023 at 10.30 AM** failing which the application shall be heard and decided on your Absence.
Given under my hand and the Seal of this Tribunal on this date /03/2023.

Sd/- Registrar/PO,
Debts Recovery Tribunal, Hyderabad.


# కేంద్ర పశు సంవర్ధకంలో కోత

**ఇప్పటి వరకూ 56.07 శాతమే ఖర్చు**
**బడ్జెట్‌లో రూ.3,440.97 కోట్ల కేటాయింపు**
**మూడేళ్లలో ఖర్చు చేయని రూ.1,546 కోట్లు**

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** కేంద్ర పశు సంవర్ధక మంత్రిత్వ శాఖలో పూర్తి స్థాయిలో నిధుల వినియోగం కావడం లేదు. బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాలను ఖర్చు చేయకుండా కోత పెడుతోంది. బడ్జెట్‌లో కేటాయింపులను పూర్తి స్థాయిలో ఖర్చు చేయకపోవడంతో జాతీయ ఆర్థిక వ్యవస్థలో పశుసంవర్ధక, పాడి పరిశ్రమ రంగంలో అభివృద్ధి, సహకార పెరుగుదల వేగాన్ని తీవ్ర ప్రభావితం చేస్తోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనా బడ్జెట్ ప్రకారం 3,440.97 కోట్ల రూపాయలను కేటాయించగా ఇందులో ఇప్పటి వరకూ 56.07 శాతం మేర మాత్రమే ఖర్చయింది. అధికారవర్గాల సమాచారం ప్రకారం గత మూడేళ్ల కాలంలో అంటే 2019-20 నుండి 2021-22 ఆర్థిక సంవత్సరం వరకూ పశుసంవర్ధక శాఖకు కేటాయించిన బడ్జెట్‌లో 1,545.78 కోట్ల రూపాయలు ఖర్చు కాకుండా మిగిలిపోయాయి.

2020-21 ఆర్థిక సంవత్సరంలో 98.7 శాతం, 2021-22 సంవత్సరంలో 98.5 శాతం చొప్పున బడ్జెట్‌లో కోత పడింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో 5,590.11 కోట్ల రూపాయల మేర అవసరం ఉంటుందని పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రతిపాదించగా, అంచనా బడ్జెట్‌లో 4,288.84 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించారు. ఇది కూడా సవరించిన బడ్జెట్ అంచనాల్లో మరింత కోత పడి 3,440.97 కోట్ల రూపాయలకు తగ్గించబడింది. ఇందులో ఇంత వరకూ 56.07 శాతం మాత్రమే ఖర్చు చేయడంతో వివిధ పథకాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడిపోయింది.

ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ పరిగణనలోకి తీసుకుంటే బడ్జెట్ కేటాయింపులో వివిధ పథకాల నిమిత్తం 26.73 శాతం నిధులను, నాన్ స్కీమ్‌ల కింద 74.03 శాతం మాత్రమే నిధులను వినియోగించింది. కాగా 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం వ్యవసాయ రంగానికి సంబంధించి పనితీరు ద్వారా పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య రంగాలు అభివృద్ధి చెందుతున్నట్లుగా వెల్లడైంది. అయితే మొత్తం కేంద్ర వ్యయంలో వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ వాటా 2023-24 ఆర్థిఖ సంవత్సరంలో దాదాపు 2.5 శాతంగా ఉంది. అయితే పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ 2020-21 ఆర్థిక సంవత్సరంలో 0.12 శాతం నుండి 2023-24 సంవత్సరంలో 0.10 శాతానికి గ్గించాలనే లక్ష్యంతో ఉంది. అయితే బడ్జెట్‌లో కేటాయింపులు జరిపిన మేరకు నిధులను ఖర్చు చేయకపోవడంతో వివిధ పథకాల కింద నిర్దేశించబడిన లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడి పోయింది.

## రాష్ట్రంలో స్వల్ప భూకంపం

### ఇళ్ల నుండి పరుగులు తీసిన స్థానికులు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** తెలంగాణలో భూకంపం సంభవించింది. రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లాలో మంగళవారం భూ ప్రకంపనాలు ఏర్పడ్డాయి. జిల్లాలోని కౌటాల, బెజ్జూరు, చింతలమానేపల్లి మండలాల్లోని పలు ప్రాంతాల్లో మంగళవారం కొన్ని సెకన్ల పాటు స్వల్పంగా భూమి కంపించింది. దీంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లలో నుండి ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. కొద్దిసేపు భూ ప్రకంపనలు సంభవించినట్లు స్థానికులు తెలిపారు. కాగా ఆసిఫాబాద్ జిల్లాలో కౌటాల, బెజ్జూరు, చింతల మానేపల్లి మండలాలు గోదావరికి ఉపనది అయిన ప్రాణహిత నది ఒడ్డున మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్నాయి. మరోవైపు తెలంగాణ సరిహద్దు పంచుకున్న మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా పరిధిలో కొన్ని ప్రాంతాలోలన కూడా ఒక సెకను పాటు భూమి కంపించినట్లు సంబంధిత గ్రామాల ప్రజలు చెబుతున్నారు. గతంలో కూడా బెజ్జూర్, కౌటాల, చింతలమానేపల్లి మండలాల్లో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. తరచూ ఇలా భూ ప్రకంపనలు చోటు చేసుకుంటుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.


**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S. NO. 899 OF 2016**
**BETWEEN :**
**ICICI BANK**
Rep. by its Authorized Officer, Hyderabad. ...Plaintiff
**And**
**POLA RAVI KUMAR** ...Defendant

To,
Pola Ravi Kumar,
H.No.4, Laxma Reddy,
Pedda Amberpet,
Hayathnagar,
Hyderabad- 501505

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on **18.04.2023.** You are hereby directed to appear before the Hon'ble I Senior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on **18.04.2023** at **10.30 A.M.,** failing which the matter will be decided in your absence.

(By order of the Court)
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H.No.1-8-308/5/1,
No. 301 & 302,
3rd Floor, Patigadda,
Begumpet, Hyderabad- 500 016


# రణరంగంగా మారిన డబుల్‌బెడ్ ఇళ్ల పంపిణీ

- పోలీసుల బందోబస్తు మధ్య లక్కీడ్రా ద్వారా లబ్ధిదారుల ఎంపిక
- అంబేద్కర్ చౌరస్తా వద్ద బైఠాయించిన ఇళ్లురాని లబ్ధిదారులు



మహతి ఆడిటోరియం వద్ద బారులు తీరిన లబ్ధిదారులు

**గజ్వేల్, మార్చి 21, ప్రభాతవార్త:** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గత 8 సంవత్సరాల క్రితం ఇండ్లు లేని నిరుపేదల కోసం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు 1250 డబుల్ బెడ్‌రూం ఇళ్ళను కట్టించగా అధికారులు గత సంవత్సరం నుండి ఇళ్ళ కోసం దరఖాస్తులు చేసుకోమని చెప్పగా సుమారు 3వేల మంది ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు ఇంటింటికి తిరిగి 1300 మంది లబ్ధిదారులను గుర్తించారు. ఇదిలా ఉండగా గతంలో మున్సిపల్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయం వద్ద లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించగా అందులో నిరుపేదలకన్నా ఇల్లు ఉన్నవారే ఎక్కువగా ఉన్నారని ఆరోపించి కాంగ్రెస్, బిజెపి నాయకులు రోడ్డుపై బైఠాయించి పెద్దఎత్తున నిరసన తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం సైతం అధికారుల తీరును తప్పుబట్టి మరోసారి లబ్ధిదారులను ఎంపిక చేయాలని మంత్రి హరీష్‌రావుకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో అధికారులు మరోసారి లబ్ధిదారులను ఇంటింటికి తిరిగి 1550 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. మంగళవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపునకు గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, ఆర్డీఓ విజయేందర్‌రెడ్డిలు 1550 మందికి గానూ 1100 మందిని డ్రా ద్వారా ఎంపిక చేశారు. మిగతా 450 మందికి డ్రాలో వెళ్ళకపోవడంతో మహతి ఆడిటోరియం నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు వచ్చి పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. లబ్ధిదా రులు పెట్రోల్ రోడ్డుపై పోసి నిప్పంటించడంతో ఒక్కసారిగా అక్కడి ప్రాంతం రణరంగంగా మారింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేసి నిరసనకారులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. లబ్ధిదారులు పెద్దఎత్తున ఆగ్రహానికి గురయ్యారు. నిరుపేదలను గుర్తించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని, మున్సిపల్ పాలకవర్గ సభ్యుల మధ్య సయోధ్య లేకపోవడంతోనే లబ్ధిదారుల లీస్టు పెరిగిందని, 1300 నుండి 1550 వరకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నట్లు చేయడంతో అసలైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు దక్కలేదని వాపోయారు. 1100 మందిలో సుమారు 300 మంది వరకు అనర్హులు ఉంటారని, వారిని తొలగించి మమ్మల్ని అందులో

### అనర్హులే ఎక్కువగా ఉన్నారు

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్న 1550 మంది పేర్లలో 1100 మంది లబ్ధిదారుల పేర్లను అధికారులు డ్రా తీయడంతో అర్హులకంటే అనర్హులే ఎక్కువగా వచ్చారని, గతంలో అధికారులు 1300 మంది లబ్ధిదారులను గుర్తించగా ప్రజాప్రతినిధులు మరోసారి విచారణ చేపట్టాలని, 1550 మందిని గుర్తించి 1100 మంది పేర్లను డ్రా తీయడం వల్ల 450 మంది అనర్హులుగా ప్రకటించే సరికి అక్కడ ఉన్న మహిళలు అంతా పెద్దఎత్తున ఆందోళన చేశారు. లబ్ధిదారులను ఎక్కువ మందిని ఎంపిక చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. దాంతో ఉన్నవారు లేనివారు అని తేడా లేకుండా అయ్యే సరికి అసలైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళ ఎంపికలో చోటు దక్కలేదని విమర్శించారు. 8 సంవత్సరాల నుండి లబ్ధిదారులు ఎదురుచూడగా మంగళవారం డబుల్‌బెడ్ఇళ్ల పంపిణీపూర్తి చేశారు.


తెలంగాణ ప్రభుత్వం
**డైరెక్టర్ హెరిటేజ్ విభాగం కార్యాలయం**
(పూర్వం ఆర్కియోలజీ మరియు మ్యూజియంల విభాగం) గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్

ఫైల్ నెం.B3/1522/2022, **టెండర్లు కోరుతూ ప్రకటన (NIT) 3వ పిలుపు** తేది: 13.03.2023

క్ర.సం.1: 2) పని పేరు: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు (గ్రా&మం.) వద్ద ఉట్నూరు కోట పునరుద్ధరణ పనులు. (పనుల సంఖ్య-2), 3) పని పూర్తి చేయకాలం: 4 నెలలు, 4) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ, సమయం: 24.03.2023 మ.1.00 గం., 5) బిడ్ దాఖలు ముగింపు: 31.03.2023 మ.02.00 గం., 6) రిమార్కులు: తదుపరి వివరాలకు tender.telangana.gov.in ను దర్శించండి.

సం/- శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా, IAS, డైరెక్టర్
DIPR.No.3891-DP/CL/Advt/1/2022-23, తేది: 21.03.2023

తెలంగాణ ప్రభుత్వం
**నాగారం మునిసిపాలిటీ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

(1) నెం.E1/396/2022-23, తేదీ: 21.03.2023. (2) పనుల సంఖ్య: 2.00నం.లు (సివిల్ పనులు). 3) అంచనాధర: రూ.18 లక్షలు.4) బిడ్ దాఖలు ప్రారంభ తేదీ: 21.03.2023 ఉ.10.00 గం.వద్ద. 5) బిడ్స్ దాఖలు చివరి తేదీ: 29.03.2023 మ.3.00గం. వద్ద. 6) బిడ్స్ తెరచుట: 29.03.2023 మ.3.30గం. 7) తదుపరి వివరాలకు: 630250 3323/9701358580లకు సంప్రదించండి మరియు http://tender.eprocurement.gov.inను దర్శించండి.

సం/-. కమిషనర్, నాగారం మునిసిపాలిటీ.
DIPR.No.13511-PP/CL/Advt/1/2022-23 తేది: 21.03.2023



**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 7382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com**

**EMPLOYMENT NOTICE**

1. ECHS invites applications to engage following Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis in 15 x ECHS Polyclinics, under the AOR of Station Headquarters, Secunderabad for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at various locations as given below:-

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies (ECHS Polyclinics) |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Reserved for Retired Defence Officers) | 75,000/- | 04 | Gulbarga, Karimnagar, Eluru, Secunderabad-II |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 03 | Secunderabad-I, Golconda, Giddalur |
| Medical Officer | MBBS | 75,000/- | 07 | Anantapur, Kadapa, Kurnool, Gulbarga, Khammam, Mahbubnagar, Secunderabad-I |
| Dental Officer | BDS | 75,000/- | 02 | Secunderabad-I |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 09 | Chittoor, Kadapa, Gulbarga, Anantapur, Eluru, Kurnool, Mahbubnagar, Secunderabad-II, Giddalur |
| Pharmacist | B Pharmacy **OR** 10+2 with Science stream (Physics, Chemistry & Biology) and Diploma in Pharmacy | 28,100/- | 04 | Golconda, Mahbubnagar, Secunderabad-I, Secunderabad-II |
| Lab Technician | B Sc Medical Lab Tech (MLT) **OR** 10+2 with Science and Diploma in Medical Lab Tech (MLT) | 28,100/- | 01 | Kadapa |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | *19,700/- #16,800/- | 03 | *Gulbarga # Golconda, # Karimnagar |
| Female Attendant | Literate | 16,800/- | 02 | Khammam, Golconda |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces | 16,800/- | 05 | Khammam, Secunderabad-II, Gulbarga, Secunderabad-I, Vijayawada |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 01 | Golconda |
| Peon | 8th Class or GD Trade for Armed Forces | 16,800/- | 01 | Secunderabad-I |
| Safaiwala | Literate | 16,800/- | 03 | Guntur, Kurnool, Vijayawada |

**(2) For Terms & Conditions, Application Form & Remuneration**. For detailed qualifications, work experience, age limits and other eligibility criteria, kindly see **www.echs.gov.in**>Polices>SOPs>General SOP/CO ECHS COMPENDIUM 2022. Application Form can be collected from nearest Station Headquarters or ECHS Polyclinic. For additional details, contact on Tel. No. **7382361574** & email ID : **echsstnhqsecbad@gmail.com**. Preference will be given to the Ex-Servicemen. **(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per requisite format alongwith self attested photocopies of all supporting documents (Certificates and marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/ diploma/any other course, work experience, Council Registration and Discharge book & PPO) will be submitted to **Station Headquarters ECHS Cell, c/o Bison URC Complex, Nag Mandir Road, Trimulgherry Post, Secunderabad 500015 Telangana State by 04 Apr 2023 (1800hours).** Any application received after **04 Apr 2023 (1800 hours)** will not be accepted. No online applications will be accepted. **(4) Interview Date, Timing & Venue.** Candidates must reach **Headquarters Telangana & Andhra Sub Area, Secunderabad at 07:00hrs on the day of the interview. Date of interview will be intimated to all selected candidates through email. (5)** Only candidates meeting the Qualitative Requirements should apply. **(6)** Candidates must bring all the original certificates, marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/ diploma/any other course, work experience, proof of identity (Aadhar, Passport etc) and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. **(7)** No TA/DA is admissible.


## మణికొండలోని రాజశేఖర్‌రెడ్డి నివాసంలో సిట్ బృందం సోదాలు

**హైదరాబాద్ (నార్సింగి), మార్చి 21, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సి పరీక్షా పత్రాల లీకేజీల కేసులో సిట్ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. తమకు అనుమానం వచ్చిన ఏ ఒక్క క్లూను కూడా వదుల కుండా తనిఖీలు చేస్తున్నారు. ఇప్పటి వరకు సిట్ అధికారుల అదుపులో ఉన్న ప్రవీణ్, రాజశేఖర్‌రెడ్డిలు ఇస్తున్న సమాచారంను ఒకటికి రెండు మార్లు క్రాస్ చెక్ చేసుకుంటూ దర్యాప్తును పరుగులు పెట్టిస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు సైతం పరీక్షా పత్రాల లీకేజీలపై ప్రభుత్వంలోని పెద్దలపై, సిఎం కేసీఆర్ కుటుంబ సభ్యులున్నారని ఆరోపిస్తుండడంతో మరింత అప్రమత్తంగా సిట్ బృందం విచారణ చేపడుతుంది. తాజాగా మంగళవారం మణికొండలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి ఇంట్లో సిట్ బృందం సోదాలు చేసింది. ఇక్కడ మరికొన్ని ప్రశ్నాపత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లీకేజీలకు సంబంధించి మరిన్ని కీలకమైన ఆధారాలను సేకరించినట్లు తెలిసింది. మార్చి 5.వ,తేదీన గోపాల్, నీలేష్‌లు సైతం పరీక్షలు లీకైన ప్రశ్నాపత్రాలను అనుసరించే జవాలు రాసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. నీలేష్, గోపాల్‌లకు నీలేష్ సోదరుడైన రాజేంద్ర నాయక్ డబ్బులు సమకూర్చినల్లు తెలిసింది. మేడ్చల్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కేతావత్ శ్రీనివాస్ నుంచి డబ్బులు తీసుకున్నట్లు విచారణలో తేల్చారు. ముందస్తుగానే ప్రశ్నాపత్రం ఇచ్చినందుకు ఇద్దరు కలిసి కానిస్టేబుల్ శ్రీనివాస్ ద్వారా రూ.14.లక్షలు సమకూర్చినట్లు సిట్ అధికారులు గుర్తించినట్లు సమాచారం. సిట్ అధికారులు సంచలనం సృష్టించిన ఈ కేసుకు సంబంధించిన ప్రతీ చిన్న అంశంను క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని ఆధారాలు సేకరిస్తున్నారు. పూర్తి ఆధారాలు సంపాదించి దోషులకు చట్టం పరిధిలో కఠినమైన శిక్షలు పడేలా సిట్ బృందం పని చేస్తుంది.

వార్త

నియంతృత్వంతో సహా, ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది.

-హ్యూమాన్

# ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలనేది?

శక్తికిమించిన సహాకారంకానీ, సహాయం కానీ చేయడం సమంజసంకాదంటారు. మోయలేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందనే విషయం అందరికి తెలిసిందే. ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. అభినందించవచ్చు. కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఖర్చుపెడితే అది వ్యక్తికి కానీ, సంస్థకుకానీ ప్రభుత్వానికి కానీ ఒకనాటికి చేతులెత్తకతప్పదు. ఇదేమీ కొత్త విషయం కాదు. తెలుగు రాష్ట్రాలతోసహా దేశంలో అనేక రాష్ట్రాలు చేపడుతున్న కార్యక్రమాలు, వెచ్చిస్తున్న నిధులు, వస్తున్న ఆదాయం పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తే ఆర్థికనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబడికన్నా ఖర్చుపెరిగి పోతున్నది. ఆదాయ వ్యయాల మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చేందుకు మితిమీరిన అప్పులు చేస్తున్నారు. ఇష్టాను సారంగా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారు. ఇలా ఎంతకాలం కొనసాగిస్తారు? అప్పు పుట్టని పరిస్థితి వస్తే ఏం చేస్తారు? ఇప్పటికే పాలకులు వేస్తున్న పన్నులతో సన్నజనమే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడుతున్నారు.కొన్నిరాష్ట్రా ల పరిస్థితి పూర్తిగాఅప్పుల మీదనే ఆధారపడుతున్నాయి. అభివృద్ధి, నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టాలనుకున్నప్పుడు నిధుల కొరత ఉండడం సహజమే. అందుకు అప్పులు చేయడంలో తప్పు ఉండకపోవచ్చు. మనది సంక్షేమ ప్రభుత్వం కనుక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువనున్న లక్షలాది మంది బడుగు, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్ని రకాల సహాయసహకారాలు అందించాల్సిందే.అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ప్రజా స్వామ్యవాదులెవరూ దీన్ని వ్యతిరేకించరు. కానీ వారి పేరు మీద జరుగుతున్న దోపిడీ మాటేమిటి? వారిని చూపి అనర్హులకు వందలాది కోట్లు అప్పగించడం ఎంతవరకు సమంజసం? వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి అప్పు తెచ్చు కుంటున్న డబ్బును దుర్వినియోగం చేయడం ఏమాత్రం న్యాయం కాదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గ్రామీ ణాభివృద్ధికి దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కోట్లు వెచ్చించారో లెక్కలకు అందదు. దారిద్ర్య రేఖకు దిగువనున్న కోట్లాది కుటుంబాలను ఆదుకొని వారిని ఆ దుర్భర జీవితాల నుంచి దాటించాలని అంకెలతో సహా గ్రామీణాభివృద్ధిశాఖ చెప్పుకుంటున్నది. ఇందుకు విరుద్ధంగా పెరుగుతున్న తెల్లరేషన్ కార్డుల సంఖ్యను చూస్తే విస్తుపోవాల్సి వస్తున్నది. యేటా కొన్ని రాష్ట్రాలు లక్షలాది కార్డులు అదనంగా ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా మరెందరో నిరుపేదలు కార్డుల కోసం యేళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. తెల్లరేషన్ కార్డులను పరిశీలిస్తే దారిద్ర్య రేఖకు దిగువనున్నవారి సంఖ్య డెబ్బై,ఎనభై శాతం ఉన్నట్లుగా అర్థమ వుతుంది. ఇది గ్రామీణాభివృద్ధి శాఖ చెప్తున్న లెక్కలను బట్టిచూస్తే నలభైశాతానికి మించరని స్పష్ట మవుతున్నది. ఇది గ్రామీణాభివృద్ధిశాఖ చెప్తున్న లెక్కలు కానీ, పౌర సరఫరాలశాఖ లెక్కలు కానీ రెండూ ప్రభుత్వ రికార్డుల ప్రకారమే వెల్లడిస్తున్నాయి. ఇందులో ఏది సత్యం, ఏది అసత్యం? అన్న విషయం పాలకులకు తెలియందికాదు. సబ్సిడీ బియ్యం భోంచేయడానికి తెల్ల కార్డుల రూపంలో లక్షలాది మంది అనర్హులు పుట్టుకొస్తు న్నారు. రాజకీయ కారణాలతో ప్రధానంగా ఓట్ల కోసం అనర్హులను ఏరివేయ లేకపోతున్నారన్నది వాస్తవం. గతంలో ఒకటి, రెండు సార్లు కొన్ని రాష్ట్రాల్లో ఏరివేసే ప్రక్రియ ప్రారంభమైనా అధికార పార్టీలో ఉన్న నేతలే మోకాలొడ్డారు. దళారుల విషయం ప్రత్యేకించి చెప్పా ల్సిన పనిలేదు. అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. వీరి ఆట కట్టించలేని దౌర్భాగ్యపరిస్థితి. బియ్యం పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఎన్నివేల కోట్ల రూపాయలు భోంచేశారో లెక్కలకే అందదు. ఒక్క కార్డులోనే కాదు ప్రతి కార్యక్రమంలోనూ అనర్హులు, దళారుల జోక్యం పెరిగిపోతున్నది. గతంలో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణంలో కానీ, చివరకు ఆనాడు ప్రతిష్టాకరంగా చేపట్టిన జల యజ్ఞంలో కూడా అవినీతి ఏ స్థాయిలో చోటుచేసుకున్నదో బహిరంగ రహస్యమే. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లకు జరిగిన అవకతవకలపై విచారణకు ఆదేశించింది. సిఐడిని రంగంలోకి దించింది. నివేదిక కూడా అందించారన్నారు. ఆ తర్వాత ఏమైందో తెలియదు. ఇక ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఖర్చులు పెంచుకుంటున్నాయి. ఇష్టానుసారంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఛైర్మన్లను, డైరెక్టర్లను నియమిస్తున్నారు. అందుకు నెలనెలా జీతభత్యాలు రూపేణ ఎంతవ్యయం చేయవలసి వస్తుందో పట్టించుకోవడంలేదు. పొదుపు అనేది ఏనాడో మరిచిపోయారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా' అన్నట్లుగా ఉంది. పైకిఎన్ని చెప్పుకున్నా మరెంత గంభీరంగా ఉన్నా ఆర్థిక ఇబ్బందులు ఏనాడో ప్రారంభమయ్యాయి.కరోనా రక్కసి ఆర్థిక వ్యవస్థను మరింత చిన్నాభిన్నం చేసింది. ఇప్పటికైనా పాలకులు ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వాలకు ఆదాయాన్ని తెచ్చిపెట్టే ముఖ్యమైన శాఖల్లో సమర్థులు, నిజాయితీపరులైన అధికారులను నియమించి కట్టుదిట్టం చేస్తే రెవెన్యూ రాబడులు మరింత పెరిగే అవకాశాలున్నాయని ఆర్థికనిపు ణులే అభిప్రాయపడుతున్నారు. అప్పులు చేయడంకంటే అనవసరపు ఖర్చు తగ్గించుకొని నిర్మాణాత్మక అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తప్ప ఎన్నివేల కోట్ల రూపాయలు రుణం తెచ్చినా మరెన్నివేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ప్రజలపై భారంమోపినా ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడే అవకాశాలు లేవు.

అభివృద్ధి అస్థిరమైనది. ఒక సమస్యకు దొరికిన పరిష్కారం మరో సమస్యను మన ముందుకు తెస్తుంది.



మార్టిన్ లూథర్ కింగ్

సంతోషాన్ని ఇచ్చేది సంపద కాదు. ప్రశాంతమైన మనస్సు మాత్రమే.



జె.కార్లిన్

## ప్రజావాక్కు



### రైతన్నలను ఆదుకోవాలి!

**ఈదురు** గాలులతో కూడిన వర్షాలు పిలవని పేరంటంగా వచ్చి వరి, మిర్చి,పసుపు, మొక్కజొన్న,అరటి,మామిడి, జీడిమామిడి,ఇతర అపరా పంటలన్నీ సర్వనాశనమైపోయాయి. పెట్టుబడులు భారీగా పెరిగి కనీసమద్దతు ధర లేకపోయినా ప్రకృతి వైపరీత్యాలలో కూడా భూమిని నమ్ముకుని జాతికి తిండి పెట్టే రైతన్నలకు ఈ అకాలవర్షాలు కోలుకోలేని దెబ్బతీసాయి. అప్పు చేసి సాగుచేసే రైతున్నలు మనోధైర్యం కోల్పోయి ప్రాణత్యాగం చేసుకునేటువంటి దుర్భరపరిస్థితులు తెరమీదకు వస్తున్నాయి. అటువంటి వారిని మానసికంగా ఓదార్చి వ్యవసాయదారులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసిరైతన్నలు పెడదారి పట్టకముందే సాధ్యమైనంత త్వరగా నష్టపరిహారం అందించి రైతన్నలను ఆదుకోవాలి. అప్పుడే వారికి భరోసా కలుగుతుంది.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### అంధ సహాయకులు

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసింది. అంధ నిరుద్యోగులు కూడా పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్ష సెంటర్లలో పరీక్ష రాస్తున్న సమయంలో సహాయకులుగా ఉండే వారిని పరీక్ష సెంటర్లలో విద్యాసంస్థల యజమానులు ముందుగానే సహాయకులను సిద్ధం చేయాలి. వారిని అంధులకు సహాయకులుగా ఉండడానికి పరీక్షల సమయంలో తగిన సహాయం చేయడానికి విద్యాశాఖ ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వాలి. అందుకుగాను వారికి ఎన్‌సిసి లేదా ఎన్ఎస్ఎస్ సర్టిఫికేట్ఇవ్వాలి. అంధులకు సేవచేయడం కూడా ఒక సామాజిక బాధ్యతగా సహాయకులు గుర్తించాలి.సహాయకులకు ప్రభుత్వం ఆ రోజు డిఎడిఎలు వసతి కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### స్టెమీ విధానాన్ని అమలు చేయాలి

**రాష్ట్రంలో** ఏ కుగ్రామంలోనైనా రోగులకు గుండెపోటు వచ్చిన తొలిగంటలోనే అత్యాధునిక చికిత్స అందించి ప్రాణాలు నిలిపే విధంగా స్టెమీ విధానాన్ని అమలు చేయాలని, ఇందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టును శ్రీకాకుళం జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రారంభించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం.గత అయిదేళ్లలో జాతీయ వైద్యవిధాన పరిషత్ తాజా గణాంకాల ప్రకారం గోల్డెన్ అవర్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య అంతకు ముందు కంటే 22 శాతం పెరిగింది.ఈ దిశగా ఆధునిక దేశాలలో అమలవుతున్న స్టెమీ వైద్య ప్రణాళికలను మనరాష్ట్రంలో కూడా ప్రారంభించి అమలు చేయగలిగితే ప్రాణాలను నిలబెట్టినవారవుతారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### లోపించిన హుందాతనం!

**రాష్ట్ర** శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో అధికార పక్షానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.దాదాపు 108శాసనసభ నియోజకవర్గాలకు విస్తరించిన ముగ్గురు పట్టభద్రుల నియోజకవర్గాల్లో అధికార పక్షానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ఓటర్లు తీర్పు ఇచ్చారు. అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో కూడా అనేక అవకతవకలు అక్రమాలకు తెరలేపిన అధికారపక్షం స్వల్ప ఆధిక్యంతో బయటపడింది. అయితే ప్రభుత్వ సలహాదారు ఈ తీర్పు ఇచ్చింది మా ఓటర్లు కాదంటూ మీడియా ముందుకు రావడం హాస్యాస్పదంగా ఉంది.పోటీ చేశారు. దొంగ ఓట్లు చేర్పించారు. డబ్బుపంచారు.అధికార దుర్వినియోగానికిపాల్పడ్డారు. ఓటమి పాలయ్యారు. ప్రజాకంటక నిర్ణయాలతో ప్రజల్లో పాలకుల పట్ల వ్యతిరేకత పెల్లుబుకుతోంది. అదే ఓట్ల రూపంలో ప్రతిబింబించింది. అయినా దాదాపు ముప్పైశాతం ఓటర్లు అధికార పక్షానికి ఓటు వేశారంటే వారికి కనువిప్పు కావాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఉల్లిరైతులను ఆదుకోవాలి

**గత సంవత్సర** కాలంగా ఉల్లి ధరలు అనూహ్యంగా పడిపోయి లాభాల మాట దేవుడెరుగు కనీసం గిట్టుబాటు ధర లభించక మహారాష్ట్ర రైతులు దిక్కుతోచకఉన్నారు. మనరాష్ట్రంలోని టమాటా రైతుల పరిస్థితి కూడా అంతే. కారణం ఒక్కోసారి డిమాండ్‌ను మించి అధిక దిగుబడులు. వాటిని ఎక్కువ కాలం నిల్వ చేయలేకపోవడం,తగిన ప్రాసెసింగ్‌యూనిట్లు లేకపోవడం వంటివి.కనుక కేంద్ర ప్రభుత్వం కూడా ఈ సమస్యపై చొరవ తీసుకొని రైతులు పండించిన పంటలో కొంత భాగాన్ని పొరుగునున్నదేశాలకు ముఖ్యంగా బంగ్లాదేశ్,పాకిస్థాన్ వంటి దేశాలకు ఎగుమతి చేసే చర్యలు తీసుకోవాలి. ఆ దేశాల్లో ఉల్లి కొరత ఏర్పడి కిలో వంద, నూటయాభై రూపాయలకిపైగా ధరలు పెరిగాయట. అధిక లాభాలకోసం కొంతభాగం బంగ్లా దేశ్‌కు ఎగుమతి చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం సమ్మతిస్తుంది. ఆ విధంగా ఉల్లిని కూడా ఎగుమతికి అనుమతించాలి.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### ఎన్నికల సంఘం చర్య తీసుకోవాలి

**రాష్ట్ర** శాసనమండలి రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల నియోజక వర్గానికి జరిగిన ఎన్నికల్లో గెలపొందిన అభ్యర్థికి డిక్లరేషన్ పత్రం ఇవ్వడంలో అధికారులు జాప్యంచేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. పైగా గెలుపొందిన అభ్యర్థిని పోలీసులు అరెస్టుచేయడం, దురుసుగా ప్రవర్తించడం సరికాదు. ఎన్నికల సంఘం దీనిపై విచారణ జరిపి నిబంధనలకు వ్యతిరేకంగా పని చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు,విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ముంచుకొస్తున్న నీటి సంక్షోభం!

*2050 నాటికిజైపూర్ నగరం పెద్ద నీటి ఎద్దడి నగరంగా మారబోతున్నది. నీటి కొరత అన్ని రంగాలను సంక్షోభంలో నెట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది ఆర్థిక వ్యవస్థలపైన, ఆరోగ్యంపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఈ నేపథ్యంలో భారతదేశంతోపాటు ఇతర దేశాలన్నీ ప్రత్యామ్నా య నీటివనరులపై దృష్టిసారించాలి. నీటివనరులు మానవ తప్పి దాలతో తరిగిపోతుంటే,తాగునీటికే కటకటలాడుతున్న పరిస్థితులు ఏర్పడుతుంటే భవిష్యత్తును ఊహించుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవడమే రాబోయే వైపరీత్యానికి విరుగుడు. నీటి వాడకంలో పొదుపు అవసరం.అయితే మనలో మార్పురానంతకాలం ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే.*



సుంకవల్లి సత్తిరాజు

సకల జీవరాశులు ప్రకృతిపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో ప్రకృతి ప్రసాదించిన వనరులను సద్వినియోగం చేసుకోవాలి. భూగర్భంలో భూమిపైన అనేక వనరులు ఇబ్బడిముబ్బడి ఉన్నాయి. ఈ ప్రపంచంలో ఏది వృధాగా సృష్టించబడలేదు. వివేకంతో ఆలోచించి మనచుట్టూఉన్న నిజమైన సంపదను సద్వినియోగం చేసుకోవాలి.ఈ ప్రపంచంలో జీవరాశులు మనుగడ సాగించడానికి గాలి, నీరు, ఆహారం అతి ముఖ్యమైనవి. ప్రపంచంలో ధనం కంటే విలువైనది జలం.జలాన్ని ధనంతో పోల్చడం హాస్యాస్పదం. ఎంత ధనమున్నాతరిగిపోతున్న జలనిధులను తిరిగి పొందే అవకాశం లేదు. నీటికున్న ప్రాధాన్యత అలాంటిది. 2023 సంవత్సరంలో ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితి నీరు, పారిశుధ్యం వంటి అంశాల్లో ఏర్పడుతున్న సంక్షోభాన్ని అధిగమించడానికి, ప్రజల్లో నీటి వినియోగం పట్ల అవగాహన పెంచడానికి అనేక ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నది.మన విశ్వం ఒక పెద్ద విస్ఫోటనం వలన ఏర్పడిందని, దాని ఫలితంగానే పంచభూతాలు ఆవిర్భవించాయని, నేల, నీరు గ్రహరాశులు, నక్షత్రాలు ఈ మహా విస్ఫోటనం వలనే ఏర్పడినట్లు శాస్త్రవేత్తలు చెబుతుంటారు.బిగ్ బ్యాంగ్ థియరీని దీనికొక ఉదాహరణగా పేర్కొంటారు. విశ్వం పుట్టుక ఎలా ఉన్నప్పటికీ ఈ సృష్టిలో సకల జీవరాశుల మనుగడ మాత్రం నీటిపై ఆధారపడి ఉన్నది. జలం లేనిదే జనం లేరు. ప్రాణికోటి మనుగడకు జలం అత్యంత అవశ్యకం. మానవ శరీరం సుమారు 70 శాతం నీటితో నిండి ఉంటుంది. అలాంటి ప్రాధాన్యత గల ప్రాణాధారమైన నీరే కరవైతే, మానవాళి మనుగడ లేనేలేదు. ఇప్పటికే ఈ సుందరమైన భుగ్రహం మానవ తప్పిదాలతో విధ్వంసమైపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి.వాతావరణ మార్పులతో కాలుష్యకారకాలతో మానవ జీవనం అల్లకల్లోల సాగరంలా మారిపోయింది. ప్రకృతి బీభత్సాలతో మానవ మనుగడ అత్యంత సంక్లిష్టంగా మారిన నేపథ్యంలో ప్రాణాధారమైన నీరు కూడా సకల దుర్గాంధాలతో నిండిపోవడం, భవిష్యత్తులో నీరే కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించడం మానవ తప్పిదమే. 800కోట్లకు చేరువలో ఉన్న ప్రపంచ జనాభా భవిష్యత్తులో మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పెరిగిన జనాభాతోపాటు వారి అవసరాలకు సరిపడా వనరులనుపెంచలేం. జనాభా పెరుగుదల ఫలితంగా ప్రకృతిని విధ్వంసం చేయవలసి వస్తున్నది. సహజవనరులు తరిగిపోతున్నాయి. నీటి అవసరాలు పెరిగిపోతున్నాయి. 2040 నాటికి నీటికోసం దారుణమైన పోరాటాలు జరిగే అవకాశం ఉంది. నీటి లభ్యత మృగ్యమై మరికొద్ది దశాబ్దాల్లో మానవ మనుగడ కడుదుర్లభంగా మారే అవకాశాలున్నాయి. 2050 నాటికి నీటి లభ్యత లేక స్నానాలు మాని, రసాయన లేపనాలతో జీవించవలసి వస్తుందని 'కెమికల్ బాత్' ప్రత్యామ్నాయంగా రాబోతుందని మన క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం ఏనాడో హెచ్చరించారు. మొత్తం జలసంపదలో ఒకవంతు మాత్రమే నేలపైన, మూడొంతులు సముద్రాల్లో నిండి ఉండడం వలన సముద్ర జలం ఉప్పుతో కూడుకుని వ్యర్థంగా మారిన దశలో మనకు లభ్యమయ్యే 2.5శాతం నీటి వనరులతోనే అవసరాలు తీర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. నీటికొరత, నీటి కాలుష్యం, పారిశుధ్యం లోపాలవలన అనేక అంటువ్యాధులు ప్రబలుతున్నాయి.ఇప్పటికీ మన దేశంలో 60మిలియన్ల మందికి పైగా ప్రజలు సరైన నీరు లేక బాధపడుతున్నారు. అందుబాటులో ఉన్న నీరు కలుషితాలతో నిండి వ్యాధులను వ్యాపించేయడం పుండుపై కారం చల్లడమే. ఇప్పటికీ భారతదేశంలో 50 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి బతుకుతున్నారు. వ్యవసాయానికి సరిపడా నీరు అందించలేక పంటల విస్తీర్ణం తగ్గి దేశ ఆర్థిక పరిస్థితి మందగించడం కూడా సహజమే. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలు రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కోవలసివస్తుంది. నాణ్యతా పరమైన



నేడు ప్రపంచ జలదినోత్సవం

తాగునీటి వినియోగంలో మనదేశం తగిన శ్రద్ధవహించాలి.అంతర్జాతీయ సంస్థలు జరిపిన సర్వే గణాంకాలను బట్టి నీటి నాణ్యతా ప్రమాణాల్లో భారత్ తగిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉంది.కలుషితమైన నీటి వినియోగం మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. భారతదేశంలో ప్రజలకు సరఫరా కాబడే నీటిలో 70శాతం ప్రమాదకరమైన కలుషితాలతో నిండిఉన్నట్లు ఒక అంచనా. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచంలో 3.1 శాతం మరణాలకు నీటి నాణ్యతాలోపమే కారణమని పేర్కొనడం గమనార్హం.పురుగుమందుల అవశేషాలతో భారీ లోహాలతో తాగునీరు ప్రమాదకర స్థాయికి చేరింది. పరిమితమైన జల వనరుల వలన ప్రపంచంలోని పేద దేశాలు భవిష్యత్తులో నీటి సమస్యతో సతమతమయ్యే సూచనలు కానవస్తున్నాయి. 1992వ సంవత్సరంలో ఐ.రా.స బ్రెజిల్‌లోని 'రియో డి జెనీరో'లో నిర్వహించిన ఒక సదస్సులో నీటి అవశ్యకత గురించి ఒక తీర్మానం ఆమోదించింది. 1993 మార్చి 22వ తేదీన ప్రప్రథమంగా ప్రపంచ జలదినోత్సవం (వరల్డ్ వాటర్ డే) జరిగింది. అప్పటి నుండి ప్రతీ సంవత్సరం మార్చి 22వ తేదీని ప్రపంచ దేశాలన్నీ జలదినోత్సవంగా పాటిస్తున్నాయి. 2030 నాటికి అందరికీ పరిశుభ్రమైన నీరు అందించడమే ధ్యేయంగా ప్రారంభమైన ప్రపంచ జలదినోత్సవాలు నీటి విలువను గుర్తిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన జలాన్ని అందించడం, నీటి వినియోగాన్ని తగ్గించుకోవడం, వృధాగా కడలిలో కలుస్తున్న నీటిని ప్రాజెక్టులకు నిర్మించడం ద్వారా వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. వ్యవసాయంలో శాస్త్రీయ దృక్పథం పెంచుకుని, బిందుసేద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలి. ఆధునిక వ్యవసాయ పద్ధతులతో నీటి వినియోగాన్ని తగ్గించుకోవాలి. ప్రజలు తలచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదు. ఎడారి రాష్ట్రమైన రాజస్థాన్‌లో ప్రజలంతా సంఘటితమై వ్యవసాయ క్షేత్రాల్లో కుంటలను తవ్వి భూగర్భ సంపదను పెంచడం అందరికీ ఆదర్శప్రాయం కావాలి. కనుమరుగవుతున్న నాగానది సంరక్షణలో భాగంగా తమిళప్రజలు బావులుతవ్వి వర్షపునీటిని వృధాగాపోకుండాచేసి, భూగర్భజలాలను పెంచి నాగా నదిని పునర్జీవింపచేయడం ప్రశంసనీయం. ప్రతిఒక్కరూ రాబోయేతరాలను దృష్టిలో ఉంచుకుని నీటి అవశ్యకత గురించి వివరించాలి.నీటిని పొదుపుగా వాడుకోవాలి. ఇంకుడు గుంతలు, వాటర్ హార్వెస్టింగ్ వంటి పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్‌ల గణాంకాల ప్రకారం సురక్షితం కాని నీటి వలన ప్రపంచంలో ఐదు సంవత్సరాలోపు బాలలు మిలియన్ల సంఖ్యలో మృత్యువాతపడుతున్నారు.ప్రతీ ముగ్గురిలో ఒకరికి మంచినీరు లభించడం లేదు. అందరికి సురక్షిత నీరు లభించాలని ఐ.రా.స ప్రయత్నం.రాబోయే దశాబ్దంలో నీటి సమస్యలు రెట్టింపు అయ్యే అవకాశాలే అధికం. ప్రపంచంలో 14 శాతం మంది పట్టణ ప్రాంత ప్రజలు రాబోయే ఐదు సంవత్సరాల్లో తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కోబోతున్నారని ఐ.రా.స హెచ్చరిక గమనార్హం. భారత్,చైనా లాంటి అధిక జనాభా గల దేశాలు తాగునీరు, సాగునీటి అవసరాల కోసం భూగర్భజలాలపై ఆధారపడడం వలన భవిష్యత్తులో తీవ్ర నీటి సంక్షోభం ఏర్పడే అవకాశాలున్నాయి.అభివృద్ధి చెందిన దేశాలకు రాబోవు పది సంవత్సరాల వరకు నీటి ఎద్దడి పెద్దసమస్య కాకపోవచ్చు. నీటి నిర్వహణ, పర్యవేక్షణలో అగ్రదేశాలు, కొన్ని ఇతర ధనికదేశాలు పాటిస్తున్న విధానాలు ప్రశంసనార్హం. ప్రతీరోజు భారత్‌లో ప్రతి వ్యక్తి సగటున 45 లీటర్ల నీటిని వృధా చేయడం జరుగుతున్నది. సరైన నిర్వహణ పర్యవేక్షణ, అవగాహన లేకపోవడంతో విలువైన జలసంపద వృధా చేయడం జరుగుతున్నది. వాతావరణంలో అవాంఛనీయ మార్పుల వలన ఉష్ణోగ్రతలు పెరగడం సరైన నీటి ప్రణాళికలు లేకపోవడం, నీటి వృధా జనాభా పెరుగుదల, నీటి పర్యవేక్షణలో విఫలం వంటి పలు కారణాలు నీటి సమస్యను పెంచుతున్నాయి. 2050 నాటికిజైపూర్ నగరం పెద్ద నీటి ఎద్దడి నగరంగా మారబోతున్నది. నీటి కొరత అన్ని రంగాలను సంక్షోభంలో నెట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది ఆర్థిక వ్యవస్థలపైన, ఆరోగ్యంపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఈ నేపథ్యంలో భారతదేశంతోపాటు ఇతర దేశాలన్నీ ప్రత్యామ్నాయ నీటివనరులపై దృష్టిసారించాలి. నీటివనరులు మానవ తప్పిదాలతో తరిగిపోతుంటే,తాగునీటికే కటకటలాడుతున్న పరిస్థితులు ఏర్పడుతుంటే భవిష్యత్తును ఊహించుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవడమే రాబోయే వైపరీత్యానికి విరుగుడు. నీటి వాడకంలో పొదుపు అవసరం.అయితే మనలో మార్పురానంతకాలం ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే. ●

# అమెరికాను నిలువరించడమే చైనా వ్యూహం

కనుమ ఎల్లారెడ్డి

రష్యా,చైనాలు కూడబలుక్కున్నాయి. వ్యూహాత్మక భాగస్వామ్యం అంటూ చైనా బీరాలు పోతోంది. అసలు వ్యూహాత్మకం అంటే ఏమిటి? కలిసి దాడి చేయటమా? లేక అమెరికాను నిలువరించడానికా! అర్థం కాని విషయం. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రష్యాకు వెళ్లడంతో యుద్ధం ఆగిపోతుందా! యుద్ధం ఆగిపోతే అదొక చరిత్ర అవుతుంది. ఈ దిశలో చైనా ప్రయత్నం చేస్తుందా! అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. రెండూ కూడా అగ్రదేశాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలో చర్చించడానికే జిన్‌పింగ్ పర్యటన లక్ష్యంగా ఉంది. పైకి సహకారం అంటుందే తప్ప అసలు విషయం వేరే. ఇదిలావుండగా చైనా అధ్యక్షుడు రష్యాలో పర్యటించడం భారత్‌కు అయిష్టంగానే ఉంది. భారత్‌తో కూడా తాము కలిసి ఉంటామనే విషయాన్ని రష్యా చెప్పినా, చైనా ఎట్టి పరిస్థితిలోనూ భారత్ పేరు ఎత్తదు. ఎందుకంటే రష్యా, భారత్‌లది విశ్వంలోనే బలమైన, అద్భుతమైన స్నేహబంధం ఉందని చైనాకు తెలుసు. రష్యాకు జిన్‌పింగ్ రావడం రాజకీయ ఎత్తుగడే. ఉక్రెయిన్‌కు అమెరికా భారీ సహాయం చేస్తుండడంతో దానికి విరుగుడుగా చైనా, రష్యాకు ఏమైనా యుద్ధ సంబంధ ఆయుధాలు, క్షిపణలు సమకూర్చవచ్చని తెలుస్తోంది. లేకపోతే అమెరికాను నిలువరించడానికి ఏమైనా రహస్య చర్చలు జరుపుతారా! అనేది తెలియాల్సి ఉంది. ఇటీవల రెండు దేశాలకు చెందిన డ్రోన్లు ఒకరి గగనతలంపైకి రావడంతో వెంటనే రెండు దేశాలు హెచ్చరించుకోవడం తెలిసిందే. రష్యా, చైనా రెండు దేశాలు కలుసుకున్నంత మాత్రానా ఒరిగేది ఏమీ లేదు. అంతర్జాతీయ రాజకీయాలలో ఏ దేశం,



ఎప్పుడైనా, ఎవరితోనైనా పర్యటించవచ్చు. సంభాషించవచ్చు. అయితే చేసుకున్న ఒప్పందాలు, వాటి తీరు ఒక పద్ధతిలో ఉండాలి. చైనా ప్రధానంగా రష్యాతో కలిసి అగ్రదేశాన్ని కట్టడి చేయాలనే మిషతోనే ఉంది. అయితే అది సఫలం కాకపోవచ్చు. రష్యాలో జిన్‌పింగ్ పర్యటించడం అమెరికా నిశితంగా గమనిస్తోంది. వాస్తవానికి చైనాది సహకార ధోరణి ఎంత మాత్రం కాదు. ఇది రష్యాకు బాగా తెలుసు. ఇప్పుడున్న పరిణామాలు ఏమిటంటే ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతు ఇస్తుంది. కనుక రష్యాకు కూడా కొన్ని బలమైన ఆయుధాలు, క్షిపణులు ఇవ్వవచ్చేమోనని పరిశీలకుల అభిప్రాయం. అదేజరిగితే యుద్ధం ఉధృతం అవుతుంది. సహకార ధోరణి అని చైనా అంటున్నప్పుడు యుద్ధం ఆపడానికి తీవ్ర కృషి చేయాలి. అప్పుడు రష్యా కూడా తన వాదన వినిపిస్తుంది. రెండు దేశాల మధ్య ఉన్న ప్రధాన అవరోధం ఉక్రెయిన్ నాటోలో చేరడం రష్యాకు ఏ మాత్రం ఇష్టం లేదు. అందుకు చైనా రాయబారం ఎంత వరకు సఫలం అవుతుందో చూడాలి. చైనా చెప్పే సూత్రాలు రష్యా ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించదు. కేవలం చైనాతో కరచాలనం తప్పితే, చైనా మాటలు ఏ పరిస్థితుల్లోను రష్యా అంగీకరించదు. భారత్ చెప్పినట్లు రెండు దేశాలకు ఆమోదమైన శాంతి పరిష్కారం చైనా చూపితే పర్యావలేదు. లేదంటే యుద్ధంఆగదు. రష్యాకు చైనాకు ఒక లోపాయికారీ ఒప్పందం జరిగి రష్యా నుంచి చమురు కొనుగోలు చేయాలనే తలంపుతో చైనా ఉంది. అంతేకాని యుద్ధ పరిష్కారం కోసం కాదు. చైనా ఎప్పుడూ లాభదాయకమైన ఒప్పందం కోరుకుంటుందే కాని తమ దేశ మనుగడకు సరిపోనివి అది ఎంచుకోదు. మొత్తం మీద చైనా అధ్యక్షుడు రష్యాలో పర్యటించడం అగ్రదేశాన్ని నిలువరించడానికే. చైనా దగ్గర ఏ శాంతి ప్రణాళిక లేదు. రష్యాలో చైనా పర్యటనే ఆ దేశ ఆర్థిక అవసరానికే. పనిలో పనిగా అగ్రరాజ్యంపై అవాకులు,చెవాకులు పేల్చి తిరుగుముఖం పడుతుంది. ●

# అగ్ని ప్రమాదాలకు బాధ్యులెవరు?

ఎం.సురేష్‌బాబు

సికింద్రాబాద్‌లోని స్వప్న లోక్‌కాంప్లెక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్వప్నలోక్ కాంప్లెక్స్‌లోని 4,5,6,7,8వ అంతస్తుల్లో మొన్న గురువారం రాత్రి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. పది ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పుతున్నా దట్టమైన పొగలు కమ్ముకోవడంతో మంటలు ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. స్వప్న కాంప్లెక్స్‌లోపల ఆరుగురు యువకులు మంటల్లో చిక్కుకొని మరణించారు. భవనంపై నుంచి కొందరు వ్యక్తులు తమ ఫోన్లలో లైట్ చూపిస్తూ తమను కాపాడాలని కోరినా ఫలితం లేకుండాపోయింది. గత నెలలో నల్లగుట్టలోని దక్కన్ స్పోర్ట్స్ షాప్‌లో అగ్నిప్రమదం సంభవించింది. గత సంవత్సరం సికింద్రాబాద్ క్లబ్లో జరిగిన అగ్ని ప్రమాదానికి క్లబ్ పూర్తిగా కాలిబూడిదైంది.రూబీ హోటల్లో జరిగిన అగ్నిప్రమాదంలో మొత్తం 8మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం వెనుక అసలు కారణాలను అగ్నిమాపక శాఖ వివరించింది. సెల్లార్‌లో ఉన్న ఎలక్ట్రిక్ స్కూటర్‌లో ముందు ఫైర్ వచ్చిందని, అందులోని బ్యాటరీలు పేలిపోవడం వల్ల మంటలు వ్యాపించా యని తెలిపింది. మూడు గంటల పాటు మంటలు ఆర్పేందుకు శ్రమించారు. మొత్తం 8 మంది చనిపోయారు. బోయిగూడ గుజిరీ గోదాములో జరిగిన అగ్నిప్రమాదంలో బీహార్ రాష్ట్రానికి చెందిన పదకొండు మంది మృత్యువాత పడ్డారు. దేశంలో పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా పారిశ్రామిక భద్రతా విధానాన్ని తీసుకురాకుండా అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులకు మెరు గైన వసతి కేంద్రాలు ఏర్పాటు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు శ్రద్ధ వహించకపోవడంతో కార్మికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. మృతుల కుటుంబాలకు ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియా, కాంపెన్సేషన్ దొరకడం లేదు. పరిశ్రమల భద్రత కోసం అలాగే పది మంది కంటే ఎక్కువ కార్మికులు పనిచేసే చోట బలమైన రెగ్యులేటరీ వ్యవస్థను రూపొందించాలి. ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థ ఎందుకూ పనికిరాకుండాపోయింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకునేలా విధానాలు రూపొందించాలి. ఫ్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం, థర్డ్‌పార్టీ తనిఖీలు ఉండడం లేదు. ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే రూ.50లక్షల పరిహారం ఇచ్చేలా చూడాలి. అలాగే జనావా సాలలో పరిశ్రమలు, గోదాములు, రద్దీప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించే పరిశ్రమల పట్ల ప్రభుత్వం కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పారిశ్రామిక ప్రమాదాలు, గోదాములు, గుజరీ, తుక్కు వ్యాపార సముదాయాల్లో నివారణ చర్యలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించక ఏళ్లు గడుస్తుంది. ప్రమాదాలు జరిగిన తర్వాత పనికిమాలిన సెక్షన్లు విధించడంతో యజమానులు బయటకు వస్తున్నారు తప్ప కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. ప్రతినెల పరిశ్రమల్లో భద్రత, ప్రమాదాలు, కాలుష్యనివారణ అంశాలపై విస్తృతంగా చర్చించి నివారణోపాలు వెతకాలి. కొత్తగా ఇండస్ట్రియల్ సేఫ్టీ పాలసీ తీసుకువచ్చి, పరిశ్రమల భద్రత కోసం ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థలన్నీ పటిష్టం చేయాలి. దాదాపు డెబ్బై శాతం వాణిజ్య సముదాయాలు, షాపులు, గోదాములలో ఫైర్ ఎక్సటెంగ్విషర్లు ఉండడం లేదు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు, ఇండస్ట్రియల్ పార్కులను హై రిస్క్‌జోన్లను గుర్తించాలి. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి పరిశ్రమలున్నాయన్న వివరాలు ఇండస్ట్రియల్ అట్లాసులో పొందుపరచాలి. పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునేవారు కూడా కేటగిరి ప్రకారం ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలో నిర్ణయించుకునేలా వివరాలుండాలి. పరిశ్రమలు కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండు సార్లు ఇచ్చేలా చూడాలి. స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని ఇండస్ట్రియల్, గోదాముల సేఫ్టీసంఘంలో బాధ్యులుగా చేర్చాలి. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై ప్రదర్శించాలి. థర్డ్‌పార్టీ తనిఖీలు కూడా వీటిపై ఉండాలి. ఇప్పుడు జరిగిన దుర్ఘటనలో నిరోధకాలు ఉంటే ఆ ప్రమాదం జరిగేదికాదు. ఎవ్వరూ పర్యవేక్షణ చేయకపోవడం వల్లనే ఈ సమస్య వచ్చింది. పాశ్చాత్య దేశాల్లో కాంప్లియన్స్ నివేదిక ఇవ్వకపోతే భారీ జరిమానాలు వేస్తారు. కానీ మన దగ్గర అలాంటి పరిస్థితి లేదు. మనం కూడా ఇలాంటి విషయాల్లో కఠినంగా ఉండాలి. పారిశ్రామిక ప్రమాదాలకు బాధ్యులైన వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి. పరిశ్రమల్లో ప్రత్యేక తనిఖీలు దేశంలోని పరిశ్రమల్లో సురక్షిత వాతావరణం కల్పించడం, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇందుకోసం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్, బాయిలర్స్ విభాగం ఇన్‌స్పెక్టర్,కాలుష్య నియంత్రణ మండలి ఆర్వో, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ జిల్లా అగ్నిమాపక అధికారి సభ్యులుగా జిల్లా స్థాయి కమిటీని రూపొందించాలి. బాయిలర్స్ విభాగంలో పరిశ్రమల శాఖలో అగ్నిమాపక శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయాలి. పరిశ్రమల్లో వందరోజుల కొకసారి స్పెషల్ డ్రైవ్ పూర్తి చేసి ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం, ప్రజల కొరకు పోర్టల్‌లో ఉండాలి. విష ప్రమాదకర రసాయనాల తయారీ పరిశ్రమలు, ప్రమాదకర విషపదార్థాలు నిల్వచేసే పరిశ్రమలు, పేలుడు స్వభావం ఉన్న పదార్థాలను నిల్వచేసి, వాటిని తయారు చేసే పరిశ్రమలు విభాగాలుగా వర్గీకరించి పరిశ్రమల్లో, పనిచేసేచోటులో ప్రమాద నివారణకు చర్యలు చేపట్టేలా జిల్లాస్థాయి కమిటీలు రూపొందించుకొని విధిగా తనిఖీ చేయాలి. ●

# రూ.వెయ్యి కోట్ల వాణిజ్య ఆదాయం లక్ష్యం

## నింగికి గురిపెట్టిన భారత్ బాహుబలి రాకెట్

## షార్ సెకండ్ లాంచ్‌ప్యాడ్‌పై ప్రయోగానికి సిద్ధం

## 36 వన్‌వెబ్ ఉపగ్రహాల అమరిక పూర్తి

**శ్రీహరికోట (తడ), మార్చి 21 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రూ.వెయ్యి కోట్ల వాణిజ్య ఆదాయం లక్ష్యంగా రెండవ వన్‌వెబ్ ఉపగ్రహాల శ్రేణి ప్రయోగానికి సిద్ధమైంది. గత ఏడాది అక్టోబర్ 23న శ్రీహరికోట నుంచి యూకెకి చెందిన ప్రైవేటు సంస్థ వన్ వెబ్‌కు చెందిన 36 ఉపగ్రహాలను అంతరిక్షంలో క్షేమంగా చేర్చారు. శ్రీహరికోట నుంచి బాహుబలి రాకెట్‌గా పేరుపొందిన జిఎస్ ఎల్‌వి మార్క్3 అనబడే ఎల్‌విఎం3 రాకెట్ ఈ గగన విజయానికి కారణమైంది. ఇదే తరహా రాకెట్ మళ్లీ ఇస్రో రూపొందించి అదే వన్‌వెబ్ సంస్థకు చెందిన మరో 36 ఉపగ్రహాలను ఈ నెల 26న శ్రీహరి కోట లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగిస్తున్నారు. ఈ రెండు ప్రయోగాల అనంతరం ఇస్రోకు వన్‌వెబ్ ద్వారా రూ.వెయ్యి కోట్ల వాణిజ్య ఆదాయం సమకూరనుంది. భవిష్యత్‌లో మన భారీ రాకెట్లు మరిన్ని విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించడానికి, తద్వారా విదేశీ మారకద్రవ్యం ఆర్జించడానికి ఈ ప్రయోగ విజయం ఉపయోగపడనుంది. ఇప్పటికే షార్‌లో విదేశీ ఉపగ్రహాల శ్రేణిని మన రాకెట్‌లో అనుసంధానం చేశారు. ఎల్‌విఎం3 లోని మూడు దశలను విజయవంతంగా అనుసంధానం చేసి ప్రయోగ వేదికకు తరలించారు. ఇందులో మొదటి దశ రెండు అతిపెద్ద స్ట్రాపాన్ బూస్టర్లు కాగా, రెండవ దశలో ద్రవ ఇంధ నం నింపుతారు. మూడవ దశ అతిశీతల ఇంధనంతో కూడిన క్రయోజనిక్ దశను ఏర్పాటు చేశారు. పైభాగంలో అతిపెద్ద హీట్‌షీల్డ్ మధ్య 36 ఉపగ్రహాలను భద్రంగా అమర్చారు. ప్రస్తుతం రాకెట్‌కు సంబంధించి తుది పరీక్షలను జరుపుతున్నారు.



బుధవారం మరిన్ని తనిఖీల అనంతరం ఈ నెల 23న లాంచ్ రిహార్సల్స్ జరుపుతారు. 24న లాంచ్ ఆథరైజేషన్ బోర్డ్, మిషన్ రెడీనెస్ రివ్యూ సమావేశాలు పూర్తి చేస్తారు.

25న ఉదయం 9 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభిస్తారు. 24 గంటల కౌంట్‌డౌన్‌లో ముఖ్యంగా రెండో దశ ద్రవ ఇందనాన్ని నింపి అన్ని వ్యవస్థలను సరిచూసుకుంటారు. 26న ఉదయం 9 గంటలకు ఈ రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు, వన్‌వెబ్ సంస్థ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఇప్పటికే షార్‌ను చేరుకొని రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో నిమగ్నమయ్యారు.



# థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుపై ఒడిశా బెంగాల్ సిఎంల భేటీ

## ఒడిశాలో మమతా బెనర్జీ మూడు రోజుల పర్యటన

**న్యూఢిల్లీ, మార్చి 21:** బిజెపి, కాంగ్రెస్సేతర మూడోకూటమి ఏర్పాటుపై కీలక ప్రతిపక్షాలు చకచకా పావులు కదుపుతున్నాయి. ఇప్పటికే యుపి సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఃలేష్‌యాదవ్ కోల్‌కత్తాపర్యటించి మమతా బెనర్జీని కలిసి చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఒడిశాలో మూడురోజుల పర్యటనకు వస్తున్న బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఒడిశా ముఖ్యమంత్రి బిజుజనతాదళ్ అధినేత నవీన్‌పట్నాయక్‌తో మూడో కూటమిపరంగా విస్తృత చర్చలుజరపనున్నారు. అలాగే ఈ నెలాఖరులోనే మమతా బెనర్జీ ఢిల్లీకి కూడా వెళతారని అంచనా. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే మమతా ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్, బిజెపియేతర కూటమి ఏర్పాటుచేసి 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి దూకుడును కట్టడిచేయాలన్న ప్రధాన లక్ష్యంతోనే మమతా టూర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మమతా బెనర్జీ కనీసం ఎనిమిది మంది ప్రతిపక్ష పార్టీల నాయకులను కలుసుకుని చర్చలు జరపాలని నిర్ణయించారు. వీరంతా గతంలో ప్రధానిమోడీకి కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలపై ప్రయోగించి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని లేఖలు రాసిన వారే కావడం విశేషం. వీరిలో బిఆర్ఎస్ చీఫ్ కె చంద్రశేఖర్‌రావు, ఎన్‌సిపి చీఫ్ ఫరూక్ అబ్దుల్లా, ఎన్‌సిపి చీఫ్ శరద్‌పవార్, శివసేన నేత ఉద్ధవ్‌థాకరే, ఆప్‌నేత అరవింద్‌కేజ్రీవాల్, ఆర్జెడినేత తేజస్వియాదవ్ తదితరులున్నారు. అయితే కాంగ్రెస్, జెడిఎస్; జెడియు, సిపిఎం వంటివి ఈలిస్టులో లేవు. కేరళ సిఎం పినరయి విజయన్ వేరుగా ప్రధానిమోడీకి లేఖలురాసారు. సిపిఎం నాయకుడు ఒకరు మాట్లాడుతూ తమ పార్టీ మూడోఫ్రంట్ ఏర్పాటుపై అంత ఆసక్తిచూపించడంలేదని, దీనివల్ల విపక్ష కూటమి మొత్తంగా చీలి నట్లవుతుందని అన్నారు. అయితే థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుపై టిఎంసిఎంపి సుదీప్ బంధోపాధ్యాయ్ గత వారంలో అదేమీ లేదని కొట్టిపారేసారు. మమతా బెనర్జీ ప్రాంతీయ పార్టీలతో చర్చలు జరుపుతారని, అయితే ఇవన్నీ బిజెపిని ఓడించగలిగిన దమ్మున్నపార్టీలు మాత్రమే నన్నారు. అయితే ప్రాంతీయ పార్టీలన్నీ కలిసి పొత్తులు ఏర్పాటుచేసుకని వాటి పట్టును పెంచుకోగలిగితే బిజెపి కూడా మూడో ఫ్రంట్‌ఏర్పాటును స్వాగతిస్తుందని రాజకీయ నిపుణులు చెపుతున్నారు. ఒడిశా, తెలంగాణ, యుపి, ఇతర నాయకులను కలిసి చర్చలు జరుపుతున్న మమతా బెనర్జీ ప్రయత్నాలు మంచిదేనని అయితే బిజెపికి లాభం కలుగుతుందన్న విశ్లేషనలు కూడా లేకపోలేదు. వీటిలో మమతా బెనర్జీ ప్రధాన లక్ష్యం రాష్ట్రాల్లో ఉన్న పార్టీల కూటమిని ఏర్పాటుచేయడంద్వారా బిజెపిని పూర్తిస్థాయిలో కట్టడిచేయడమేనని రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న సమావేశాలకు టిఎంసి ప్రతినిధులు హాజరుకావడం లేదు. బడ్జెట్ సమావేశాల్లోనే ఖర్గే ఏర్పాటుచేసిన సమావేశాలకు టిఎంసి దుమ్మాకొట్టింది. తరచూ ఈ రెండుపార్టీల ప్రతినిదులు చేస్తున్న విమర్శలుచూస్తే ఈ రెండింటిమధ్య అంతరాలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే పార్టీ అంతర్గత సమావేశంలో మమతా బెనర్జీ ప్రసంగిస్తూ రాహుల్ గాంధీని హీరోగా చూపిస్తూ పార్లమెంటు సమావేశాల్లో బిజెపి ప్రధాన సమస్యలను పక్కదారిపట్టిస్తోందని వెల్లడించారు. అంతే కాకుండా ఆమె శతాధిక వర్ష పార్టీకి బిజెపితో తెరవెనుక ఒప్పందం ఉందని, కాంగ్రెస్ లోక్‌సభా పక్షనేత ఆధిర్‌రంజన్‌చౌదరి తరచూ బెనర్జీపై చేస్తున్న విమర్శలను కూడా ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు.

ఆధిర్‌రంజన్‌చౌదరి ఇటీవలే షాకింగ్ వ్యాఖ్యలుచేసారు. టిఎంసి మోడీతో ఒప్పందంచేసుకుందని, రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీల ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఈ ఒప్పందం జరిగిందని ఆరోపించారు. మోడీ మార్గ దర్శకత్వంలోనే మమతా మాట్లాడుతునానరని చెప్పారు. ఇడి, సిబిఐ దాడులనుంచి తప్పించు కునేందుకు ఆమె కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు.

అయితే కాంగ్రెస్‌పార్టీ మాత్రం ఇవేమీ పట్టించుకోవడంలేదు. కాంగ్రెస్‌ను కాదని ఆవిర్భవించే యాంటిబిజెపి కూటమి భారత్‌లో చెలామణీ కావడం కష్టమేనన్న భావనలో ఉంది.



# కొవిడ్ మూలాలు బహిర్గతం చేసే బిల్లుపై బైడెన్ సంతకం

**వాషింగ్టన్, మార్చి 21:** కొవిడ్ మూలాలకు సంబంధించి వుహాన్ ల్యాబ్‌పై సేకరించిన ఇంటెలిజెన్స్ సమాచారాన్ని బహిర్గతం చేసే బైపార్టీషన్ బిల్లుపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకం చేశారు. దీంతో కొవిడ్ మూలాలకు సంబంధించి అమెరికా ప్రభుత్వ ఇంటెలిజెన్స్ వర్గాలు సేకరించిన రహస్య సమాచారం బయటపెట్టేందుకు అవకాశం లభించింది. ఇప్పటికే ఈ బిల్లును అమెరికా కాంగ్రెస్‌లోని సెనెట్, రిపబ్లికన్లు, ఆమోదించారు. చైనాలోని వుహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీపై సేకరించిన సమాచారాన్ని బహిర్గతం చేయాలని ఈ బిల్లు సూచిస్తోంది. అక్కడ జరిగిన పరిశోధనలతో కొవిడ్ వ్యాప్తికి ఉన్నసంబంధాలను ఈ ఇంటెలిజెన్స్ వెల్లడించే అవకాశం ఉంది. కాకపోతే వీటి వివరాలను వెల్లడించే క్రమంలో సున్నితమైన సోర్సులను, ఇంటెలిజెన్స్ సంస్థ అనుసరించిన పద్ధతులను బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు. ఇప్పటికే అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కొవిడ్ మూలాలపై భిన్నాభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి. చాలా సంస్థలు ల్యాబ్‌నుంచి లీకైనట్లు చెబుతుంటే, మరికొన్ని మాత్రం జంతువుల నుంచి పాకినట్లు పేర్కొంటున్నాయి. ఇప్పటికే అమెరికాలో కొవిడ్ కారణంగా 11 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో తాజా బిల్లుపై బైడెన్‌సంతకం చేస్తూ,'కొవిడ్ మూలాలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని మా ఇంటెలిజెన్స్ సంస్థలు సమీక్షిస్తాయి. వీటిల్లో వుహాన్ ల్యాబ్‌కు సంబంధించినవి కూడా ఉన్నాయి. ఈ బిల్లును అనుసరించి మార కార్యవర్గం వీలైనంత ఎక్కువ సమాచారాన్ని బహిర్గతం చేస్తుంది. జాతీయ భద్రతకు ప్రమాదకరంగా మారే సమాచారం మాత్రమే మా ప్రభుత్వం రహస్యంగా ఉంచుతుంది' అని పేర్కొన్నారు. కరోనా వైరస్ పుట్టిన స్థానం చైనాలో ఓ ల్యాబ్ నుంచే జరిగిందని అమెరికాకు చెందిన ఎనర్జీ డిపార్ట్‌మెంట్ ఓ నివేదికలో పేర్కొంది. గతంలో అమెరికాకు చెందిన వివిధ డిపార్ట్‌మెంట్లు కొవిడ్ పుట్టుకపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేశాయి. ఎనర్జీ డిపార్ట్‌మెంట్ కూడా గతంలో నిర్ధిష్టంగా చెప్పలేకపోయింది. కానీ తాజాగా ఇచ్చిన 5 పేజీల నివేదికతో ఎనర్జీ డిపార్ట్‌మెంట్ కూడా చైనా వైపే వేలెత్తి చూపింది. తన నెట్‌వర్క్‌లోని ల్యాబ్‌ల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా దీనిని తయారు చేసింది. గతంలో అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బిఐ కూడా చైనాలో ల్యాబ్ నుంచి ప్రమాదవశాత్తు వైరస్ లీకై ఉంటుందని అభిప్రాయపడింది. మరోవైపు అమెరికా కాంగ్రెస్‌లోని రిబప్లికన్లు కొవిడ్ పుట్టుకపై మరింత సమాచారం తెప్పించేందుకు బైడెన్ కార్యవర్గం మరిన్ని వనరులను మోహరించాలని డిమాండ్ చేస్తున్నాయి.

# అమృతాఫడ్నవీస్‌ను బెదిరించిన వ్యక్తి అరెస్ట్

## 72 గంటలు..750 కిలోమీటర్ల ఛేజింగ్!

**ముంబయి, మార్చి 21:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సతీమణి అమృతాఫడ్నవీస్‌ను బ్లాక్‌మెయిల్ చేయడానికి యత్నించిన కేసులో ప్రధాన నిందితుడు అనిల్ జైసింఘానీని పోలీసులు అరెస్ట్ చేశారు. సినీఫక్కీలో జైసింఘానీ తప్పించుకునేందుకు యత్నించగా..చివరికి అతడిని వడోదర సమీపంలోని కోలాల్ వద్ద ఆదివారం రాత్రి అరెస్ట్ చేశారు.' ఆపరేషన్ ఎజ్గె పేరుతో పోలీసులు చేపట్టిన ఛేజింగ్‌కు 72 గంటల సమయం పట్టింది. 750 కిలోమీటర్లమేర అతణ్ని వెంటాడారు. ఈ ఆపరేషన్ సందర్భంగా జైసింఘానీ తన వద్ద ఉన్న ఫోన్లను మారుస్తూ రెండుసార్లు మస్కాకొట్టి తప్పించుకోగలిగాడని సైబర్‌పోలీస్ డిసిపి బాలాసింగ్ రాజ్‌పుత్ పేర్కొన్నారు. మహారాష్ట్రలోనే అతిపెద్ద క్రికెట్ బుకీగా పేరున్న జైసింఘానీపై 15 కేసులున్నాయి. జైసింఘానీ మొబైల్ లొకేషన్‌ను తొలిసారి గుజరాత్‌లో శుక్రవారం గర్తించారు. మరుసటిరోజు అతడు సూరత్‌లో ఉన్నట్లు గుర్తించారు. చివరికి కొలాల్ సమీపంలో అతణ్ని అదుపులోకి తీసుకున్నారు. జైసింఘానీ సిమ్‌కార్డుల నుంచి ఫోన్లు చేయడు. ఇంటర్నెట్ ఆధారిత విఒఐపి కాల్స్ మాత్రమే చేస్తాడని పోలీసులు తెలిపారు. జైసింఘానీ కుమార్తె అనిక్ష తన తండ్రిని కేసుల నుంచి బయటపడేయాలని అమృతాను కోరింది. అందుకు రూ.కోటి ఇస్తానని చెప్పింది. అమృత నిరాకరించారు. దాంతో, కొన్ని మార్ఫింగ్ వీడియోలతో అమృతను బెదిరించేందుకు యత్నించింది. తనకు రూ.10 కోట్లు ఇవ్వాలని అనిక్ష డిమాండ్ చేసింది. బ్లాక్‌మెయిల్, బెదిరింపులకు సంబంధించి అనిక్షపై అమృత కేసు పెట్టారు. అనిక్షను గురువారమే పోలీసులు అరెస్ట్ చేశారు. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు బుకీగా పని చేసే జైసింఘానీ..తాను కేసుల్లో చిక్కుకోకుండా పోలీసులకు భారీగా లంచాలు ఇస్తాడు. లంచాలు తీసుకున్న వీడియోలు చూపించి పోలీసులను కూడా బెదిరించేవాడని చెబుతున్నారు. ఎన్‌సిపి తరఫున కార్పొరేటర్‌గా కూడా పని చేశాడు. అతడి వద్ద ఖరీదైన పెంపుడు కుక్కలు ఉన్నాయి. పోలీసులు అతని ఇంటికి వెళ్తే..వాటిని వారిపైకి వదిలి భయపెట్టేవాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 917, మృతి ముగ్గురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,96,338

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 917 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,96,338కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,59,182 మంది కోలుకోగా 6350మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,806కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,39,737కి చేరగా,79,90,001 మంది వరకు కోలుకున్నారు. 1,48,428మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,32,422కి చేరింది.అందులో 67,59,031మంది కోలుకున్నారు.71,595మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,453కి చేరింది.అందులో 40,34,519 మంది కోలుకున్నారు.40,318మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,601కి చేరింది.అందులో 35,57,188 మంది కోలుకున్నారు.

# జపాన్ ప్రధానికి పానీపూరీ రుచి చూపించిన మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 21:** భారత పర్యటనకు వచ్చిన జపాన్ ప్రధాని ఫుమియో కిషిదకు మన దేశ వంటకాలను రుచి చూపించారు ప్రధాని నరేంద్ర మోడీ. భారత్‌లో ఫేమస్ స్ట్రీట్ ఫుడ్ అయిన పానీపూరీని కిషిదకు తినిపించారు. మన పానీపూరీ రుచి జపాన్ ప్రధానికి ఎంతగానో నచ్చిందంటున్నారు. ఇరు దేశాల ప్రధానులు ఢిల్లీలోని బుద్ధ జయంతి పార్క్‌ను సందర్శించినపుడు ఈ ఘటన జరిగింది. ఇరువురు ప్రధానులు ఉద్యానవనమంతా కలియదిరుగుతూ ముచ్చటించారు. అనంతరం అక్కడి ఫుడ్ స్టాళ్ల వద్దకు వెళ్లి భారతీయ అల్పాహార వంటకాలు, పానీయాలను రుచి చూశారు. ఆ సందర్భంగా కిషిదకు పానీ పూరీ గురించి చెప్పి దాని రుచి చూపించారు. అది ఇష్టపడిన కిషిద ఇంకోటి కావాలని అడిగారు. పానీపూరీతోపాటు ఫ్రైడ్ ఇడ్లీ, మామిడితో చేసిన షర్బత్‌ను కిషిద రుచి చూశారు. అందకు సంబంధించిన వీడియో, ఫోటోలను ప్రధాని తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



# దయచేసి బడ్జెట్ ఆపొద్దు మోడీజీ

## ప్రధానికి కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం, కేంద్రం మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ సారి ఢిల్లీ బడ్జెట్‌రెండు వర్గాల మధ్య తాజా ప్రతిష్టంభనకు కారణమైంది. దీనిపై ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాశారు. బడ్జెట్‌ను ఆపొద్దని అందులో కోరారు. 75యేళ్ల స్వతంత్ర భారత చరిత్రలో ఇలా ఒక రాష్ట్రస్థాయి బడ్జెట్‌ను ఆపడం ఇదే మొదటిసారి. మీరెందుకు ఢిల్లీ ప్రజల పట్ల ఆగ్రహంతో ఉన్నారు. బడ్జెట్‌ను అడ్డుకోవద్దని ఢిల్లీ ప్రజలు రెండు చేతులు జోడించి కోరుతున్నారు అని ఆ లేఖలో పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టడం లేదని కేజ్రీవాల్ వెల్లడించారు. అందుకు కేంద్రప్రభుత్వ వైఖరే కారణమని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తాజా లేఖను రాశారు. ప్రస్తుతం ఢిల్లీ బడ్జెట్ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా వద్ద నిలిచిపోయింది. ఆప్ ప్రభుత్వం ప్రకటనలపై చేసిన ఖర్చు, ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ అమలు చేయకపోవడం, దేశ రాజధాని నగరంలో అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులు తక్కువగా ఉండడం వంటి పలు అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కోరామని కేంద్ర హోం శాఖ వెల్లడించింది. వీటికి సమాధానం ఇస్తూ బడ్జెట్ ప్రతులను మళ్లీ పంపాలని కోరినట్లు చెప్పింది. నాలుగు రోజులుగా సమాధానాల కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడించింది. కేంద్రం వద్ద బడ్జెట్ నిలిచిపోయిందని, మంగళవారం దానిని ప్రవేశ పెట్టడం లేదని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఉండ వని కేజ్రీవాల్ ప్రకటించారు. దాంతో కేంద్రం నుంచి ఈ స్పందన వచ్చింది. ఇదిలా ఉండగా, కేంద్రం లేవనెత్తిన ప్రశ్నలు అసంబద్ధమైనవని, తమను ఇబ్బంది పెట్టేందుకే ఈ విధంగా వ్యవహ రిస్తున్నారని ఢిల్లీ ఆర్థిక మంత్రి కైలాశ్ గహ్లోత్ ఆరోపిస్తున్నారు.



# అమెరికా ప్రభుత్వంలో మరో భారత సంతతి మహిళకు కీలక బాధ్యతలు

**వాషింగ్టన్, మార్చి 21:** అమెరికా ప్రభుత్వంలో మరో భారత సంతతి మహిళకి కీలక పదవి దక్కింది. యుఎస్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కమిషన్ డిప్యూటీ చీఫ్‌గా నిషా దేశాయ్ బిస్వాల్‌ను ఎంపిక చేస్తూ బైడెన్ ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు వైట్ హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఒబామా హయాంలోనూ బిస్వాల్ కీలక బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో ఆమె దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాలకు సంబంధించి అసిస్టెంట్ సెక్రటరీ ఆఫ్ స్టేట్‌గా పనిచేశారు. విదేశాంగ విధానం, అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ఆమె 30 యేళ్లకుపైగా అనుభవం గడించారు. ప్రస్తుతం బిస్వాల్, అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేతృత్వంలోని ఇంటర్నేషనల్ స్ట్రాటజీర, గ్లోబల్ ఇనీషియేటివ్స్ కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు.



# విపక్షాలన్నీ ఏకమైనా బిజెపిని ఓడించలేవు

## ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్

**న్యూఢిల్లీ, మార్చి 21:** వచ్చే ఏడాదిజరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిదే విజయం ఖాయమని ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ తన అభిప్రాయం స్పష్టంచేసారు. విపక్షాల ఐక్యత బిజెపిని ఏమీ చేయలేదన్నారు. విపక్షాలు అన్నీ ఏకమైనా వాటిమధ్య సిద్ధాంతపరమైన తేడాలున్నాయని, వాట ఐక్యత కూడా స్థిరంగా ఉండదని కిశోర్ అన్నారు. విపక్షాలైక్యత అంటే కేవలం ఆయా పార్టీలనాయకులు కలవడం మాత్రమేనని అన్నారు. విపక్షాలు బిజెపిని ఓడించాలంటే ముందుగా హిందూత్వ జాతీయ వాదం సంక్షేమాన్ని అర్థంచేసుకోవాల్సి ఉంటుందని ఇది త్రీలెవెల్ పిల్లర్ అన్నారు. వీటిలో కనీసం రెండింటిని విపక్షాలు అధిగమించకపోతే బిజెపిని అవి కనీసం సవాల్‌కూడా చేయలేవని అన్నారు. హిందూత్వ సిద్ధాంతంపై పోరాడాలంటే విపక్షాలు తమ సిద్ధాంతాలను ఏకంచేయాలని ఎవరి సిద్ధాంతం వారిది అనుకుంటే బిజెపిని ఓడించలేవని పికె అన్నారు. గాంధీవాది, అంబేద్కరైట్స్, సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఏదైనాసరే సిద్ధాంతం అనేది చాలా ముఖ్యమని అయిఏత ఈ సిద్ధాంతాలవల్లనే ప్రజల నమ్మకాన్ని సాధించడం అంత సులువు కాదన్నారు. తనది మహాత్మాగాంధీ భావ జాలమని బీహార్‌లో తాను చేపట్టిన జనసూరజ్ యాత్ర లక్ష్యం కూడా గాంధీ కాంగ్రెస్‌ను మళ్లీ తీసుకువచ్చేందుకు చేసే ప్రయత్నమేనన్నారు. విపక్షాలు ఏకం కావడం, నాయకులు కలవడం గురించే మీడియా మాట్లాడుతుంటుందని పీకే అన్నారు. ఎవరు ఎవరితో కలిసి లంచ్‌చేసారు. ఎవరు ఎవరిని టీకి పిలిచారనేది చూస్తుంటారని, తాను మాత్రం సిద్ధాంతాలపరంగా ఎలాంటి మార్పు ఉందనే కోణంలోనే చూస్తానన్నారు. సిద్ధాంతాలప్రకారం విపక్షాలన్నీ ఏకం కావడం వీలుకాని అంశమని, అందుకే విపక్షాలు బిజెపిని ఓడించే అవకాశమే లేదన్నారు.

# 80 వేలమంది పోలీసులు ఏం చేస్తున్నారు?

## అమృత్‌పాల్ తప్పించుకోవడంపై హైకోర్టు ఆగ్రహం

**చండీగఢ్, మార్చి 21:** ఖలిస్థాన్ సానుభూతిపరుడు,ఎవారిస్ పంజాబ్‌ధ్డె అధినేత అమృత్‌పాల్‌సింగ్..పంజాబ్ పోలీసుల కళ్లుగప్పి పారిపోవడంపై పంజాబ్,హర్యానా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై స్థాయీ నివేదికను తమకు సమర్పించాలని ఆదేశించింది. '80 వేలమంది పోలీసులున్నారు. వారంతా ఏం చేస్తున్నారు..? అమృత్‌పాల్‌సింగ్ ఎలా తప్పించుకున్నాడు.?' అని పంజాబ్ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఇది రాష్ట్ర పోలీసులు, నిఘా వైఫల్యమని పేర్కొంది. అమృత్‌పాల్‌ను పట్టుకునేందుకు పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టామని, అతని సహచరులు 120మందిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు కోర్టుకు వివరణ ఇచ్చారు. అమృత్‌పాల్ పంజాబ్ సరిహద్దులు దాటి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నవేళ హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు అమృత్‌పాల్‌సింగ్ ఆచూకీ కోసం పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌పై పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ తొలిసారి స్పందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, దేశ పురోగతే తన ప్రాధాన్యాలని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చ రిం చారు. దేశ వ్యతిరేక శక్తులను వదిలి పెట్టబో మన్నారు.ఈ ఆపరేషన్ విషయంలో మూడుకోట్లమంది పంజాబ్ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారు. వారందరికీ ధన్యవాదాలు. తాజా పరిణామాల మధ్య రాష్ట్రంలో అవాంఛనీయ ఘటనలు జరిగినట్లు ఒక్క నివేదిక కూడా రాలేదు. ప్రజలు శాంతి, అభివృద్ధిని కోరు కుంటున్నారనేందుకు ఇదే నిదర్శనం అని మాన్ మంగళవారం ఓ వీడియో సందేశం విడుదల చేశారు.



# సొసైటీ ఎన్నికల్లోను యుపిలో బిజెపి హవా!



**లక్నో, మార్చి 21:** ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక సహకార పరపతి సొసైటీలకు జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ హవా కొనసాగింది. సుమారు 80శాతం సొసైటీలలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లను బిజెపి కైవసం చేసుకుంది. రాష్ట్రంలో సొసైటీలపై 2020 సంవత్సరంవరకూ సమాజ్‌వాదిపార్టీకి మంచి పట్టు ఉండేది. మొత్తం 46,773 విభిన్న సహకార సొసైటీలకు ఎన్నికల ప్రక్రియ రానున్న కొన్ని నెలల్లో పూర్తికానుంది. ఛైర్మన్,వైస్‌ఛైర్మన్ పదవులకు ఆదివారం కీలక ఎన్నికలు జరిగాయి. మొత్తం 7148 సొసైటీలకు ఎన్నికలకు జరిగితే బిజెపి 6450 సొసైటీల్లో విజయం సాధించింది. సమాజ్‌వాదిపార్టీ 500 సొసైటీల్లో విజయం సాధిస్తే మిగిలిన సొసైటీల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. రాష్ట్రంలో ఎక్కువమంది రైతులు గ్రామీణ సొసైటీల్లో సభ్యత్వం పొంది ఉన్నారు. వీరికి ఎరువులు, విత్తనాలు, రుణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మరింత చేదోడు వాదోడుగా నిలుస్తున్నాయి. బిజెపి హవా సాగించిన కొన్ని జిల్లాల్లో నిరసనలు కూడా వ్యక్తం అయ్యాయి. జలౌన్, బరేలి జిల్లాల్లో ఎన్నికల నిర్వహణపై విమర్శలు వెల్లువెత్తాయి, మధ్యయుపిలో సమాజ్‌వాదిపార్టీకి పట్టుగా ఉన్న ప్రాంతాల్లోకూడా బిజెపి చొచ్చుకునిపోయింది. రెండు కీలకపదవుల్లో 80శాతం బిజెపి అబ్యర్థులే విజయం సాధించారు. కాన్పూర్ డివిజన్, ఎతావా, కన్నౌజ్, ఔరైయా, ఫరుక్కాబాద్ జిల్లాల్లో యాదవ్ ఓట్ల బ్యాంకు అధికంగా ఉన్నప్పటికీ అక్కడ బిజెపి హవాచాటింది. బదౌన్‌జిల్లాలో బిజెపి మద్దతున్న అభ్యర్థులు నూరుశాతం గెలిచారు. మొత్తం 132 సొసైటీల్లో వారిదే హవా కొనసాగింది. సహకారమంత్రి జెపిఎస్ రాథోర్ సొంత జిల్లా అయిన షాజహాన్‌పూర్‌లో పార్టీ మద్దతున్న అభ్యర్థులు మొత్తం 115 సొసైటీల్లో 111 గెలిచారు. జూన్‌మధ్యస్తం వరకూ కూడా ఈ సహకార ఎన్నికలు కొనసాగుతాయి. లక్నోలోని 81 ప్రాథమిక సహకార సొసైటీల్లో బజెపి 61సొసైటీల్లో గెలుపుసాధించడం విశేషం.

# ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన విదేశీ పార్టీ బిజెపి

## వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రత్యేక కథనం

**న్యూఢిల్లీ, మార్చి 21:** బిజెపి ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన విదేశీ రాజకీయ పార్టీ అని అమెరికా వాల్‌స్ట్రీట్‌జర్నల్ కథనం ప్రచురించింది. వాల్టర్ రస్సెల్‌మీడ్ రాసిన ఈ కథనంలో భారత్‌లో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ అత్యంత శక్తివంతమైన విదేశీ రాజకీయ పార్టీగా కొనసాగుతోందని ప్రస్తావించారు. 2014లో ఉన్న విజయాలతర్వాత 2019లో కూడా అదే విక్టరీని నమోదుచేసింది. 2024 ఎన్నికలకు ఇపుడు అదేస్థాయి విజయావకాశాలకోసం ఇప్పటినుంచే వ్యూహాలు అమలుచేస్తోందని రస్సెల్ తెలిపారు. అంతేకాకుండా ఆర్థికపరంగాశక్తివంతంగాను, జపాన్ తర్వాత ఇండోపసిఫిక్‌ప్రాంతంలో అంతేస్థాయి ప్రభావవంతమైన దేశంగా మారుతోందని వివరించారు. చైనాశక్తియుక్తులను కట్టడిచేయడంలో అమెరికా సహాయం లేకుండానే భారత్ నెట్టుకొస్తోందని, భవిష్యత్తు మొత్తంకూడా బిజెపిదే అవుతుందని రస్సెల్ తన కథనంలో ప్రస్తావించారు. ఎక్కువశాతం భారతీయులకు ఒంటబట్టని రాజకీయ వ్యూహంనుంచి ఆవిర్భవించిందని, హిందూత్వ నాగరికతతో ఆధునీకరణ దిశగా భారత్‌లో ముందుకు పోతోందన్నారు. ముస్లిం సాంప్రదాయాల ప్రకారమే బిజెపి కూడా పాశ్చాత్య సరళీకృత విధానాలను కొంతవరకూ వ్యతిరేకిస్తోంది. చైనా తరహాలోనే ఇపుడు భారత్ ప్రపంచంలో గ్లోబల్ సూపర్‌పవర్‌గా అవతరించే వ్యూహంతో ముందుకుపోతోందన్నారు. ఇజ్రాయిల్‌లో లీకుడ్‌పార్టీ తరహాలో బిజెపి మార్కెట్ సానుకూల ఆర్థికవిధానాలను అనుసరిస్తోందని, సామ్యవాద సిద్ధాంతాలను పక్కనపెట్టి సరళీకృత విధానాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అయితే కొంతమేర జనాభా ఆర్ఎస్ఎస్ ప్రభావం బిజెపిపై ఎక్కువ ఉందని, జాతీయ స్థాయిలో హిందూ జాతీయ సంస్థగా పనిచేస్తూ బిజెపి నాయకత్వానికి దగ్గరగా కొనసాగుతోందని, ఈ విధానం కొంత మేర జనాభాకు ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈశాన్యంలోని క్రిస్టియన్ ప్రభావవంతమైన రాష్ట్రాల్లోకూడా ఇటీవల బిజెపి తన సత్తాచూపించిందని ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి షియా ముస్లింల మద్దతును రాబట్టుకోగలిగిందని వాల్‌స్ట్రీట్ జర్నల్‌కథనంలో వివరించారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కుల వివక్షకు వ్యతిరేకంగాపనిచేసి కొంతమేర పార్టీని పటిష్టంచేసుకోగలిగారనిరచయిత అభిప్రాయం. ఇపుడున్న పరిస్థితులను బట్టిచూస్తే ఆర్ఎస్ఎస్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పౌరసమాజంగా మారుతోందని, గ్రామీణ, పట్టణ ప్రాంత అభివ1ద్ధిపథకాల్లోను, ఆధ్యాత్మిక మతపరమైన విద్యల్లోను, పౌరులను ఎక్కువ భాగస్వాములను చేసుకోగలుగుతోందని వేలాదిగా ఉన్న సంస్థ వలంటీర్లు జీవితంలోని అన్ని కోణాల్లోను ప్రజలను ప్రభావితంచేయగలుగుతున్నట్లు రచయిత ఉటంకించారు.



# పార్లమెంటు ఉభయసభల్లో వాయిదాల పర్వం

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఆదాని, రాహుల్‌గాంధీలపై కొనసాగుతున్న వివాదంతో పార్లమెంటు సమావేశాలు మళ్లీ వాయిదాపడ్డాయి. లండన్‌లో కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ భారత ప్రజాస్వామ్యంపై చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అధికార బిజెపి, ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై జెపిసి దర్యాప్తుజరిపించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇరుపక్షాల వాదనల మధ్య పార్లమెంటు ఉభయసభల సమావేశాలు రెండో విడత ఏమాత్రం సజావుగా సాగలేదనే చెప్పాలి. సమావేశాలు ప్రారంభంనుంచి ఇరుపక్షాలు వాదనలతో లేవడంతో పార్లమెంటు మధ్యాహ్నం రెండు గంటలవరకూ వాయిదాపడింది. బిజెపి సభ్యులు ఎగువసభలో మరింత నిరసన ప్రకటించడంతో సభా కార్యక్రమాలు పూర్తిగా స్తంభించిపోయాయి. లోక్‌సభ కూడా విపక్ష పార్టీలప్రతినిధులు చేపట్టిన నిరసనలతో దిగుబసభకూడా వాయిదాపడింది. ఆదానిగ్రూప్ షేర్ల అవకతవకలపై సమగ్ర దర్యాప్తుజరిపించాల్సిందేనని,మోడీ ఆదాని కుంభకోణంపై నోరువిప్పాలంటూ పట్టుబట్టాయి. మాకు జెపిసి కావాలి అంటూ విపక్షాల ఎంపిలు పట్టుబట్టారు. స్పీకర్ ఓంబిర్లా నిరసన తెలుపుతున్న ఎంపిలకు పదేపదే విజ్ఞప్తిచేస్తూ శాంతించాలని తమతమ స్థానాల్లోకి వెళ్లాలని సూచించారు. ప్రశ్నోత్తరాల సమయంలోనే వీటిని చేపడతామని, అప్పటికీ అవకాశం ఇవ్వనిపక్షంలో వెల్‌లోకి వచ్చినా సహేతుకంగా ఉంటుందని, ముందు సభా కార్యకలాపాలను సాగనీయాలని ఓంబిర్లాకోరారు.

## 1,540 ఆశా పోస్టుల భర్తీ

### మేడ్చల్‌లో అత్యధికంగా 974 పోస్టులకు అనుమతి

డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య శాఖను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధిలో పెద్ద సంఖ్యలో ఆశా పోస్లును భర్తీ చేయనున్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 1,540 ఆశా పోస్టుల భర్తీకి అనుమతిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ ఎస్‌ఏఎం రిజ్వీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, నేషనల్ హెల్త్ మిషన్ మిషన్ డైరక్టర్ నివేదిక ఆధారంగా జీహెచ్‌ఎంసీ పరిధిలో 1540 ఆశా పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లాలో 323, మేడ్చల్ జిల్లాలో 974, రంగారెడ్డి జిల్లాలో 243 ఆశా పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పోస్టుల భర్తీ ప్రక్రియను డిస్ట్రిక్ట్‌న సెలక్షన్ కమిటీ ద్వారా చేపట్టనున్నట్లు ఉత్తర్వులో స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆశా పోస్టుల భర్తీ ప్రక్రియను కొనసాగించనున్నారు.

# వేల కోట్ల ఎగవేతదారులను వదిలేసి..

# మహిళపై బిజెపి నేతల ప్రతాపం

- వాడిన సెల్‌ఫోన్లను ఎమ్మెల్సీ కవిత ఇడికి అప్పగించారు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్




మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 21:** ఎమ్మెల్సీ కవిత తాను ఏ ఫోన్లను ధ్వంసం చేయలేదని గతంలోనే చెప్పారని.. తాను వాడిన సెల్‌ఫోన్లను ఇడికి అప్పగించారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. కవిత ఫోన్లు ధ్వంసం చేశారని ఆరోపించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహా బిజెపి నేతలు ఇప్పుడు ఏం చెబుతారని ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పిన కిషన్‌రెడ్డి సహా ఆ పార్టీ నేతలంతా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. తాను ఏ తప్పుచేయలేదు కాబట్టి కవిత భయపడటం లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే బిఆర్‌ఎస్, కెసిఆర్‌ను ఎదుర్కోలేక తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. బిజెపి నేతలు ఒక మహిళపై వారి ప్రతాపం చూపిస్తున్నారని మండిపడ్డారు. వేల కోట్లు ఎగవేసిన నీరవ్ మోడీ, లలిత్ మోడీలను కేంద్రం ఎందుకు వదిలేసిందని ప్రశ్నించారు. నీరవ్ మోడీ, లలిత్ మోడీ, విజయ్ మాల్యా ఎక్కడు న్నారన్న ఆయన.. దేశ సంపదను దోచుకుని లండన్ పారి పోయిన వారిని ఎందుకు రప్పించట్లేదని నిలదీశారు. లక్షల కోట్లు కొల్లగట్టిన కేసులను వదిలేసి రూ.100 కోట్ల స్కామ్ అంటూ మహిళపై కేసులు పెడుతు న్నారని దుయ్య బట్టారు. ఒక మహిళ అని కూడా చూడకుండా గంటల కొద్దీ కూర్చోబెట్టి వేధిస్తున్నారని మంత్రి ఆరోపించారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే స్కామ్ అని ఎలా అంటారని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దేశంలో పరిష్కారం కాని ఎన్నో సమస్యలు ఉన్నాయని, అలాంటి వాటిపై దృష్టి సారించాలని హితవు పలికారు. బిజెపిని ప్రశ్నించిన వారిపైనే ఐదారు వేల కేసులు పెట్టారన్న శ్రీని వాస్‌గౌడ్... ఆ పార్టీలో చేరగానే వదిలేశారని తెలిపారు. కమలం పార్టీలో చేరగానే అవినీతి పరులు శుద్ధి అయ్యారా అని మంత్రి నిలదీశారు. బిఆర్‌ఎస్, కెసిఆర్‌ను ఎదుర్కోలేక తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని, అయినా భయపడేది లేదన్నారు.

## ఇ-కుబేర్ పెండింగ్ బిల్స్ వెంటనే చెల్లించాలి

### లేదా 24న ట్రెజరీ ఆఫీసుల ముందు హెల్త్ ఎంప్లాయీస్ ధర్నా

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్స్‌ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, పీఆర్‌సీ ఎరియర్స్ బిల్లులు, ప్రావిడెంట్ ఫండ్ లోన్లు, పార్ట్‌ఫైనల్స్, సరెండరల్ లీవులు, ఫిక్స్ టూర్ అలవెన్సులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఇ-కుబేర్‌లో నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం వలన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట సోర్సింగ్ ఉద్యోగులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాదనాయక్ తెలిపారు. ఇ- కుబేర్‌లో పెండింగ్ బిల్లులను ఈ నెల 23లోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదా 24న జిల్లా ట్రెజరీ కార్యాలయాల ముందు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ అధ్వర్యంలో ధర్నా చేస్తున్న నేపథ్యంలో వారితోపాటు తమ యూనియన్ 24న జరిగే ట్రెజరీ కార్యాలయాల ముందు ధర్నాలో పాల్గొనబోతున్నట్టు స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 23

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 21:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 23పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,287 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5122 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,85,87,681 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,986 మంది కోలుకోగా (99.49శాతం) మంగళవారం 52 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 190కు చేరింది. మంగళవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 10 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## కన్నతల్లికి సపర్యలు చేయలేక చంపి సంపులో పడేసిన కసాయి కొడుకు



శంకరమ్మ (ఫైల్)

**వనపర్తి ప్రతినిధి, మార్చి 21, ప్రభాతవార్త:** కన్న తల్లిని చంపి సంపులో పడేసిన ఘటన మండలంలోని అమడబాకుల గ్రామంలో జరిగింది. శంకరమ్మ(64) అనే వృద్ధురాలును తన కొడుకు రాములు, కోడలు శివమణి హత్యచేసి ఇంటి ముందు ఉన్న సంపులో పడేశారు. గ్రామస్తుల సమాచారం మేరకు.. శంకరమ్మ కొన్ని రోజులుగా నడవలేని స్థితిలో ఉండడంతో దీన్ని భరించలేని కుమారుడు రాములు సోమవారం రాత్రి హత్యచేసి సంపులో పడే శాడు. ఉదయం గ్రామస్తులు, చుట్టుపక్కల వారు శంకరమ్మ కనిపించక పోవడంతో ఇంటి ముందు ఉన్న సంపులో గమనించారు. సంపులో పడిన శంకరమ్మ మృతదేహాన్ని బయటికి తీసారు. శంకరమ్మను హత్య చేయడంతో ఆగ్రహానికి గురైన గ్రామస్తులు కొడుకు రాములు, కోడలును దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కూతురు బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు.

## కూతురి ప్రేమవివాహం నచ్చక తల్లి ఆత్మహత్య

**హైదరాబాద్ (మూసాపేట), మార్చి 21, ప్రభాతవార్త:** కుమార్తె ప్రేమ వివాహం చేసుకుందని తట్టుకోలేక ఓ తల్లి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గోనుగుంట శ్రీనివాసరావు భార్య నిర్మల, కొడుకు సాయితేజ, కూతురు నిహారికతో కలిసి జయానగర్ కాలనీ, కూకట్‌పల్లిలో 10 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. సోమవారం ఉదయం 8 గంటలకు ఎప్పటిలాగే శ్రీనివాసరావు ఆఫీస్‌కు వెళ్లాడు. సాయితేజ సాయంత్రం 6 గంటలకు తండ్రికి ఫోన్‌చేసి బెడ్‌రూం తెరవడం లేదని, తాళంవేసి ఉందని చెప్పాడు. ఇంట్లో మరో తాళంతో తలుపు తెరిచి చూడగా నిర్మల (45) చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతున్నదని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. నిహారిక తన కాలేజ్ మెట్ అయిన రాజ్‌కుమార్‌ని ప్రేమించి తమకు ఇష్టం లేకపోయిన వివాహం చేసుకుం దని, ఇంట్లో ఎవరూ లేని సమయంలో బెడ్‌రూమ్‌కు సెంట్రల్‌లాక్ చేసుకుని ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకుందని, ఈ విషయంలో తమకు ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

## పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన 8 మందిని తక్షణమే విడుదల చేయాలి

**హైదరాబాద్(సైఫాబాద్), మార్చి 21, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని దమ్మాయిగూడ బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న ఘనపురం చంద్రమౌళి, అతని కుమారుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరో ఆరుగురిని అరెస్టుచేసిన పోలీసులు వారిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. పోలీసులు అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని, ఉపాను రద్దు చేయాలని సంఘం కోరింది. మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పి.ఎం.రాజు తదితరులు మాట్లాడుతూ ఈ నెల 19, 20 తేదీల్లో పోలీసులు ప్రజల ఇళ్లమీదపడి అరెస్టుల పరంపర కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండించారు. దీంతో కుటుంబసభ్యులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20వ తేదీ ఉదయం 11 గంటలకు చంద్రమౌళి ఇంటికి మఫ్టీలో ఇద్దరూ పోలీసులు, మరో ఇద్దరూ పోలీస్ డ్రస్‌లో ఇంట్లో చొరబడ్డారని ఆరోపించారు. అతన్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళుతుండగా మార్గమధ్యంలో అతని కుమారుడు ఘనపురం పృధ్వీరాజ్‌ను కూడా పోలీసులు అరెస్టుచేసి తీసుకువెళ్లారని వారు ఆరోపించారు. వారికి మావోయిస్టులతో ఎలాంటి సంబంధం లేదని అయినప్పటికీ పోలీసులు బలవంతంగా అరెస్టుచేసి తీసుకువెళ్లారని చెప్పారు. వారికి మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని పోలీసులు రుజువు చేయగలిగితే వెంటనే రుజువు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారిని కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలి

**ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తెలంగాణ రైతు సంఘం లేఖ**

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అకాల వర్షం, వడగండ్లతో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు మంగళవారం లేఖ రాసినట్టు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, నాయకులు అరిబండిప్రసాదరావు, మూడ్ శోభన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షం, వడగండ్ల వానతో 5 లక్షల ఎకరాల్లో రూ. 1250 కోట్ల పంటనష్టపోయిందని ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసిందని తెలిపారు. కానీ వాస్తవానికి పంటనష్టం ఇంతకన్నా రెట్టింపుగా ఉంటుందని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20వేల పరిహారం ఇవ్వాలని లేఖలో కోరారు. ఈ నెల 16 నుంచి 20 వరకు కురిసిన వర్షాల మూలంగా 25 జిల్లాల్లో దాదాపు 7 లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగిందని వారు పేర్కొన్నారు. వరి, మొక్కజొన్న, పుసుపు, మిరప, జొన్న, నువ్వులు, పొద్దుతిరుగుడు, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయని లేఖలో గుర్తు చేశారు. పుచ్చ, కర్బూజా, మామిడి పంట తోటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. పిడుగులు పడటంతో ఎద్దులు, గొర్రెలు, మేకలు చనిపోయాయని .. అలాగే పిడుడుపాటుతో కొత్తగూడెం మండలంలో ధరంసోత్ శంకర్ మరణించాడని సీఎంకు రాసిన లేఖలో తెలంగాణ రైతు సంఘం నేతలు గుర్తు చేశారు. రాష్ట్రంలో పంటనష్టం రూ. 2000 కోట్లుగా ఉంటుందని సంఘం నేతలు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. వాస్తవ గణాంకాలను సేకరించి పంటనష్టం జరిగిన రైతులకు పరిహారం అందించాలని సీఎంకు రాసిన లేఖలో తెలంగాణ రైతు సంఘం నేతలు కోరారు.

# పేపర్ లీకేజీపై సిఎం కెసిఆర్ స్పందించాలి

### ప్రగతిభవన్ ముట్టడికి ఎబివిపి యత్నం.. అడ్డుకున్న పోలీసులు



**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ ఘటనపై సిఎం కెసిఆర్ స్పందించాలని ఏబివిపి మంగళవారం ప్రగతిభవన్ ముట్టడికి ఎబివిపి కార్యకర్తలు యత్నించింది. దీంతో పదులసంఖ్యలో ప్రగతిభవన్‌కు చేరుకున్న ఎబివిపి కార్యకర్తకర్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కార్యకర్తలు పోలీసులమధ్య తీవ్రమైన వాగ్వాదం జరిగింది. ఈనేపథ్యంలో పలువురు ఎబివిపి కార్యకర్తలను అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈసందర్భంగా ఎబివిపి నేతలు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై సిఎం కెసిఆర్ స్పందించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం అడుతుందని టిఎస్‌పిఎస్సీ చైర్మన్, కార్యదర్శులను వెంటనే బర్తరఫ్ చేసి సిఎం కెసిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లీకేజీఘటపై సిట్టింగ్ జడ్జితో విచారణ, సిబిఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు.

# ప్రజల ఆరోగ్య ప్రమాణాల్లో గణనీయ మెరుగుదల

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల ఆరోగ్య ప్రమాణాల్లో గణనీయమైన మెరుగుదల సాధించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. సిఎం కెసిఆర్ వైద్య రంగంలో చేపట్టిన విప్లవాత్మకమైన పథకాల వల్లే ఇది సాధ్యమైందన్నారు. మంగళవారం బిఆర్‌కెఆర్ భవన్‌లో వైద్య, ఆరోగ్య శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతమహంతి, ఆరోగ్యశాఖ డైరక్టర్ శ్రీనివాస్, ఓఎస్‌డి గంగాధర్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు, కెసిఆర్ కిట్, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్, మహిళా జర్నలిస్టులకు కాంప్రహెన్సీవ్ హెల్త్ చెకప్‌లతో నఎన్నో విప్లవాత్మక పథకాలతో రాష్ట్ర ప్రజల ఆరోగ్య, జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 13,28,808 మందికి కెసిఆర్ కిట్‌లను అందజేశామన్నారు. దీని ద్వారా 29.10లక్షల మంది లబ్ది పొందారని తెలిపారు.



ఈ కెసిఆర్ కిట్‌లను ప్రారంభించినప్పటికీ రాష్ట్రంలో సంస్థాగత ప్రసవాలు అధికం అయ్యాయని అన్నారు. ప్రస్తుతం 95 శాతం ప్రసవాలు సంస్థాగతంగా జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు 30 శాతం నుంచి 61 శాతానికి పెరిగాయన్నారు. ప్రాథమిక వైద్య కేంద్రాల్లో ప్రసవాలను జరిపితే ప్రోత్సాహక పురస్కారాలను కూడా సిబ్బందికి అందిస్తున్నామన్నార.

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేసేందుకు రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన కెసిఆర్ న్యూట్రిషన్ కిటల్ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని, ఈ కిట్‌ల వల్ల మాతా శిశుమరణాల సంఖ్య తగ్గిందని అన్నారు. మరికొద్ది రోజుల్లో ఈ కెసిఆర్ న్యూట్రిషన్ ఫుడ్ కిట్‌లను అన్ని జిల్లాల్లో ప్రారంభించనున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ మహిలా దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 5214 మంది మహిళలకు ఎనిమిది రకాల వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

ప్రతి మంగళవారం ప్రత్యేకంగా నిర్వహించే ఈ ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని రాష్ట్రంలోని మహిళలను సిఎస్ శాంతికుమారి సూచించారు.

రాష్ట్రంలోని హైదరాబాద్‌తో పాటు 22 జిల్లాల్లో ప్రారంభించిన తెలం గాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా ఇప్పటి వరకు 49 లక్షల మందికి 8.90కోట్ల మంది పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. దాదాపు రెండు కోట్ల మంది ప్రజలకు తక్షణ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రవేశపెట్టిన 352 బస్తీ దవాఖానాలు ద్వారా ఇప్పటి వరకు కోటి 14 లక్షల మందికి ఓపి ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి కెటిఆర్ ఇచ్చిన హామి మేరకు రాష్ట్రంలోని మహిళా జర్నలిస్టులకు మాస్టర్ హెల్త్ చెకప్‌లను నిర్వహించనున్నట్లు సిఎస్ తెలిపారు.

## చిన్నారులు రేబిస్ వ్యాధితో చనిపోవడం బాధాకరం

### ప్రముఖ సినీనటుడు శరత్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ఎక్కువమంది చిన్నారులు రేబిస్ వ్యాధికారణంగా చనిపోవడం బాధాకరమని ప్రముఖ సినీనటుడు శరత్‌కుమార్ అన్నారు. దేశంలో 17శాతం మంది ఈవ్యాధి వల్లనే మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెంపుడు కుక్కలకు, వీధి కుక్కలకు తప్పనిసరిగా వాక్సిన్ వేయించాలని సూచించారు. ఈమేరకు మంగళవారం బేగంపేట్ ప్లాజా హోటల్‌లో హెర్మియోన్ డంకన్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ వైద్యులు శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించినున్న సెవెన్ ఓక్స్ పెట్ వైద్యశాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కల సంరక్షణకు ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా వాటి పోషణ, సంరక్షణ సంబంధించి ఉచిత సేవలు అందించడం హర్షణీయమన్నారు. డా.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 24న నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజాలో శునకాలకు ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## యూట్యూబ్ ఛానళ్లపై చర్యలు తీసుకోండి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన నటి హేమ

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** టాలీవుడ్ నటి హేమ యూట్యూబ్ ఛానళ్లపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భర్తతో ఉన్న ఫొటోలకు..ఫేక్ తంబ్ నైల్స్ పెట్టి.. అసత్యప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో స్పష్టం చేశారు. మంగళవారం ఈ మేరకు పోలీసులను స్వయంగా కలిసి ఫిర్యాదు చేశారు. సెలెబ్రిటీలను టార్గెట్ చేస్తూ అసత్య ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానెల్స్, వెబ్‌సైట్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పాటు ఈ మధ్య కొంతమంది సెలబ్రిటీలు చనిపోయారని యూట్యూబ్ ఛానళ్ల దుష్ప్రచారం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో తరచుగా తనపై, తన కుటుంబంపై తప్పుడు వార్తలు రాస్తున్నారని, కావాలనే తనను టార్గెట్ చేస్తున్నారంటూ నటి హేమ మండిపడ్డారు. కొన్ని యూట్యూబ్ ఛానెల్స్, వెబ్‌సైట్లు ఇష్టమొచ్చినట్లు రాస్తూ..మానసిక వేదనకు గురిచేస్తున్నారని..అలాటి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. గతంలోనూ తనపై తప్పుడు కథనాలు రాశారని, ఏమీ లేకుండా వార్తలు రాసేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఆత్మహత్య

**హైదరాబాద్ (మలక్‌పేట), మార్చి 21, ప్రభాతవార్త:** భర్త వేధింపులు తట్టుకోలేక భార్య సూసైడ్ నోట్ వ్రాసి అత్మహత్యాసుకున్న సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్, తిరుమలగిరి, ఎస్‌బీహెచ్ కాలనీ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ ప్రైవేట్ ఉద్యోగి. భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కుమార్తె పవిత్ర(27) తిరుమలగిరిలో కానిస్టేబుల్‌గా ని చేస్తున్న అవినాష్ జూన్ 6 2016లో ప్రేమ వివాహం చేసుకున్నారు. మలక్‌పేటలోని బి-బ్లాక్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి ఆడబిడ్డ (అవిక్షిత-5) పుట్టింది. కూతురు ప్రేమ పెళ్లి చేసుకున్నప్పటికి తల్లిదండ్రులు కూతురుకు కావాల్సినవన్ని కొనిచ్చారు. బిడ్డ పుట్టినప్పటి నుండి అదినాష్ ప్రవర్తనలో మార్పువచ్చింది. అప్పటినుండి తాగుడుకు బానిసై అదనపు కట న్నం కోసం భార్యను వేధింపులకు గురి చేస్తున్నాడు, తాగొచ్చి పవిత్రను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. ఈ విషయమై మహిళా పోలీసుల వద్ద అతనికి కౌన్సిలింగ్ ఇప్పించినా భార్యభర్తల మధ్య గొడవలు నడుస్తున్నాయి. ప్రవర్తన మార్చుకుంటానని, భార్యను మంచిగా చూసుకుంటానని, తాగుడు మానేస్తానని రెండు నెలల క్రీతం అతని మామ శ్రీనివాస్‌కు చెప్పాడు. కారు కోసం రూ.2 లక్షలు డౌన్ పేమెంట్ ఇచ్చాడు. ఇది ఇలా ఉండగా... సోమవారం ఉదయం అవినాష్ డ్యూటీకి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు. సాయంత్రం 4.20 గంటలకు అత్త రేణుకకు ఫోన్‌చేసి అరగంట నంచి తనతో పవిత్ర గొడవ పడుతుందని చెప్పాడు. సాయంత్రం 5.20 మామకు ఫోన్ చేసి పవిత్ర చీరతో ఉరేసుకుని చనిపోయిందని చెప్పాడు. అల్లుడు అవినాష్ అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేయడంతోనే తన కూతురు చనిపోయిందని మృతురాలు తండ్రి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు అవినాష్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత ముఖ్యమంత్రిదే

### నిరుద్యోగులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి

తెలంగాణ విద్యార్థి జనసమితి రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీకి సిఎం కెసిఆర్ బాధ్యత వహించాలని ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం ఇద్దరు వ్యక్తుల సమస్య కాదని పాలకులకు సంబంధం ఉందని పలువురు వక్తలు ఆరోపించారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో టిజెఎస్ విద్యార్థి యువజన విభాగాల ఆధ్వర్యంలో "ఒటిఎస్‌పిఎస్సీ పేపర్ల లీకేజీ ప్రభుత్వం వైఫల్యం -నిరుద్యోగుల గోస"అనేఅంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి టిజెస్ అధ్యక్షులు కోదండరాం, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్‌ప్రవీణ్‌కుమార్, మాజీ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి, విద్యావేత్త ప్రొఫెసర్ హరగోపాల్, కాంగ్రెస్ నేత మల్లురవి, సామాజిక వేత్త పిఎల్ విశ్వేశ్వర్‌రావుతోపాటు వివిధ పార్టీలు, సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రొఫెసట్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 30లక్షల మంది నిరుద్యోగులతో చెలగాటం అడుతుందని ప్రశ్నాపత్రం లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. ప్రభుత్వ ఆరాచాకాలపై అన్నిపార్టీలు, సంఘాలను ఏకం చేసి ఐక్యంగా ఉద్యమిస్తామన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తెలంగాణలో పోరాట స్పూర్తి పోయిందని ఏం చేసినా నడస్తుంది అనుకుంటున్నాడని పేపర్ లీక్‌కు ఎవరు బాధ్యులో కెసిఆర్ చెప్పాలన్నారు. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పేపర్ లీకేజీ విషయం పెద్దదైతే ప్రభుత్వం అధి చిన్నవ్యవహారంగా చూపే ప్రయత్నం చేస్తుందన్నారు. పేపర్ లీకులకు సంబంధించిన మూలాలు సిఎం కార్యాలయంలోనే ఉన్నాయని ఆరోపించారు. అఅలగే లిక్కర్ కేసు విషయంలో కవిత దగ్గరికి అడిషినల్ అడ్వకేట్ జనరల్ ఎలా పోతారని ఆర్‌ఎస్‌పి ప్రశ్నించారు. మాజీ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి మాట్లాడుతూ టిఎస్‌పిఎస్సీ చైర్మన్‌గా రాజకీయాలకు సంబంధం లేని మాజీ ఐఏఎస్‌నుగానీ, రిటైర్డ్ జడ్జినిగానీ నియమించి.. సీనియర్ ప్రొఫెసర్లను సభ్యులుగా నియమించాలన్నారు. అలాం టప్పుడే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నమ్మకం కలుగుతుందని లేని పక్షంలో ప్రభుత్వంపై అను మానించాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ నేత మల్లురవి మాట్లా డుతూ నోటిఫికేషన్ల పేరుతో ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని ఇద్దరు వ్యక్తులమీద నెట్టేసి ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. సమావేశంలో విద్యావంతుల వేదిక అధ్యక్షులు అంబటి నాగన్న, టిజెఎస్ నాయకులు భైరి రమేష్, కిరణ్‌రెడ్డి, భూపతి, న్యూడెమక్రసీ నాయకులు గోవర్ధన్, ఝాన్సీ,



## డ్రైవింగ్ చేస్తున్న డిసిఎం డ్రైవర్‌కు ఫిట్స్

16మంది ప్రాణాలు కాపాడిన బంజారాహిల్స్ ఎస్ఐ

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:** డిసిఎం నడుపుతున్న హోంగార్డుకు ఆకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో.. ఆ వాహనం డివైడర్‌పైకి దూసుకెళ్లింది. దీంతో డిసిఎంలో ఉన్న ఎస్ఐ చాక చక్యంగా వ్యవహరించి 16 మంది ప్రాణాలను కాపాడారు. ఈ ఘటన హైదరాబాద్ నగరంలోని ఖైరతాబాద్ సమీపంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. ఎబివిపి కార్యకర్తలు ప్రగతిభవన్ ముట్టడికి బయల్దేరడంతో.. వారిని పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని వ్యాన్ ఎక్కించారు. ఖైరతాబాద్ మీదుగా బంజారా హిల్స్ పిఎస్‌కు తరలిస్తుండగా డిసిఎం నడుపుతున్న హోంగార్డు రమేష్‌కు ఫిట్స్ వచ్చింది. దీంతో వాహనం డివైడర్ ఎక్కింది. ఇదే వాహనంలో ఉన్న బంజారాహిల్స్ ఎస్ఐ కరుణా సాగర్ అప్రమత్తమై కిందకు దూకి.. వాహనాన్ని కంట్రోల్ చేశారు. దీంతో 16 మంది ఎబివిపి కార్యకర్తలు సురక్షితంగా బయపడ్డారు. ఈ ప్రమాదంలో ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, కానిస్టేబుల్ సాయికుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మిగతా పోలీసులు అప్రమత్తమై ఎస్.ఐ, కానిస్టేబుల్‌తోపాటు హోంగార్డు రమేష్‌ను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

## ధర్మపురి సిద్ధాంతికి అరుదైన అవకాశం..

బొల్లారం రాష్ట్రపతి నిలయంలో పంచాంగ పఠనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి21:** భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆహ్వానం మేరకు ధర్మపురి పండితుడికి అపురూప అవకాశం దక్కింది. ఉగాది పర్వదినం సందర్భంగా ధర్మపురికి చెందిన ప్రముఖ జ్యోతిష్యవాస్తు, బ్రహ్మశ్రీ పాలెపు రాజేశ్వరశర్మ సిద్ధాంతి శోభకృత్ నామ సంవత్సర నూతన పంచాంగాన్ని బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పఠనం చేయనున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సమక్షంలో పంచాంగ శ్రవణం జరుగనుంది. ఈ పంచాంగ శ్రవణాన్ని రాష్ట్రపతి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించనున్నారు. అనంతరం రాష్ట్రపతికి,ప్రత్యక్షంగా పాల్గొనే గవర్నర్‌కు వేద ఆశీర్వచనం అందించనున్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.5 వేల కోట్లు విడుదల చేయండి

సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయంబర్స్‌మెంట్‌కు సంబంధించి రూ.5000కోట్ల రూపాయల నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఎమ్మెల్యే జగ్గారెడ్డి సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్సార్ సిఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకుని వచ్చారన్నారు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఓసిలలో ఉన్న విద్యార్థులు పెద్ద చదువులు చదువుతున్నారన్నారు. ప్రతి పిల్లవాడు చదువుకోవాలని తీసుకుని వచ్చిన పథకం అన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు సమయానికి విడుదల చేయకపోవడం వల్ల అటు కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ పథకాన్ని కొనసాగించడం సంతోషమే కానీ, నిధులను విడుదల చేయాలన్నారు. కొన్ని యాజమాన్యాలు అయితే కాలేజీలను మూసివేసాయన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులు, కళాశాల యాజామాన్యాలను ఆదుకోవాలన్నారు.

## ఇంటర్ సెకండియర్ పరీక్షల్లో 3 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

పరీక్షలకు 96.5 శాతం మంది విద్యార్థులు హాజరు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలతోపాటు, సెకండియర్ పరీక్షల్లోనూ మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే మొదటి సంవత్సరం పరీక్షల కంటే... ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల్లో ఎక్కువ మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదవుతున్నాయి. మంగళవారం జరిగిన సెకండియర్ గణితం పేపర్-2ఏ, బోటనీ పేపర్-2, పొలిటికల్ సైన్స్ పేపర్-2పరీక్షలు జరిగాయి. వాటిలో రాష్ట్ర వ్యాప్తంగా 3 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. నల్గొండ జిల్లాలో 2, వనపర్తి జిల్లాలో ఒకటి కేసు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం జరిగిన సెకండియర్ పరీక్షలకు 96.5 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు బోర్డు అధికారులు తెలిపారు.

## తీన్మార్ మల్లన్న అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 21:** తీన్మార్ మల్లన్నను పోలీసులు మరోసారి అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో 20 మంది పోలీసులు ఫిర్జాదిగూడలోని మల్లన్న క్యూ న్యూస్ ఆఫీస్‌లో సోదాలు చేశారు. మల్లన్న ఆఫీస్‌లో పనిచేస్తున్న సిబ్బందిని బయటకు పంపించారు. ప్రస్తుతం క్యూ న్యూస్ ఆఫీస్‌లోకి ఎవరినీ అనుమతించలేదు. తీన్మార్ మల్లన్నతో పాటు తెలంగాణ విఠల్ కూడా అరెస్ట్ అయ్యారు. కాగా వీరిద్దరని అరెస్ట్ చేయడాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తప్పుపట్టారు. పోలీస్ అధికారులతో మాట్లాడారు. వారిని వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## ఐసిసిపై క్షిపణులతో దాడి చేయగలం: రష్యా

**మాస్కో, మార్చి 21 :** అంతర్జాతీయ నేర విచారణ న్యాయస్థానం(ఐసిసి) భవనంపై క్షిపణులతో దాడి చేయగలమని రష్యా హెచ్చరించింది. తమ దేశాధ్యక్షుడు పుతిన్‌కు ఐసిసి అరెస్ట్ వారెంట్ జారీ చేసిన నేపథ్యంలో రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ దిమిత్రి మెద్వదేవ్ ఈ హెచ్చరికలు జారీ చేశారు. 'ప్రతి ఒక్కరూ దేవునికీ, క్షిపణులకు జవాబుదారీగా ఉంటారు. ఉత్తర సముద్రంలోని రష్యా నౌక నుంచి హేగ్‌లోని భవనంపైకి హైపర్‌సోనిక్ క్షిపణి దాడి ఊహించడం సాధ్యమ్షే అంటూ హెచ్చరించారు.

## ఇసుక నుంచి మద్యం మాఫియా వరకు

# వేల కోట్లు దోచుకున్నారు!

### పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్



**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇసుక నుంచి మద్యం మాఫియా వరకు వేల కోట్ల రూపాయలను బిఆర్ఎస్ నేతలు దోచుకున్నారని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ ఆరోపించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధులు కల్వసుజాత, జహీర్ లలానీలతో కలిసి మాట్లాడారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల పోరాటాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రాజకీయంగా నష్టపోతామని తెలిసినా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. బతుకమ్మ పేరుతో బతక నేర్పిన కల్వకుంట్ల కుటుంబం వేల కోట్లు గడిచిందన్నారు. ప్లైట్ టికెట్ కొనలేని కల్వకుంట్ల కుటుంబం నేడు ప్లైట్‌లోచక్కరు కొడుతున్నారన్నారు. టానిక్ పేరుతో చెట్ల సంతోష్ మద్యం తాగిస్తున్నారన్నారు. ఆంధ్రా ప్రాంతం వాళ్లతో ప్రారంభం అయిన కవిత మద్యం వ్యాపారం నేడు ఢిల్లీకి విస్తరించిందన్నారు. బిఆర్‌స్ పరిపాలనను పక్కకు తోసి కవిత రక్షణ సమితిగా మారిందన్నారు. కవితకు రక్షణగా ఢిల్లీలో మంత్రులు వలయంగా మారారన్నారు. గవర్నర్‌పై పాడి కౌశిక్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే మహిళాగా అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. తెలంగాణ మద్యం సరఫరాపై కూడా ఈడి, సిబిఐ విచారణ జరగాలన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే అన్నారు. ఆదానీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి లిక్కర్ స్కాం తెరమీదకు తీసుకుని వచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్న కల్వకుంట్ల కుంబాన్ని రాజకీయంగా బొంద పెట్టాలన్నారు.

# కోర్టులోనే చంపేస్తారేమో..

### విచారణకు వర్చువల్‌గా అనుమతివ్వాలి

### పాక్ చీఫ్‌జస్టిస్‌కు మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ లేఖ



**లాహోర్, మార్చి 21:** తనను కోర్టులోనే చంపేసే అవకాశమున్నదని, అందువల్ల వర్చువల్‌గా విచారణకు హాజరయ్యేందుకు అనుమతించాలని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ కోరారు. ఈమేరకు పాక్ ప్రధాన న్యాయమూర్తి ఉమర్ అట్టా బాందియల్‌కు ఇమ్రాన్‌ఖాన్ లేఖ రాశారు. 'తోషాఖానా అవినీతి కేసులో విచారణకు హాజరయ్యేందుకు గత శనివారం నేను ఇస్లామాబాద్‌లోని ఫెడరల్ జ్యుడిషియల్ కాంప్లెక్స్ కోర్టుకు వెళ్లాను. అక్కడ నన్ను చంపేందుకు విఫలయత్నం జరిగింది. దాదాపు 20మంది గుర్తుతెలియని వ్యక్తులు కోర్టు ప్రాంగణంలో నన్ను చంపేందుకు వేచి ఉన్నారు. సాధారణ దుస్తుల్లో ప్లాస్టిక్ సంకెళ్లు పట్టుకొని కనిపించారు. వారంతా నన్ను పట్టుకొని చంపాలని భావించారు. అయితే, అదృష్టవశాత్తూ అది జరగలేదు. అత్యంత భద్రత ఉండే జ్యుడిషియల్ కాంప్లెక్స్‌లోకి ఆ గుర్తుతెలియని వ్యక్తులు ఎలా వచ్చారో దర్యాప్తు జరిపించాలి. ఇలాంటి వాటిని నేను బయటపెడుతుంటే..నన్ను చంపేందుకు వారికి ఎక్కువ సమయం పట్టదు. కోర్టుకు వస్తే అక్కడే హత్య చేస్తారేమో..అందువల్ల విచారణలకు వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతివ్వాలని కోరుతున్నా' అని ఇమ్రాన్‌ఖాన్ తన లేఖలో పేర్కొన్నారు. అందుకు సంబంధించిన వీడియోను కూడా ఇమ్రాన్‌ఖాన్ పోస్ట్ చేశారు. అంతేగాక, తనపై నమోదైన కేసులన్నిటినీ కలిపి ఒకేసారి విచారించాలని ఆయన చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో అభ్యర్థించారు. ఉగ్రవాదం, హత్యలు, దోపిడిలాంటి అభియోగాలతో దాదాపు 100 కేసుల్లో ఇమ్రాన్‌ఖాన్ నిందితుడిగా ఉన్నారు. ఈ క్రమంలోనే ఖాన్‌ను అరెస్ట్ చేసేందుకు కొన్ని రోజులుగా పోలీసులు ప్రయత్నిస్తుండగా, ఆయన అభిమానులు ఆందోళనలకు దిగుతున్నారు. దాంతో, హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి.

# మలావి ఫ్రెడ్డీ తుపాను బీభత్సం

### ఐదులక్షల మందిపై ప్రభావం

### 522 మందికి పెరిగిన మృతులు

బ్లాంటైర్, మార్చి 21: ఫ్రెడ్డీ తుఫాను బీభత్సం మలావిలోని సుమారు ఐదులక్షలమందిపై ప్రభావం చూపించిందని ఐక్యరాజ్యసమితిప్రకటించింది. అత్యంత ప్రాణాంతకంగా మారిన ఈ తుపానులో మృతుల సంఖ్య 522కి పెరిగింది. ఆరునెలలకు సరిపే దంతగా వర్షం కురిసిందని, ఆరురోజుల్లోనే ఈభారీ కుంభవృష్టి సంభవించిందని వాతావరణశాఖ ప్రతినిధులు వెల్లడించారు. దక్షిణ మలావిలో ఈ ప్రకృతి భీభత్సంతో అనేకమంది నిరాశ్రయులు కాగా మౌలికవసరులు పూర్తిగా దెబ్బతిన్నాయి. వ్యవసాయ రంగం విధ్వంసానికి గురయిందని యుఎన్ ప్రకటించింది. ఐదులక్షలమంది నివాసితులు ఈ తుపానుకు నిరాశ్రయులయ్యారని మరో 1,83,100 మంది ఇప్పటికీ ఆశ్రయం కోసం వెంపర్లాడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలం ముగుస్తున్నదశలో దక్షిణ మలావిని ఈ ఫ్రెడ్డీ తుపాను భీభత్సం సృష్టించిందని మలావి నేతలు పేర్కొంటున్నారు. ఐక్యరాజ్యసమితి మానవతాసాయం విభాగం ప్రతినిధులు ఆప్రాంతాల్లోపర్యటించారు. ప్రాథమిక అంచనాలప్రకారం 1.30 లక్షలమందికి సాయం అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అంచనాలప్రకారమే చక్వేరా ప్రాంతంలో 1.83 లక్షలమంది నిరాశ్రయులయినట్లు తేలింది. వీరందరికీ సమితి మానవతా సాయం అందించాల్సిన అవసర ఎంతో ఉంది. సుమారు 300కిపైగా అత్యవసర ఆవాసాలను ఏర్పాటుచేసారు. ఆర్మీ, పోలీస్ విభాగాలు గల్లంతయిన వారి మృతదేహాలను వెలికి తీస్తున్నాయి. ఈ తుపానుతో మలావిలో కలరా కూడా ప్రభలుతోంది. ఫ్రెడ్డీ తుపాను మలావిలోని 2.80 లక్షలమంది చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావంచూపిస్తున్నట్లు యునిసెఫ్‌ప్రతినిధి వెల్లడించారు.

# 92వ యేట ఐదోపెళ్లికి మీడియా మొఘల్ రెడీ



**న్యూయార్క్, మార్చి 21:** బిలియనీర్ మీడియామొఘల్ రూపర్ట్ మర్డోక్ తన 92వ ఏట మళ్లీ పెళ్లికి సిద్ధం అవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా మీడియాను విస్తరించిన మర్డోక్ వరుసగా ఐదోసారి 92వ యేట వివాహంచేసుకుంటున్నట్లుప్రకటించారు. ఇదే తన చివరిసారి వివాహమని భావిస్తున్నట్లు తెలిపారు. ఆన్ లెస్లీ స్మిత్ అనే 66 ఏళ్ల మహిలతో ప్రేమలోపడినట్లు ప్రకటించారు. ఆమెభర్త ఇటీవలే చనిపోయాడు. చెస్టర్‌స్మిత్ దేశంలో పాపులర్ సింగర్, రేడియో, టివ ఇఎగ్జిక్యూటివ్‌గా పనిచేసినట్లు మర్డోక్ వివరించారు. వేసవిలోనే వీరిద్దరూ పెళ్లిచేసుకోవాలని జీవితంలోని రెండో అర్థభాగంలో తామిద్దరం సంతోషంగా గడపాలని నిర్ణయించుకన్నట్లు మర్డోక్ అన్నారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లోజన్మించిన మర్డోక్ మీడియా సామ్రాజ్యం 17 బిలియన్ డాలర్లకు విస్తరించింది. పెళ్లికి శుభసూచకంగా వజ్రపుటుంగరాన్ని ఆన్‌లెస్లీస్మిత్‌కు బహూకరించనున్నట్లు తెలిపారు. మర్డోక్‌కు ఆరుగురు పిల్లలున్నారు. మొదటి మూడు పెళ్లిళ్లనుంచే ఈ పిల్లలు కలిగారు. మొదటిభార్యకు ప్రూడెన్స్ మెక్‌లియోడ్, పాట్రిసియా బూకర్‌పుడితే ఎలీసాబెత్‌కు లచ్లన్, జేమ్స్ రెండోభార్య అన్నా మాన్‌కు కలిగారు. మరో ఇద్దరు కుమార్తెలు కూడా ఉన్నారు. గ్రేస్, చోలే అని వీరికి పేర్లు పెట్టారు. మూడోభార్య వెండి డెంగ్‌కాగా నాలుగోభార్య మాజీ సూపర్‌మోడల్ జెర్రీ హాల్. కాగా ఆమెతో గత ఏడాదే ఆయన వేరుపడి ఇపుడు ఐదో పెళ్లికి సిద్ధం అవుతున్నారు.



## ఫైనల్స్‌బెర్త్ ఖరారు చేసుకున్న ఢిల్లీ కేపిటల్స్


### ఐదు వికెట్ల తేడాతో యుపి వారియర్స్ ఓటమి

### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా అలైస్ క్యాప్సీ

**ముంబయి, మార్చి 21 :** మహిళాప్రీమియర్‌లీగ్‌లో బ్రబౌర్న్ స్టేడియంలోజరిగిన 20వ మ్యాచ్‌లో యూపివారియర్స్‌పై ఢిల్లీ కేపిటల్స్ ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. నిర్ణీత లక్ష్యాన్ని 17.5 ఓవర్లలోనే ఛేదించి ఫైనల్స్‌కు బెర్త్ ఖరారుచేసుకుంది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన యూపి వారియర్స్ ఆరు వికెట్ల నష్టానికి 138 పరుగులుచేయగా లక్ష్యాన్ని ఐదు వికెట్లు కోల్పోయి ఇంకా బంతులు మిగిలి ఉండగానే ఢిల్లీకేపిటల్స్ గెలిచింది. ఈమ్యాచ్‌తో ఈసీజన్‌లో లీగ్‌దశ మ్యాచ్‌లు ముగిసాయి. అన్ని జట్లూ ఎనిమిదేసి మ్యాచ్‌లు ఆడగా ఢిల్లీకేపిటల్స్ ఆరింట్లోగెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంగా నిలిచి నేరుగా ఫైనల్‌కి అర్హత సాధించింది. ముంబయి కూడా ఆరు మ్యాచ్‌ల్లో గెలిచినా నెట్‌రన్‌రేట్‌లో తేడాకారణంగా రెండోస్థానంలో ఉంది. అలాగే నాలుగు విజయాలతో యూపివారియర్స్ మూడోస్థానంలో నిలిచింది. రెండుమూడుస్థానాల్లో నిలిచినజట్లు శుక్రవారం ఎలిమినేటర్‌లో ఆడతాయి. ఇందులో గెలిచిన జట్టు ఆదివారం ఢిల్లీతో ఫైనల్‌లో తలపడుతుంది. రెండేసి విజయాలతో పట్టికలో చివరిరెండుస్థానాల్లో నిలిచిన ఆర్సీబీ, గుజరాత్‌జెయింట్స్ ఇక ఇంటిబాటపట్టాయి. 139 పరుగుల లక్ష్యంతో ఢిల్లీకేపిటల్స్ జాగ్రత్తగా ఆడింది. ఓపెనర్లు మెక్‌లానింగ్ 39, షెఫాలీవర్మ 21, పవర్‌ప్లేలో దూకుడుగా ఆడి ఓవర్‌కి పది పరుగులుచొప2న రాబట్టారు. దాంతో మొదటి వికెట్‌కే ఢిల్లీకి 56 పరుగుల భాగస్వామ్యం లభించింది. కానీ షెఫాలి వర్మ ఔట్ అయిన తర్వాత వచ్చిన జెమీమా రోడ్రిగ్స్ మూడు పరుగుతో నిరాశపరిచింది. నాలుగోస్థానంలో వచ్చిన మారిజానెక్యాప్ 34 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. 31 బంతుల్లో నాలుగుఫోర్లు, ఒక సిక్స్‌సాధిస్తే క్యాప్సీ 34 పరుగులుచేసింది. అర్ధశతకం భాగస్వామ్యంతో ఢిల్లీని విజయంవైపు నడిపించారు. చివరిలో క్యాప్సీ ఔటైపోయినా కాప్‌క్రీజులో నిలిచి గెలుపును రాబట్టింది. 17.5 ఓవర్లలోనే 142/5తో విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన యూపివారియర్స్ జట్టులో తాహ్లీలా మెక్గ్రగాత్ 58పరుగులుచేసింది. 32 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, రెండు సిక్స్‌లుసాధించింది. ఆమెతోపాటు ఓపెనర్ హీలే 36 పరుగులతో చెప్పుకోదగ్గస్కోరుచేసింది. కానీ యూపివారియర్స్‌జట్టుని స్టంపౌట్స్ దెబ్బతీసాయి. జట్టు ఆరు వికెట్లు కోల్పోతే ఇందులో నలుగురు స్టంపౌట్‌గా క్రీజును వీడారు. హీలే, కిరణ్‌నవగిరే రెండు, దీప్తిశర్మమూడు,ఎక్లీస్టోన్ పరుగులే లేకుండా స్టంపౌట్ అయ్యారు. ఢిల్లీ బౌలర్లలో కాప్సీ మూడు వికెట్లు ,రాధయాదవ్‌రెండు, జాన్‌సెన్ ఒక వికెట్‌తీసింది. కాగా ఈ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా అలైస్‌క్యాప్సీ నిలిచింది.

## ఢిల్లీ, ఉత్తరభారత్‌లోని పలుచోట్ల భూప్రకంపనలు

చైనా, పాక్, అఫ్ఘానిస్థాన్‌లోనూ.. తీవ్రత 6.6



**న్యూఢిల్లీ,మార్చి 21:** దేశ రాజధాని ఢిల్లీలో మంగళడ వారం రాత్రి భూకం పం సంభవించింది. ఢిల్లీతో పాటు నోయిడా, ఉత్తర భారత్‌లోని పలు ప్రాం తాల్లోనూ భూప్రకం పనలు నమోద య్యాయి. భూప్రకంప నలతో ప్రజలు భయంతో బయటకు పరుగులు తీశారు. యుపిలోని వసుంధర, ఘజియాబాద్‌లోనూ భూమి కంపించింది. భూకంప తీవ్రత 6.6గా అంచనా వేశారు. అఫ్ఘానిస్థాన్, చైనా, పాకిస్థాన్‌లోనూ భూప్రకంపనలు నమోదయ్యాయి. భూకంప కేంద్రం అఫ్ఘానిస్థాన్‌లోని ఫైజాబాద్‌కు 133 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ సంతానమున్న వారిని పోటీకి అనుమతించాలి

సందీప్‌కుమార్ సుల్తానియాకు టిఎస్ జిసిసి మాజీ చైర్మన్ గాంధీనాయక్ వినతి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గ్రామీణ స్థానిక ఎన్నికలలో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారికి పోటీ చేసేందుకు అర్హత కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియాను టిఎస్ జిసిసి మాజీ చైర్మన్ గాంధీనాయక్ కోరారు. ఈ మేరకు లేఖ అందించారు. అంతేకాకుండా ఈ లేఖను మంత్రికి సైతం అందించినట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 27 సంవత్సరాల క్రితం, అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారికి పోటీ చేసే అర్హత నిషేదించారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని ఈ నిబంధన, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. ఈ నిబంధనలను సడలించాలన్నారు.

## ఆత్మీయ సందేశం పేరుతో సిఎం కెసిఆర్ మొసలి కన్నీరు..

### కేడర్‌కు ఓపెన్ లెటర్లు రాస్తున్నారు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ఆత్మీయ సందేశం పేరుతో మొసలి కన్నీరు కారుస్తూ ఓపెన్ లెటర్ రాస్తున్నాడని సిఎం కెసిఆర్‌పై వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఎన్ని లెటర్లు రాసినా, ఎన్ని కుప్పిగంతులు వేసినా నీ పాపం పండిందన్నారు. కార్యకర్తల బలం గుర్తుకు వచ్చిందా, తెలంగాణ ఉద్యమం ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అంటూ ప్రశ్నించారు. బిడ్డ జైలుకు పోయే సమయం వచ్చే సరికి కెసిఆర్‌కు కార్యకర్తలు గుర్తుకు వచ్చారా అన్నారు. ఒక్క నాడైనా ఆత్మహత్యలు చేసుకోకండి, అంటూ ఒక్కరికైనా లెటర్ రాసావా అన్నారు. ఉద్యమ కారులుకు అన్యాయం జరిగినప్పుడు, మీ పార్టీ సర్పంచులు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటునప్పుడు పట్టించుకోలేదన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు పట్టించు కోలేదన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారం అధికార శాపం అయ్యేసరికి ఎన్నికలు వస్తున్నాయని ఎత్తు వేస్తున్నారన్నారు.

# సోదాల్లో మరిన్ని ప్రశ్నపత్రాలు

≫ ఇలా ప్రవీణ్, రాజశేఖర్, రేణుక ఇంట్లో లభ్యమైన ప్రశ్నా పత్రాలతో పాటు ఇతర పత్రాలను సిట్ అధికారులు జప్తు చేసి, వాటిలో కొన్నింటిని ఫోరెన్సిక్‌కు పంపాలని భావిస్తున్నారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షలో ప్రశ్నా పత్రం బయటకు రావడంలో రాజశేఖర్ కీలకంగా వ్యవహరించినట్లు సిట్ అధికారుల తాజా విచారణలో తేలింది. దీనికి సంబంధించిన ప్రశ్నా పత్రాలు కమిషన్ కార్యాలయానికి చేరినట్లు తెలియగానే వీటిని కాజేయడానికి రాజశేఖర్ ప్రయత్నించగా మొదట కంప్యూటర్‌లో వున్న రహస్య కోడ్ వల్ల సాధ్యం కాలేదు. దీంతో కమిషన్ కార్యాలయంలోని కొన్ని కంప్యూటర్ల ఐపి అడ్రస్‌లు మార్చి టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్ రెడ్డి పేషీలో సెక్షన్ అధికారిణిగా వున్న శంకర లక్ష్మీ కంప్యూటర్‌ను తనకు అనువుగా రాజశేఖర్ మా ర్చుకున్నట్లు సిట్ అధికారులు తేల్చారు. 2022 అక్టోబర్ నెల మొదటి వారంలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను రాజశేఖర్ కాజేసి, తన పెన్ డ్రైవ్‌లో వేసుకున్నాడని సిట్ విచారణలో తేలింది. వీటిని రాష్ట్ర వ్యాప్తంగా కొందరికి రాజశేఖర్ అమ్మాడని సమాచారం అందడంతో వీరంత ఎవరు...? ఇందుకోసం రాజశేఖర్‌కు ఎంత డబ్బులు ఇచ్చారు...? ఈ డబ్బులను రాజశేఖర్ ఎక్కడ దాచాడు...? అనే కోణంలో సిట్ విచారణ సాగుతోంది. ఇందులో భాగంగా రాజశేఖర్ సొం త గ్రామమైన జగిత్యాలలోని మల్యాల సహా ఇతనికి సన్నిహితులు వున్న మరో రెండు చోట్ల గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో వంద మార్కులకు పైగా వచ్చిన అభ్యర్థుల వివ రాలను సిట్ అధికారులు సేకరించసాగారు. ఇందులో కొందరి వివరాలను సిట్ అధికారులు ఇప్పటికే సేకరించారని సమాచారం. వీరందరికి నోటీసులు ఇచ్చి విచారణ కు పిలిచే అవకాశాలున్నాయి. ఇదే సమయంలో వీరి విద్యార్హతలు, అందులో వారికి వచ్చిన మార్కుల గురించి కూడా సిట్ అధికారులు ఆరా తీయసాగారు. వీటివల్ల వీరంతా నిజంగా గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో వంద మార్కులకు అర్హులా...? కాదా...? అనే దానిపై సిట్ అధికారులు నిర్ధారణకు రానున్నారని సమాచారం.

**పేపర్ లీక్ స్కాంపై హైకోర్టులో విచారణ ఏప్రిల్ 11కు వాయిదా**

**విచారణపై నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశం**

ఇదిలావుండగా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంపై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగిం ది. ఈ కేసుకు సంబంధించి ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ సహా కొందరు నిరుద్యోగులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన న్యాయస్థానం దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలని సర్కారును ఆదేశించింది. ఇదే సమయంలో దీనిపై ఇరువర్గాల మధ్య వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ దాఖలు చేసిన పిటిషన్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ ఈ స్కాంలో ఇద్దరే నేరగాళ్లు వున్నారని మంత్రి కెటిఆర్ చెప్పడం సరైంది కాదని అన్నారు. ఈ స్కాంపై కెటిఆర్ వివరాలు ఎలా చెబుతారని, కమిషన్‌లోని ఉన్నతాధి కారులు లేదా ఈ కేసును విచారిస్తున్న పోలీసులు చెప్పాలని ఆయన వాదించారు. ఎలాంటి సమాచారం లేకుండానే కెటిఆర్ సొంతంగా ప్రకటనలు చేయడం సరైంది కాదని న్యాయవాది వివేక్ తెలిపారు. ఒకే మండలంలో వంద మందికి పైగా వంద మార్కులకు ఎక్కువగా సాధించడం సాధ్యమయ్యే పనేనా...? అని ఆయన ప్రశ్నిం చారు. ఈ వాదనలను సర్కారు తరపున వాదించిన న్యాయవాది తిరస్కరించారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్‌కు సంబంధిం చిన స్కాం వెలుగు చూడగానే సర్కారు వా టిని రద్దు చేసి మొత్తం వ్యవహారంపై విచారణకు ఆదేశించిందని ఆయన తెలిపారు. ఈ కేసులో సిట్ విచారణ సవ్యంగా సాగుతోంది. నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో సర్కారుపై అనవసరంగా నిందలు వేయడం సరికాదని ఆయన వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్‌పై వెంటనే నివేదిక సమర్పించాలని కోరింది. ఇందుకు తమకు గడువు కావాలని, ఈ కేసు విచారణ ఇంకా సాగుతుందని సర్కారు తరపు న్యా యవాది తెలిపారు. ఎంత గడువు కావాలని హైకోర్టు కోరగా మూడు వారాలు చాలని సర్కారు తరపు న్యాయవాది తెలిపారు. దీనికి అంగీకరించిన హైకోర్టు ఈ కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 11వ తేదీకి వాయిదా వేసింది.

**బండి సంజయ్‌కు సిట్ తాఖీదులు...**

**24న విచారణకు రావాలని ఆదేశం**

మరోవైపు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంపై మీడియాతో మాట్లాడిన సమయంలో పలువురిపై ఆరోపణలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు సిట్ అ ధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. ఈ స్కాంపై పలువురిపై చేసిన ఆరోపణలకు వివరాలు ఇవ్వాలని ఆ నోటీసులో కోరారు. ఈ నెల 24వ తేదీన సిట్ కార్యాలయానికి విచారణకు రావాలని అందులో ఆదేశించారు. కాగా ఇదే కేసులో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డికి కూడా సిట్ తాఖీదులు ఇవ్వడం తెలిసిందే. రేవంత్ రెడ్డిని ఈ నెల 23వ తేదీన విచారణకు రావాలని సిట్ అధికారులు ఆదేశించడం విదితమే.

## 'పొన్నియిన్ సెల్వన్-2' నుంచి 'ఆగనందే.. ఆగనందే'

ప్రియుడి ప్రేమలో చోళ రాజ్యపు యువరాణి మైమరచిపోతుంది... అతన్నిచూసినా, తలుచుకున్నా ముఖంలో చిరునవ్వు విచ్చుకుంటుందని ఆమె తన మనసులోప్రేమను 'ఆగనందే ఆగనందే' అంటూ అందమైన పాట రూపంలో పాడుకుంటుంది.. ఆ చోళ రాజ్యపు యువరాణి ఎవరో కాదు.. కుందవై, ఆమెప్రియుడు వల్లవరాయుడు, కుందవిగా త్రిష, నల్లవరాయుడిగా కార్తి సిల్వర్ స్క్రీన్‌పై మెప్పించనున్నారు.అసలు వారి మధ్య ప్రేమకు కారణమేంటో తెలుసుకోవాలంటే



పొన్నియిన్ సెల్వన్2 సినిమాచూడాల్సిందేనని మేకర్స్ అంటున్నారు. ఇండియన్‌ఏస్ డైరెక్టర్ మణిరత్నం ఆవిష్కరిస్తున్న విజువల్ వండర్ పొన్నియిన్‌సెల్వన్2.. లైకా ప్రొడక్షన్స్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై సుభాస్కరన్, మణిరత్నం ఈసినిమాను భారీ బడ్జెట్‌తోనిర్మిస్తున్నారు. గత ఏడాది సెన్సేషనల్ హిట్ అయిన హిస్టారికల్ మూవీ పొన్నియిన్ సెల్వన 1కి కొనసాగింపుగా ఈచిత్రం తెరకెక్కుతోంది.. రెండో భాగంపై అంచనాలు నెలకొన్నాయి. ఏప్రిల్28న ప్రపంచ వ్యాప్తంగా పాన్ఇండియా మూవీగా తెలుగు, తమిల, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో రిలీజ్‌కానుంది.. తాజాగా చిత్రం నుంచి ఆగనందే...ఆగనందే అనే పాటను యూనిట్ విడుదల చేసింది. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేశారు.. ఆనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను శక్తిశ్రీ గోపాలన్ శ్రావ్యంగా ఆలపించారు. అద్భుతమైన కోటలు, అంతకు మించినకథ, కథనం అందులో రాజ తంత్రం, ఒకరికి ముగ్గురు హీరోలు, స్క్రీన్ నిండుగా హీరోయిన్లు అంటూ వేరే లెవల్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో తెరకెక్కుతోంది.. విక్రమ్, జయం రవి, కార్తి, ఐశ్వర్యరాయ్, త్రిష, జయరామ్ తదితరులు నటిస్తున్నారు. ఏప్రిల్28న ఈ చిత్రం విడుదల కానుంది.

## జక్కన్న ఆసక్తికర కామెంట్స్



ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ ప్రపంచ వ్యాప్తంగా సూపర్ క్రేజ్‌ను సొంతం చేసుకున్న సంగతి విదితమే.. ఈచిత్రంలోని నాటు నాటు. పాటకు ఆస్కార్ పురస్కారం రావటంతో భారతీయులు చాలా సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈ మేరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్ఆర్ఆర్ ఫ్యాన్స్ కూడ అభిమానాన్ని చాటుకుంటున్నారు. న్యూజెర్సీలో నాటు నాటు పాటకు ట్రిబ్యూట్ అందించారు. కార్లతో లైట్ పెర్ఫామెన్స్‌తో సాగిన ఈ ట్రిబ్యూట్ చూడటానికి సూపర్‌గా ఉంది.. దర్శక దిగ్గజం రాజమౌళి దీనిపై ఆసక్తికరమైన కామెంట్ చేశారు. ఈ ట్రిబ్యూట్‌కి పొంగిపోయాను.. ఈ షో నిర్వహించిన వారికి థాంక్స్ అన్నారు.. అంతేకాదు ఇది అద్భుతమైన ప్రదర్శన అని పేర్కొన్నారు. రాజమౌళి చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఐరా క్రియేషన్స్ కొత్త చిత్రం

సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ త్రినాధరావు నక్కిన అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేలా సినిమాలు చేయటంలో ప్రత్యేకత ఉంది.. ఆయన గత చిత్రం ధమాకా 2022లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్లలో ఒకటిగా నిలిచిందనే సంగతి తెలిసిందే.. ప్రముఖ నిర్మాణ సంస్థ ఐరా క్రియేషన్స్‌తో త్రినాధరావునక్కిన చేతులు



కలిపారు.. త్రినాధరావు , ప్రొడక్షన్ బ్యానర్‌కి ఇది నెక్ట్స్ ప్రాజెక్టు.. భారీ బడ్జెట్‌తో ఉషా ముల్పూరి శంకర్‌ప్రసాద్ ముల్పూరి ఈచిత్రాన్ని నిర్మించనున్నారు. ఐరా క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ 5 దర్శక,నిర్మాతలకు అత్యంత భారీ బడ్జెట్ చిత్రం కానుంది. ఉగాది సందర్భంగా ఈచిత్రాన్ని అధికారికంగా అనౌన్స్ చేశారు. హీరో, ఇతర వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

## 3డిలో విక్రమ్ భారీ చిత్రం



స్టార్ హీరోల్లో ఒకరు విక్రమ్.. కెరీర్‌లో ఎన్నో విలక్షణమైన పాత్రలు చేశారు.. ఇపుడు వెర్సటైల్ దర్శకుడు పారంజిత్‌తో తుంగళాన్.. అనే భారీ పాన్‌ఇండియామూవీ చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రం పోస్టర్లు, టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. కాగా దీనిపై మరో ఆసక్తికరమైన అప్‌డేట్ ఒకటి తెలియవచ్చింది.. ఈభారీ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా 3డి రిలీజ్ ఉంటుందని కన్ఫర్మ్ అయ్యింది.. దీంతో ఈ భారీ సినిమా 3డిలో రిలీజ్ కానుంది.. షూటింగ్‌ను శర వేగంగా పూర్తిచేసుకుంటున్న ఈచిత్రాన్ని నీలం ప్రొడక్షన్స్ , గ్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.





## 'కథ వెనుక కథ' పెద్దహిట్ అవుతుంది'

కొత్త కాన్సెప్ట్ చిత్రాలను అందిస్తూ న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ప్రారంభమైన నిర్మాణ సంస్థ దండమూడి బాక్సాఫీసు.. ఈ బ్యానర్‌పై రూపొందిన తొలి చిత్ర కథ వెనుక కథ.. విశ్వంత్ దుడ్డుంపూడి, శ్రీజిత గౌష్, శుభశ్రీ ప్రధాన తారాగణంగా నటించారు. కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని అవనింద్రకుమార్ నిర్మించారు.. సస్పెన్స్ థ్రిల్లర్‌లో రూపొందింది.. ఈచిత్రాన్ని ఏప్రిల్‌లో విడుదల చేయనున్నారు. తాజాగా ప్రీరిలీజ్‌ఈవెంట్‌ను నిర్వహించారు.. దేశంలో మహిళలపై జరుగుతున్న నిర్భయ తరహా ఘటనలను ఖండిస్తూ మేకర్స్ ఓ స్పెషల్ వీడియోను విడుదల చేశారు. కార్యక్రమంలో నిర్మాత అవనీంద్రకుమార్ మాట్లాడారు.. మా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ



సర్ సాయి వచ్చి, కృష్ణచైతన్య గురించి చెప్పి కథ వినమన్నారని, వినగానే వెంటనే నాకు సునీల్ గుర్తుకొచ్చారాన్నరు. అంతే సునీల్‌కు ఫోన్‌చేస్తే ఆయన కూడ రెడీ అన్నారని అన్నారు.. అక్కడ నుంచి సాయి అన్నీ నడిపించారన్నారు.. లాభనష్టాల గురించి ఆలోచించకుండా ఉంటే మంచి సినిమాలు చేయగలుగుతామన్నారు.. సినిమా చాలా మంచి సక్సెస్ కావాలని, భవిష్యత్తులో న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో హీరో విశ్వంత్ దుడ్డుంపూడి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గొట్టిపాటి సాయి, చిత్ర దర్శకుడు కృష్ణ చైతన్య, నటుడు ఆలీ, నటుడు సునీల్, సంగీత దర్శకుడు శ్రవణ్ భరద్వాజ్, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, లిరిక్ రైటర్ పూర్ణాచారి, నటుడు మధునందన్, హీరోయిన్ శ్రీజిత గౌస్, హీరోయిన్ శుభశ్రీ మాట్లాడారు.

**మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్ వర్మ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది..అభిషేక్‌పిక్చర్స్, ఆర్టీటీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో భారీ అంచనాలను పెంచింది.. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్‌గా రావణాసుర గ్రాండ్ రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో ఈచిత్రంలోని హీరోయిన్లలో ఒకరైన ఫరియా అబ్దుల్లా మీడియాతో మాట్లాడారు**

## ప్రయోగాలు చేయటం ఇష్టం.



**ఈచిత్రంలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**
రావణాసురలో నా పాత్ర పేరు కనకమహాలక్ష్మి, తను లాయర్, అయితే జాతిరత్నాలు లాంటి లాయర్ కాదు (నవ్వుతూ), చాలా సీరియస్ లాయర్.. రవితేజ గారు సీనియర్ లాయర్.. క్యారెక్టర్‌లో చాలా వెరైటీ కలర్స్ ఉంటాయి. కథతోపాటు మారే పాత్ర.

**లాయర్ పాత్రలు మీ సెంటిమెంటా?**
లేదండీ.. ఈ కథకు లాయర్ అవసరం

**అయిదుగురు హీరోయిన్లు ఉన్నారు కదా.. వాళ్లతో మీ కాంబినేషన్ సీన్స్ ఎలా ఉంటాయి?**
ఇందులో మేఘా ఆకాష్‌తో మాత్రమే కాంబినేషన్ సీన్స్ ఉంటాయి.. అయిదుగురు హీరోయిన్లు ఉన్నప్పటికీ అందరికీ భిన్నమైన పాత్రలు, కథలో కీలకమైన పాత్ర చేశాను. నటించటానికి ఆస్కారం ఉండే పాత్ర.

**లాయర్ పాత్ర కోసం ఎలాంటి ప్రిపరేషన్ చేశారు?**
కోర్టులో తక్కువ సీన్స్ ఉంటాయి. లాయర్ నేపథ్యం కీలకంగా ఉంటుంది.. మ్యారీడ్ విమన్, బాడీ లాంగ్వేజ్‌లో కూడ కొంచెం పరిణితి ఉండాలి.. మైండ్ సెట్ కొంచెం భిన్నంగా ఉండాలి

**రవితేజతో పనిచేయటం ఎలా అన్పించింది?**
రవితేజగారితో పనిచేయటం నెక్ట్స్‌లెవల్ ఎక్స్‌పీరియన్స్.. నటుడిగానే కాదు. వ్యక్తిగా కూడ ఆయన చాలా స్ఫూర్తిదాయకం.. బ్రేక్‌లో కాసేపు ఆయనతో మాట్లాడితే ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు..

**రావణాసుర..లో సీత ఎవరు?**
అది మీరు సినిమా చూసి తెరపై తెసుకోవాలి.. అప్పటి వరకు సస్పెన్స్ (నవ్వుతూ)

**చాలా సెలక్టివ్‌గా సినిమాలు చేస్తున్నారు. ఎందుకు?**
త్వరగా ఎక్కువ సినిమాలు చేసేయాలనే ఆలోచన లేదు. నా ప్రయాణంపై నాకు స్పష్టత ఉంది. మరో అయిదేళ్లలో ఎక్కడ ఉంటానో ఒక అంచనా ఉంది.. అందుకే సినిమాల ఎంపికలో తొందర పడను.. ఎలాంటి రిగ్రేట్స్ లేవు.. అవకాశాలు వస్తాయా రావా? అనేభయం కూడ లేదు.

**ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?**
ప్రయోగాలు చేయటం ఇష్టం.. నెగిటివ్, యాక్షన్, పీరియాడిక్ భిన్నమైన పాత్రలు చేయటం ఇష్టం.

**దర్శకత్వం చేసే ఆలోచన ఉందా?**
దర్శకత్వం ఆలోచన ఉంది.. అలాగే ప్రొడక్షన్ చేయాలనే ఆలోచన కూడ ఉంది. అయితే దానికి ఇంకా సమయం పడుతుంది

**కొత్త ప్రాజెక్టులు?**
ప్రస్తుతం తెలుగు, హిందీ, తమిళ్‌లో చెరో సినిమా చేస్తున్నా.. ఇంకొన్ని చర్చల దశలో ఉన్నాయి.

## అల్లు అర్హ యోగా సాధన.. బన్నీ సంతోషం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో ఎలా హుషారుగా స్పెండ్ చేస్తారో తెలియందికాదు.. తన పిల్లలతో ఎక్కువ సమయం గడపటానికి ఆయన ఇష్టపడుతారు.. కాగా ఆయన కుమార్తె



అల్లు అర్హ యోగా ప్రాక్టీసు చేస్తుండగా, అల్లు అర్జున్‌అలా చూస్తూ మురిసిపోతున్నారు.. అందుకు సంబంధించిన ఒక ఫొటో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తన కూతురు బన్నీ సరదాగా ఉండే క్షణాలను సోషల్ మీడియాలో చాలానే పోస్ట్ చేశారాయన.. అయితే ప్రస్తుతం ఈ ఫొటో మరింత ఆకట్టుకుంటోంది. ఇదిలా ఉండగా బన్నీ ఇపుడు పుష్ప 2 షూటింగ్‌లో బిజీగా ఉంటూనే తన ఫ్యామిలీతో ఆనందంగా గడుపుతున్నారు.

## చాలా రిస్కు తీసుకున్నా : విశ్వక్‌సేన్

విశ్వక్‌సేన్ తొలి పాన్‌ఇండియా మూవీ 'దాస్ కా ధమీ ౘ'.. ఈచిత్రానికి ఆయనే హీరో, దర్శకుడు ,నిర్మాత.. ఈచిత్రంలో నివేదా పేతురాజ్ నటిస్తోంది.. పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి.. ఈ చిత్రం ఈనెల 22న ఉగాది కానుకగా విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఇది నాకు చాలా స్పెషల్‌మూవీ అన్నారు. నటనతో పాటు నిర్మాత, దర్శకత్వంలో చాలా నిజాయితీగతా పనిచేశానని అన్నారు. డబ్బులు సంపాదించటానికి ఎపుడూ సినిమా లేదు కానీ, ఈసినిమా కోసం చాలా డబ్బులు పెట్టేశానని అన్నారు.



ఈ ప్రయాణంలో నన్ను ఎంతగానో సపోర్ట్‌చేసిన మీడియాకు ధన్యవాదాలు అన్నారు. ప్రసన్న కథ చెప్పినపుడే అద్భుతం అన్పించిందన్నారు.. డెవలప్ చేసి వెళ్తుంటే టాని స్కేల్ పెరుగుతూ వచ్చిందన్నారు. నివేదా కూడ చాలా మంచి సూచన ఇచ్చిందన్నారు.దీంతో సినిమా నెక్ట్స్‌లెవల్‌కు వెళ్లిందన్నారు. ఆ సూచన ఏంటంటే.. విడుదల తర్వాత చెబుతానని అన్నారు. మహేష్, హైపర్ ఆదితోపనిచేస్తుంటే చాలా సరదాగా గడిచిందన్నారు. లియోన్ మంచి సంగీతం అందించారని అన్నారు.. వన్మయి క్రియేషన్స్ ఇప్పడితో ఆగిపోదని, ఇంతకు మంచి సినిమాలు వస్తాయన్నారు.. ఈనెల 22న విడుదల అవుతుందన్నారు. ఈచిత్రానికి ప్రేక్షకుల లభిసు ఎదని అన్నారు. కార్యక్రమం లో నివేదా పేతురాజ్, ప్రసన్న కుమార్ బెజవాడ, నిర్మాత కరాటే రాజు, లియోన్ జేమ్స్ మాట్లాడారు.

## 'మీటర్' సెకండ్ సింగిల్ ..ఓ బేబీ..

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం మాస్ యాక్షన్ ఎంటంటైనర్ మీటర్.. నూతన దర్శకుడు రమేష్ కదూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్నిక్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది... మైత్రీ మూవీ మేకర్స్ సపోర్ట్‌తో సినిమాకు





సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి.. మీటర్ టీజర్‌కు అదరిపోయే స్పందన వచ్చింది. సాయికార్తీక్ అందిస్తున్న ఈచిత్రం సింగిల్ చమ్మక్ చమ్మక్ పోరి సూపర్‌హిట్‌గా నిలిచింది.. కాగా తాజాగా బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి చేతులమీదుగా సెకండ్ సింగిల్ ఓ బేబీ. .లిరికల్ వీడియోను లాంచ్ చేశారు.. ఈ పాట కిరణ్ అబ్బవరం అతుల్య రవిపై ప్రేమను వర్ణిస్తుంది.. అయితే ఆమెకు మొదట్లో అలాంటి ఫీలింగ్స్ లేవు.. అతని ప్రయత్నాలు ప్రేమని అంగీకరించేలా చేస్తాయి. కిరణ్ అబ్బవరం పాటలోజాయ్‌ఫుల్‌గా కన్పించారు. పాటలో ఆయన డాన్స్ మూమెంట్స్ ఆకట్టుకుంటున్నాయి.. అతుల్య చాలా అందంగా కన్పించింది.. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్‌యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పణల చిరంజీవి , హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న సినిమా గ్రాండ్‌గా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

## ఉగాది స్పెషల్‌గా ఫస్ట్‌సింగిల్



టాలీవుడ్ లేడీ సూపర్ స్టార్‌హీరోయిన్ అనుష్క చేస్తున్న అవైటెడ్ సినిమా మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి... యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి హీరోగా నటిస్తున్నారు. ఈసినిమాపై ఆడియెన్స్‌లో ప్రత్యేక అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమా నుంచి మేకర్స్ ఒక్కో అప్‌డేట్‌ను అందిస్తూ ఆసక్తి రేపుతున్నారు. తాజాగా ఈసినిమా నుంచి ఫస్ట్‌సింగ్‌పై ఆసక్తికర ప్రకటన చేశారు.. ఫస్ట్‌సింగిల్‌గా....నోనోనో.. ను ఉగాది రోజున విడుదలకు సిద్ధం చేశారు.. ఈమేరకు అనౌన్స్‌చేశారు.. మరి వాట్సాప్ చాట్ లాం టి ఇంట్రెస్టింగ్ వీడియో చేసి నట్టు తెలిపారు. అయితే టైం ఇంకా ఫిక్స్‌చేయలేదు.. ఈచిత్రానికి రాధన్ సంగీతం అందిస్తున్నారు.. యూవీ క్రియేషన్స్ నిర్మాణం వహిస్తోంది.. అతి త్వరలో థియేటర్ల ద్వారా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'పఠాన్' స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్



బాలీవుడ్ బాద్షా షారుఖ్‌ఖాన్ హీరోగా దీపికా పదుకొనే హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం పఠాన్.. జాన్ అబ్రహం సాలిడ్ విలన్ రోల్‌లో నటించారు.. ఇటీవల విడుదలైన ఈచిత్రం సెన్సేషనల్ హిట్ అందుకుంది.. సిద్ధార్ద్ ఆనంద్ దర్శకత్వం వహించారు. యాక్షన్ మూవీగా ప్రేక్షకుల అదరణ అందు కుంది.. అంతేకాదు వసూళ్లు కూడ బారీగా రాబట్టుకుంది.. కాగా ఈచిత్రం స్ట్రీమింగ్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది.. ఈసినిమా మార్చి 22న స్ట్రీమింగ్‌లోకి అందుబాటులోకి రానున్నట్టు కన్ఫర్మ్‌చేశారు.. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఈసినిమా స్ట్రీమింగ్‌కు రానున్నట్టు తెలిసింది.. ఈచిత్రంలో స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ కీలకపాత్రలో కన్పించారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

# ఉగాది రుచులు

జీవితమంటేనే కష్ట సుఖాల సమ్మేళనం. తీపి, చేదు, వగరు, పులుపు.. ఇలా జీవితంలో ఎదురయ్యే వివిధ అనుభవాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పచ్చడితో కొత్త సంవత్సరాన్ని సరికొత్తగా ప్రారంభించడం మనందరికీ అలవాటే. మరి ఉగాదిని మరింత ఉత్సాహంగా జరుపుకొనేందుకు మీరూ సిద్ధమయ్యారా? ఈ శుభవేళ మనవైన సంప్రదాయ రుచులతో మీ ఇంటిల్లిపాదికీ విందు చేయండి.

## ఉగాది పచ్చడి



**కావలసిన పదార్థాలు:** కొత్త చింతపండు-కొద్దిగా; వేపపూత-తగినంత; తురిమిన కొత్త బెల్లం-సరిపడినంత; చిన్నగా తరిగిన మామిడికాయ ముక్కలు-కొద్దిగా; నీళ్లు-ఒక లీటరు.

**తయారు చేసే విధానం:** చింతపండులో గింజలు, నార లేకుండా శుభ్రం చేసి కొద్దిసేపు ఓ గిన్నెలో నానబెట్టాలి. ముందుగా వేపపూతను నీటిలో పోసి కడగాలి. మామిడి ముక్కలు, బెల్లం తురుము సిద్ధంగా ఉంచుకోవాలి. ఓ పాత్రలో చల్లటి నీటిని తీసుకోవాలి. అందులో సిద్ధంగా వుంచుకున్న చింతపండు రసం, బెల్లంతురుము, మామిడిముక్కలు వేయాలి. తరువాత కొద్దిగా వేపపూత వేయాలి. పడీ పడనట్లుగా చిటికెడు ఉప్పు వేసి బాగా కలిపితే బెల్లం తురుము కరిగి ఉగాది పచ్చడి తయారవుతుంది. తాగే సమయంలో కొద్దిమంది పుట్నాలపప్పు వేసుకుంటారు. మరికొంతమంది చెరకుముక్కలు, కొబ్బరి పొడి, పండుముక్కలు కలుపుకుంటారు.

## బొబ్బట్లు



**కావలసిన పదార్థాలు :** మైదా-అర కిలో; పచ్చి సెనగపప్పు- పావు కిలో; బెల్లం-పావు కిలో; యాలకుల పొడి-కొద్దిగా; నెయ్యి-సరిపడినంత.

**తయారు చేసే విధానం**

మైదాపిండి జల్లించి పెట్టుకోవాలి. మైదా పిండిలో సరిపడినన్ని నీళ్లు పోసి ముద్దగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో సెనగపప్పును వేసి మెత్తగా ఉడికించుకోవాలి. పప్పు ఉడికిన తర్వాత మిగిలిన నీటిని పూర్తిగా వంపేయాలి. ఈ పప్పులో బెల్లంతురుము, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కలిపిన తర్వాత చిన్న చిన్న ఉండలుగా తీసుకొని రెడీ చేసి పెట్టుకున్న సెనగపప్పు ముద్దని మధ్యలో పెట్టి మళ్లీ ఉండలుగా చేసి కాస్త మందంగా చపాతిలా చేసి పెనంపై నెయ్యి వేసి కాల్చాలి.

## పూర్ణం బూరెలు



**కావలసిన పదార్థాలు:** పచ్చి సెనగపప్పు-పావు కిలో; బెల్లం-200 గ్రా; యాలకుల పొడి-కొద్దిగా; నెయ్యి-4 స్పూన్లు. పూతపిండికి కావలసిన పదార్థాలు మినపప్పు-1 గ్లాసు; బియ్యప్పిండి-2 గ్లాసులు; ఉప్పు-చిటికెడు; నూనె-వేయించడానికి సరిపడినంత.

**తయారు చేసే విధానం :** మినపప్పు రెండు గంటల పాటు నానబెట్టుకుని మెత్తగా రుబ్బుకుని తడిపిన బియ్యప్పిండిలో వేసి తగినంత ఉప్పు కలిపి ఒక గంట నాననివ్వాలి. సెనగపప్పు కుక్కర్‌లో పప్పులా ఉడికించుకోవాలి. నీళ్లు లేకుండా వడగట్టాలి, అందులో బెల్లం తరిగి కలపాలి. పాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి పై మిశ్రమం వేసి వేయించి ఉడికించాలి. నీళ్లు ఇంకిన తర్వాత మిశ్రమం ఓ గిన్నెలో వేసి చల్లార్చాలి. ఆ తర్వాత చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. ఈ ఉండలను రెడీగా ఉన్న పిండిలో ముంచి కాగిన నూనెలో వేసి దోరగా బంగారు రంగు వచ్చేవరకు వేయించి తీయాలి.

## మామిడి బజ్జీలు

**కావాల్సినవి :** బియ్యప్పిండి - కప్పు, శెనగపిండి-ముప్పావు కప్పు, మామిడికాయ తురుము - అరకప్పు, ఉల్లిపాయలు - అరకప్పు, ఉల్లికాడలు- అరకప్పు, కొత్తిమీర -పావు కప్పు, చాట్ మసాలా-అర టీస్పూను, కరివేపాకు-టేముల్‌స్పూను, పుదీనా-టేముల్ స్పూను, అల్లం -అంగుళం ముక్క, వెల్లుల్లి- రెండు



రెబ్బలు, జీలకర్ర పొడి- అర టీస్పూను, పచ్చిమిర్చి- ఒకటి బేకింగ్ సోడా - చిటికెడు, వాము - పావు టీస్పూను, నూనె - డీప్‌ఫ్రైకి సరిపడా, ఉప్పు తగినంత.

**తయారీ :** ముందుగా అల్లం, వెల్లుల్లిని మెత్తని పేస్ట్‌లా చేసుకొని పెట్టుకోవాలి. ఆపై మిగిలిన పదార్థాలన్నింటినీ ఒక బౌల్‌లో వేసి నీళ్లు పోస్తూ బజ్జీల పిండిలా జారుడుగా కలుపుకోవాలి. ఆ తర్వాత నూనె వేడి చేసి ఈ మిశ్రమాన్ని మనకు నచ్చి సైజులో బజ్జీల్లా వేసుకొని వేయించుకోవాలి. బంగారం రంగు వచ్చిన తర్వాత దింపి సర్వ్‌చేస్తే సరి.

# జీవితంలో షడ్రుచులను తెలిపే ఉగాది

మన పండుగలకు కొన్ని ప్రత్యేకతలు వున్నాయి. ఆ పండుగలు ఏ సందర్భంలో వస్తాయో, ఏ తిథుల్లో వాటిని ఎలా చెయ్యాలో, ఏ దేవుణ్ణి పూజించాలో, ఆరోజు తీసుకోవాల్సిన ప్రత్యేక ఆహార పదార్థాలు వగైరాలన్నీ ఆ పండుగలు వచ్చే ఋతువులనుబట్టి మన పూర్వీకులు నిర్ణయించారు. వాటిని మనం ఆచరిస్తున్నాం. చాలా పండుగలకు ఏ దేవతలను పూజించాలో ప్రత్యేకించి చెప్పబడ్డా, ఉగాది, సంక్రాంతి లాంటి పండుగలు ఏ ప్రత్యేకమైన దేవతని ఉద్దేశించినవికాక కాలానికి సంబంధించినవి. బ్రహ్మదేవుడు జగత్తును సృష్టించిన రోజు చైత్రమాసం, శుక్ల పక్షం మొదటి రోజు, సూర్యోదయ సమయం అంటారు. అప్పుడే కాల గణన మొదలైంది. అదే యుగాది. తర్వాత ఉగాది అయింది. కాలం చాలా విలువైనది. అందుకే దానిని దైవ స్వరూపంగా భావించటం అనాదిగా వస్తున్న ఆచారం. చైత్రశుద్ధ పాడ్యమి నాటికి ద్వాపర యుగం పూర్తై కలియుగం ప్రారంభమైందని, కృష్ణావతారం ముగిసిన ఆరోజే భువిలో కలి ప్రవేశించిందని, అందువల్ల కలియుగారంభంగా యుగాదిని ఆ రోజు జరుపుకోవడం ఆచారంగా మారిందంటారు. కాలానికి విలువనిచ్చి చేసుకునే ఈ పండుగలో ప్రాముఖ్యత వహించే ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం గురించి తెలుసుకుందాం.

**ఉగాది పచ్చడి:** ఉగాది రోజు తెలుగువారు ఇల్లు శుభ్రం చేసుకుని ఉదయమే తలస్నానంచేసి, కొత్త బట్టలు ధరించి, దైవానికి, నూతన పంచాంగానికి పూజ చేసి ఉగాది పచ్చడిని నైవేద్యంగా పెట్టి దానిని సేవిస్తారు. ఏ ఋతువులో వచ్చే పంటలను ఆ ఋతువులో సేవించాలనే విషయాన్ని కూడా పండుగల ద్వారా తెలియజేశారు మన పూర్వీకులు. ఈ పచ్చడిలో ఉపయోగించే పదార్థాలన్నీ కొత్తగా వచ్చినవే. అప్పుడే కాపుకొస్తున్న పచ్చి మామిడికాయ, కొత్తగా పూచే వేపపువ్వు, కొత్త బెల్లం, కొత్త చింతపండు, ఉప్పు, కారం.. వీటితో షడ్రుచుల సమ్మేళనంగా చేస్తారు. మనిషి జీవితంలో అనుభవించే వివిధ అనుభవాలకి ప్రతీకే ఈ పచ్చడి అంటారు. ఉగాది కొత్త సంవత్సరం మొదటి రోజు చేసుకునే పండుగ. అందుకే దీనిని తినేటప్పుడు ఏ రుచి మనం ఎక్కువగా ఆస్వాదిస్తామో ఆ ఏడాదంతా అలా వుంటుందని నమ్మకం. ఉగాది పచ్చడి ఆరోగ్యానికి చాలా మంచిది.

**పంచాంగ శ్రవణం:** ఈ రోజు తప్పనిసరిగా చేసే ఇంకొక పని పంచాంగ శ్రవణం. మరి కాల గణన ప్రారంభమయింది ఈ రోజునుంచే. గణనా సౌలభ్యం కోసం కాలాన్ని సంవత్సరాలుగా, అయనాలుగా, ఋతువులుగా విభాగాలు చేశారు.



పంచాంగ అంటే తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం అనే ఐదు అంశాల సమ్మేళనం, రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి.. వీరు నవనాయకులు. వీరికి అధిపతులు నవగ్రహాలు. వీటి ఆధారంగా పంచాంగంలో భవిష్యత్ కాలమాన పరిస్థితులు, ఎదురయ్యే శుభాలు, కష్టనష్టాలు, మంచి-చెడులు వివరిస్తారు. వర్షపాత వివరాలు, పంటలు ఏ మేరకు పండుతాయి, తుఫానులు, పంటనష్టాల గురించి చెప్తారు. వీటివల్ల నష్టాలు నివారించటానికి కొన్ని ముందు జాగ్రత్తలు తీసుకునే అవకాశం వుంటుంది. వీటితో పాటు రాశి ఫలితాల ద్వారా వ్యక్తులు తమ రాశివారికి సూచించిన మంచి-చెడులు, కందాయ ఫలాలు, ఆదాయ ఫలాలు,




స్థూలంగా తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఉత్సాహం చూపుతారు. నూతన సంవత్సరం మొదలవుతోందంటే అందరికీ ఉత్సాహం వస్తుంది. కొత్త సంవత్సరంలో తమకి మంచి జరుగుతుందనే ఆశ, జరగాలనే కోరిక. ఉత్సాహం ఉరకలు వేయటంతో సాహిత్యానికి కూడా పెద్ద పీట వేస్తారు. ఆ రోజు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కవి సమ్మేళనాలను కూడా నిర్వహిస్తారు. ఆశాజీవి అయిన మానవుడు తను కోరుకున్నది నేడు కాకపోయినా, రేపైనా జరుగుతుందని, నేటి పరిస్థితి రేపటికైనా మెరుగవుతుందని భావిస్తాడు. అందుకే మెరుగైన మరో ఏడాదికి స్వాగతం చెబుతూ, కొత్త సంవత్సరం మొదటి రోజు సంతోషంగా వుంటే సంవత్సరమంతా సంతోషంగా వుంటామనే ఆశా భావంతో ఈ పండుగను జరుపుకుంటాడు. జీవితంలోని కష్టసుఖాలు, చీకటి వెలుగులను ఒకేలా స్వీకరిస్తూ దృఢచిత్తంతో ముందుకు సాగాలనే చిన్న సందేశం ఈ పండుగనాడు అందరికీ అందుతుంది.



**పూర్ణకుంభ దానం:** రాగితోగాని, పంచలోహాలతోగానీ, మట్టికుండనుగానీ అలంకరించి, దాని నిండా నీరు నింపి, పంచ పల్లవాలు వేసి, దానిమీద కొబ్బరి కాయను పెట్టి పూజించి దక్షిణతో సహా సద్బ్రాహ్మణునికి దానం చేస్తే మంచిదంటారు. ఆ ఆచారంలో మంచిని మాత్రమే తీసుకుని ఈ కాలంల వారు నీటి కుండని దానం ఇస్తే మంచిదంటున్నారు. వేసవి కాలంలో మొదలవుతుంది గనుక ఈ రోజు నుంచీ కొందరు వేసవి కాలమంతా బాటసారులకి మజ్జిగ, మంచినీరు మొదలయినవి అందిస్తారు. ఈ కాలానికి అవసరమైన గొడుగు, విసనకర్ర మొదలయినవి సమకూర్చుకోవాలంటారు. మనం సమకూర్చు కోవటం సరే. వాటిని దానమిస్తే మంచిదని కొందరు ఆ పని కూడా చేస్తారు.

**వివిధ రాష్ట్రాలలో ఉగాది :** ఉగాది యుగాది గనుక అందరూ జరుపుకుంటారు. కాల గమనంపై ఆధారపడి గణించే పండుగ కనుక వివిధ యుగాలలో వివిధ మాసాలతో ఈ పండుగ వచ్చిందంటారు. తమిళనాట ఉగాదిని 'పుతండు' అనే పేరుతో జరుపుకుంటారు. ఇది ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల మధ్యలో వస్తూ ఉంటుంది. వీరూ మామిడి, వేప పువ్వు, బెల్లంతో కలిపిన పచ్చడినే నైవేద్యంపెట్టి ప్రసాదంలా తీసుకుంటారు. పంజాబీలు తమ కొత్త సంవత్సరాన్ని 'బైసాఖి' పేరుతో కొత్త పంటల దిగుబడి వచ్చిందన్న ఆనందంతో జరుపుకుంటారు. సాధారణంగా ఇది ఏప్రిల్ పదమూడునగాని లేదా పద్నాలుగునగాని వస్తుంది. ఆ రోజు వీరంతా గోల్డెన్ టెంపుల్‌కి వెళ్లి ఖాల్సా పుట్టిన ప్రదేశంలోనే ఈ ఉత్సవాలని ఘనంగా జరుపుకుంటారు. భాంగ్రా నృత్యంతో తమ ఆనందాన్ని చాటుకుంటారు. బెంగాలీలు 'నబొబర్షొ' పేరుతో ఈ కొత్త సంవత్సరాదిని జరుపుకుంటారు. ఆ రోజు నుంచి వారు వ్యాపారంలో కొత్త దస్త్రాలు పెడతారు. ఈ రోజున చద్ది అన్నంలో పచ్చడులు, ఎండుచేపల కూర మొదలయినవి వేసుకుని తినటం వాళ్ల ఆచారం. అస్సాం ప్రజలకి 'బొహాగ్ బిహు' అనే పురుతో కొత్త పంటలు వేయటంతో వాళ్ల కొత్త సంవత్సరం మొదలవుతుంది. ఏప్రిల్ మొదట్లో వచ్చే ఈ పండగకి ప్రజలు తమ సంప్రదాయ నృత్యంతో స్వాగతం పలుకుతారు. గుజరాతీయులు, రాజస్థానీ మార్వాడీలు 'బెస్తూ వారస్' పేరుతో తమ కొత్త సంవత్సరాన్ని దీపావళి మరునాడు జరుపుకుంటారు. వారు ఎలాంటి శుభకార్యాలు జరుపుకోవాలన్నా ఈ రోజు తర్వాతే మొదలుపెడతారు. మళయాళీల కొత్త సంవత్సరం 'విషు', మన ఉగాదీ ఒకే రోజు వస్తాయి. అయితే ఈ పండుగ రోజు వాళ్లకి అతి ముఖ్యమైనది 'విశుక్కణి' అనే పద్ధతి. దీని ప్రకారం ఉదయం లేవగానే దేన్ని చూస్తారో ఆ ఏడాది మొత్తం దానికి తగ్గట్టుగానే వుంటుందని వాళ్ల నమ్మకం. అందుకే ముందు రోజు రాత్రే పూజగదిలో పూజ చేసి దేవుని విగ్రహాలు, వెండి, బంగారం, పువ్వులు, పళ్ళు, పట్టు వస్త్రాలు, కూరగాయలు మొదలయినవి సిద్ధంగా ఉంచుతారు. మరునాడు ఉదయం లేవగానే మొదటగా ఏ వస్తువు చూస్తారో దాన్ని బట్టి వాళ్ల జాతక ఫలితం ఉంటుందిట.

మరాఠీల కొత్త సంవత్సరం 'గుడి పడవ' మన 'ఉగాది' ఒకే రోజు. వీరి ఆచారం ప్రకారం ఇంటి ముఖద్వారానికి కుడివైపు ఒక వెదురుకర్రని ఉంచి దానికి పసుపుబట్ట కట్టి పైన రాగి చెంబు పెట్టి, పంచదార చిలకల దండతో అలంకరించి దాన్ని పూజిస్తారు. దానిని 'గుడి' అంటారు. వాళ్లు. ఇది వాళ్లకి ఎంతో శుభసూచకం. ఇలాంటి పద్ధతి మనకీ వుండేదిట, ధ్వజారోహణం అనేవారు. ప్రస్తుతం దీనిని అంతగా పాటించటంలేదు.

ఇలా ప్రాంతాలు వేరైనా ఆచారాలు వేరైనా, కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించే తీరు వేరైనా అందరి మనసులో మెదిలే కోరిక మాత్రం ఒక్కటే. కొత్త సంవత్సరం సంతోషంగా గడవాలి. మనం బాగుండాలి, మన చుట్టూ ఉన్న వాళ్లు బాగుండాలి అని. మంచి మనసుతో కోరుకునే ఎలాంటి కోరికైనా నెరవేరుతుంది. సర్వేజనా సుఖినోభవంతు అని కోరుకుందాం. ఉగాదిరోజే ఈ సృష్టి ప్రారంభమైందన్న పురాణాల వివరణ సంగతి ఎలా ఉన్నా ఈ పర్వదినాన్ని నవ చైతన్యానికి ప్రతీకగా, కాలగమనంలో మరో నూతన అధ్యాయానికి నాందిగా పరిగణిద్దాం. రాబోయే నూతన సంవత్సరం శోభకృత్‌కి స్వాగతం పలుకుదాం.

పి.యస్.యమ్.లక్ష్మి

# ఇంటికి 'పండగ' శోభ !

పండగంటేనే పచ్చపచ్చని తోరణాలు-రంగురంగుల పూలతో అలంకరించిన గుమ్మలు.. రంగవల్లికలతో తీర్చిదిద్దన ముంగిళ్లు.. ఇలా ప్రతి ఇల్లూ ఓ సరికొత్త కళను సంతరించుకుంటుంది. అలాంటిది కొత్త సంవత్సరాది ఉగాది అంటే ఇంటి అలంకరణలో మరింత శ్రద్ధ వహిస్తుంటాం. అప్పుడే పండగ శోభ రెట్టింపవుతుంది. ఈ సంతోషం ఏడాదంతా మనతోనే ఉంటుంది. మరి శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాదికి ఇంటిని ఎలా ముస్తాబు చేసుకోవాలో చూద్దాం.

**పచ్చటి తోరణాలు-ముచ్చటైన ముగ్గులు !**

పండగైనా, శుభకార్యమైనా.. ఉదయాన్నే ఇంటి ముంగిట్లో ముచ్చటైన ముగ్గుల్ని తీర్చిదిద్దడం మన సంప్రదాయం. అలాగే ఉగాది రోజునా ఇంటి ముంగిట్లో



రంగులు, పూలతో ముగ్గులు తీర్చిదిద్దితే ఇంటికి సగం పండగ కళ వచ్చేసినట్టే..! ఇక ముగ్గు త్వరగా వేయడానికి వీలుగా ప్రస్తుతం వివిధ డిజైన్లలో రూపొందించిన రంగోలీ స్టెన్సిల్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. ఇక పండగ రోజున ఉదయాన్నే లేచి, తలస్నానం చేసి, కొత్త బట్టలు ధరించి.. ఇంటి గుమ్మాలకు పచ్చటి మామిడాకు తోరణాలు కట్టాలి. అలాగే గుమ్మం వద్ద అరటి చెట్టు కాండాలను కూడా నిలబెట్టచ్చు. తద్వారా ఈ పచ్చటి ఆకుల్లాగే మన సంసారం ఎప్పుడూ పచ్చగా, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ధనధాన్యాలతో తులతూగుతుందని చాలామంది నమ్మకం! ఇక మామిడాకులతో పాటు పూల దండల్ని కూడా గుమ్మాలకు వేలాడదీయచ్చు. ఇక రాత్రి పూట పండగ శోభ ఉట్టిపడేలా ఫ్లోరసెంట్ లైట్లతో ఇంటి ముంగిలిని అలంకరించచ్చు.

**పూజకి ముస్తాబు ఇలా ! .....**

ప్రతి పండక్కి పూజగదికి చేసే అలంకరణే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటుంది. ఉగాది రోజున కూడా దీన్ని కొనసాగిస్తుంటాం. ఉదయాన్నే చక్కగా తలస్నానం చేసిన తర్వాత పూజ గదిని శుభ్రం చేసి ముగ్గులు వేయాలి. ఆపై దేవుడి విగ్రహాలను శుభ్రం చేసి.. పసుపు, కుంకుమ, పూలతో అలంకరించాలి. అనంతరం గది గుమ్మానికి పచ్చటి మామిడాకులు కట్టి, పూలదండలతో అలంకరించాలి. ఇందులోనూ కాస్త వైవిధ్యం కోరుకునే వారు పూలు, మామిడాకులు కలిపి సరికొత్తగా లభిస్తున్న తోరణాలను ఇంటి గుమ్మానికి, పూజ గది గుమ్మానికి వేలాడదీస్తే పండగ శోభ ఉట్టిపడుతుంది. రాత్రిపూట శోభాయమానంగా కనిపించడానికి. చిన్న చిన్న ఫ్లోరసెంట్ బల్బులను కూడా మందిరానికి అమర్చవచ్చు. అలాగే గుమ్మాలకు టెర్రాకోటాతో రూపొందించిన డోర్ హ్యాంగింగ్స్‌ని కూడ వేలాడదీయచ్చు. ఇక సాధారణంగా పూజగదిలో రోజూ ఇత్తడి సామగ్రిని ఉపయోగించడం మనకు అలవాటు! అయితే ఈ పండగ రోజున మీకు వీలుంటే వీటికి బదులుగా వెండి, రాగి, వంటి వస్తువుల్ని వాడచ్చు. ఇక పూజ పూర్తయ్యాక నైవేద్యాల కోసం రాగి, చెక్కతో తయారుచేసిన ప్లేట్స్/ బౌల్స్.. వంటివి ఎంచుకుంటే వింటేజ్ లుక్‌నీ తీసుకురావచ్చు.

**పూలతో కొత్త లుక్కు ! ....** అలంకరణతో పాటు ఆహ్లాదం కోసం ఇప్పుడు చాలామంది ఇండోర్ ప్లాంట్స్‌ని పెంచుకోవడం కామనైపోయింది. అలాగే కొంతమంది బయటదొరికే ఫ్లవర్‌వాజుల్నీ ఇంట్లో అలంకరించుకుంటారు. అయితే ఈ పండగ సందర్భంగా వీటిలో ఉండే ప్లాస్టిక్ పూలను తొలగించి.. చామంతి, బంతి.. వంటి నిజమైన పూలను అమర్చుకోవచ్చు. అంతేకాదు.. బయట దొరికే బ్లష్ ఫ్లవర్స్‌నీ మధ్యమధ్యలో చేర్చుకుంటే మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. ఇక ఇంటి ముంగిట ఏర్పాటు చేసే పాత్రలోనూ నీళ్లు మార్చి రంగురంగుల పూలతో అలంకరిస్తే ఇంటికొచ్చే అతిథులకు స్వాగతం పలికినట్లుగా ఉంటుంది.

# కళలతో చైతన్యం

పిల్లలకు క్రీడలు, కళల్లో ప్రవేశం కల్పించడానికి కృషి చేయాలి. ఆమెను చూసి ఇరుగుపొరుగంతా విమర్శి స్తుంటారు. ఏదో ఒకటి నేర్పిస్తే చాలదా అంటారు. చిన్నారుల్లో ఇవన్నీ సృజనాత్మకతను పెంచి చైతన్యవంతంగా తీర్చిదిద్దుతాయంటున్నారు మానసిక నిపుణులు.

**నైపుణ్యాలు ...** చిన్నారులకు ఏ రంగంలో ఆసక్తి ఉందో తేలిగ్గా గుర్తించొచ్చు. చదువే కాకుండా, సంగీతం, నృత్యం, చిత్రకళ.. ఇలా అభిరుచికి ఏదో ఒక దాంట్లో ప్రవేశం కల్పించాలి. దాంతో పిల్లల్లోని సృజన బయటకు వస్తుంది. అది వారికి మానసికారోగ్యాన్నీ అందిస్తుంది. ఒత్తిడి లేకుండా చేసి, చదువులో రాణించేలా ప్రోత్సహిస్తుంది.



**సంగీతం...** పిల్లల మెదడులోని పలు ప్రాంతాలు సంగీతంతో ప్రేరేపణకు గురి అవుతాయి. మెదడు ఉత్సాహంగా మారుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. లెక్కలు వేగంగా చేయగలిగేలా మెదడు చురుకుగా మారుతుంది. కొత్త పాఠాలపై ఆసక్తి పెరుగుతుంది. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోగలుగుతారు. స్నేహం, బృందస్ఫూర్తి వంటివి అలవడతాయి. నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి. క్రమశిక్షణగా మెలగుతారు. ఎంతటి సమస్యనైనా ఇట్టే పరిష్కరించగలిగేలా ఎదుగుతారు.

**చిత్రకళ, నృత్యం ...** చదువుతో సంబంధం లేని చిత్రకళను పిల్లలకు అవసరం అంటున్నారు నిపుణులు. దీనివల్ల చాలా ప్రయోజనాలున్నాయి. భావ వ్యక్తీకరణ కచ్చితంగా ఉండేలా చిత్రకళ మలుస్తుంది. సృజనాత్మకతను పెంచుతుంది. దీంతో చదువులోనే కాదు, ఉద్యోగంలో నైపుణ్యాలను ప్రదర్శించే సామర్థ్యాన్ని పొందడానికి దోహదపడుతుంది. నృత్యం శారీరకారోగ్యమే కాకుండా మానసికంగానూ పరిపక్వతను అందిస్తుంది.

**క్రీడలు..** వేరే పిల్లలతో ఆడుతున్నప్పుడు స్నేహభావం చిగురిస్తుంది. గెలుపోటములపై అవగాహన తెచ్చుకుంటారు. ఆటలతో శారీరక, మానసికారోగ్యాన్ని పొందుతారు. ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటారు. ఓర్పు, సహనం, వ్యక్తిగత నియంత్రణ, ఆత్మవిశ్వాసం వంటివన్నీ క్రీడలద్వారా చిన్నారులకు అలవడతాయి.

## వసంత హేల

జారిపోయిన
విలువలు
కృంగిపోయిన మనసులు
కూలిపోయిన ఆశల ముందు
ఎలా నిలబడి.. గెలవాలో
ప్రకృతి నేర్పిస్తుంది..
వైపరీత్యాల తర్వాత
మెల్లమెల్లగా సర్దుకోవడంలా !
ప్రకృతి నేర్పిస్తుంది
జీవించడం అంటే
ప్రయాణించడమని..
జీవించడం అంటే
ఎదురీదడమని..
జీవించడం అంటే
పోరాడటమని
ప్రకృతి నేర్పిస్తుంది
దేనికి ఇది ఆఖరు కాదని
ఆరంభమని..
ఆ ప్రకృతి చైత్రమాసాన
యుగాదిగా విచ్చేస్తూ

- డా.బాలాజీ దీక్షితులు పి.వి

## చెలి చిట్కా

లోహంతో తయారైన టీ వడపోసే ఫిల్టర్ వాడుతున్నారా? ఒక్కోసారి దాని రంధ్రాలు పూడిపోతాయి. అలాంటప్పుడు దాని స్టౌవు మంట మీద కాసేపుంచి గట్టిగా విదిలిస్తే చాలు శుభ్రమై పోతుంది.



## వేసవిలో పాటించాల్సినవి!

రోజు రోజుకు ఎండలు ఎక్కువవుతున్నాయి. వాతావరణంలో తేమ పెరగడం కూడా చర్మం, కురుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కాబట్టి వేసవికి తగ్గట్టుగా స్కిన్‌కేర్‌లో మార్పులు చేసుకోవాలి. వేడి నుంచి రక్షణ కోసం వైద్య నిపుణులు సూచిస్తున్న జాగ్రత్తలివి..

- తేలికైన క్లీన్సర్‌తో చర్మాన్ని రోజుకు రెండు సార్లు శుభ్రం చేసుకోవాలి.
- దుస్తులు వేసుకొనే ముందు చర్మం తడిగా లేకుండా చేసుకోవాలి. డస్టింగ్ పౌడర్ చల్లుకుంటే అది మిగిలిపోయిన తేమను పీల్చుకుంటుంది. దాంతో ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల సమస్య ఉండదు.
- ఎండలో బయటకు వెళ్లేముందు సన్‌స్క్రీన్ తప్పనిసరిగా రాసుకోవాలి. ముఖానికి మాస్క్ పెట్టుకున్న చోట సన్‌స్క్రీన్ రాసుకోకున్నా పర్లేదు.
- గాలి దూరని షూ, చెప్పులను ఎక్కువ సమయం వేసుకుంటే ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. అందుచేత పాదాల మీద డస్టింగ్ పౌడర్ చల్లుకున్న తరువాతే సాక్సులు, షూవేసుకోవాలి. ఈ జాగ్రత్తతో పాటు వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరిస్తే వేసవిలో రక్షణ లభిస్తుంది.



# మహిళా ప్రీమియర్ నుంచి ఆర్సీబీ నిష్క్రమణం




## నాలుగు వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్ గెలుపు

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా అమిలా కెర్

**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌నుంచి రాయల్‌ఛాలెంజర్స్ జర్నీ మంగళవారం తోముగిసింది. ముంబయి డివైపాటిల్‌స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లలో బ్యాటింగ్ బౌలింగ్‌లో తేలిపోయిన బెంగళూరు జట్టును నాలుగు వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓడించింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ తొమ్మిది వికెట్ల నష్టానికి 125 పరుగులచేస్తే లక్ష్యాన్ని 16.3 ఓవర్లలోనే ముంబయి జట్టు ఛేదించింది. మహిళాప్రీమియర్‌లీగ్‌లో బెంగళూరు, ముంబయి జట్లు రెండుసార్లు తలపడితే రెండింటిలోనూ ముంబయి టీమ్ గెలిచింది. ఓవరాల్‌గా లీగ్‌దశలో ఎనిమిది మ్యాచ్‌లు ఆడిన బెంగళూరు ఆరింట ఓడిపోయి పాయింట్ల పట్టికలో చిట్టచివరిస్థానానికి పడిపోయింది. అలాగే టోర్నీనుంచి కూడా ఈరోజు నిష్క్రమించింది. మరోవైపు ఆరు మ్యాచ్‌ల్లో గెలిచిన ముంబయి టీమ్‌పట్టికలో టాప్‌లోకి దూసుకెళ్లింది. ఫైనల్‌రేసులోకూడా నిలిచింది. లీగ్‌దశలోప్రతి జట్టు ఎనిమిది మ్యాచ్‌లు ఆడింది. టాస్ గెలిచిన ముంబయి టీమ్ ఆర్సీబీని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. సూపర్‌ఫామ్‌లో ఉన్న ఆర్సీబీ ఓపెనర్ డివైన్ మొదటి ఓవర్‌లోనే రనౌట్‌గా క్రీజును వీడింది. దాంతో ఫామ్‌కోసం తంటాలుపడుతున్న కెప్టెన్ స్మృతి మంధాన 24 పరుగులుచేసింది. ఒత్తిడికి గురయి చివరి మ్యాచ్‌లోనూ తక్కువ స్కోరుకే ఔట్ అయిపోయింది. నంబరు 3 స్థానంలో వచ్చిన పెర్రీ 29 ఆ తర్వాత వచ్చిన రిచాఘోష్29 కాసేపు క్రీజులో నిలిచారు. దాంతో బెంగళూరు జట్టు కనీసం 125 పరుగులైనా చేసింది. ముంబయి బౌలర్లలో అమేలియా ఖేర్‌మూడు వికెట్లు తీసింది. 126 పరుగుల ఛేదనలో ముంబయి మొదటినుంచే దూకుడుగా ఆడేసింది. ఓపెనర్లు మాథ్యూస్ 24, యస్తికా భాటియా30తో కలిసి తొలివికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. కాని మిడిలార్డర్‌లో స్కైవర్ 13, హర్మన్‌ప్రీత్‌కౌర్ రెండు తక్కువస్కోరుకే ఔట్ అయిపోయారు. అయినా కూడా అమేలియా ఖేర్ 31 పరుగులతోనాటౌట్‌గా చివరివరకూ క్రీజులో ఉండి ఆర్సీబీకి పుంజుకునే ఛాన్స్ ఇవ్వలేదు. చివరిలో పూజా వస్త్రాకర్ 19, వాంగ్ పరుగులు లేకుండానే ఔట్ అయ్యాచు. చివరకు ఆరు వికెట్ల నష్టానికి 129 పరుగులతోముంబయి విజయం సాధించింది. కాగా ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా అమీలా కెర్ ఎంపికయింది.



## నిరాశపరిచిన ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన

**బెంగళూరు:** మహిళలక్రికెట్‌లో ఒక సంచలనంగాను, దూకుడైన ఆటతీరుకు నిర్వచనంగా చెప్పే స్మృతిమంధాన బిసిసిఐ తొలిసారి నిర్వహిస్తున్న మహిళల ప్రీమియర్ లీగ్‌లో మాత్రం నిరాశపరిచింది. స్టార్ కాంపెయిన్‌హోదా కట్టబెట్టి వేలంలో ఆర్సీబీ భారత మహిళల జట్టులో అందరికంటే ఎక్కువగా రూ.3.49 కోట్లు ఖర్చుచేసి కొనుగోలుచేసింది. ఏదో చేసేస్తుందని ఆమెను కెప్టెన్‌గా ఎంపికచేసారు. కెప్టెన్ అయిందోలేదో ఒత్తిడిలోపడిన స్మృతి బ్యాటర్‌గా కెప్టెన్‌గా ఘోరంగా విఫలం అయింది. కెప్టెన్‌గా అనుభవలేమి ఆమెలో కనిపించింది. ఆర్సీబీ కెప్టెన్‌గా వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన మంధాన బ్యాటర్‌గా కూడా విఫలం అయింది. ఒక్క అర్ధసెంచరీకూడా నమోదుచేయని ఆమె ఎనిమిది మ్యాచ్‌లు కలిపి 18.6 సగటుతో కేవలం 149 పరుగులేచేసింది. కెప్టెన్‌గా కూడా సక్సెస్ కాలేకపోయింది. సోఫీ డవైన్‌వల్ల ఒకమ్యాచ్, రిచాఘోష్ వల్ల మరొక మ్యాచ్ గెలిచిన ఆర్సీబీకి కెప్టెన్‌గా మంధాన చేసిందేమీలేదు. అందుకే వచ్చేసీజన్‌లో మంధానను కెప్టెన్సీనుంచి తప్పిస్తేమంచిదని చాలామంది విమర్శించారు. అలాగే బౌలింగ్ లోకూడా తీవ్రంగా నిరాశపరిచింది. ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్లొ ఒకే ఒక్క ఓవర్‌వేసిన ఆమె ఓవర్‌నుకూడా పూర్తిచేయలేకపోయింది. అయితే ఆమె ఫ్యాన్స్ మాత్రం కెప్టెన్‌గా కోహ్లీ కూడా తన తొలి ఐపిఎల్‌సీజన్‌లో ఒక్క అర్ధసెంచరీ చేయలేకపోయాడని, తర్వాతసీజన్‌నుంచి పుంజుకున్నాడని చెపుతున్నారు.

# యోయో ఫిట్‌నెస్ టెస్ట్‌లతో కెరీర్ నాశనం


## మాజీ ఓపెనర్ వీరేంద్రసెహ్వాగ్



**ముంబయి:** క్రికెటర్లకు ఫిట్‌నెస్‌ప్రమాణాలను పరీక్షించేయోయోటెస్ట్‌పై టీమిండియా మాజీ డాషింగ్‌ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ సంచలన వ్యాఖ్యలుచేసాడు. యోయో ఫిట్‌నెస్ టెస్ట్‌తోపాటు బోన్‌స్కాన్ టెస్ట్ డెక్సాను బిసిసిఐ ఈ ఏడాది జనవరినుంచి అమలుకు తెచ్చినేపథ్యంలో వీరు స్పందించాడు. టీమిండియాకు ఎంపికవ్వాలంటే తప్పనిసరిగా యోయోటెస్టు క్లియర్‌చేయాలన్న బిసిసిఐ షరతుపై తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. జట్టు ఎంపిక విషయంలో బిసిసిఐ అవలంభిస్తున్న ఫిట్‌నెస్‌ప్రమాణాలవల్ల కెరీర్‌లు నాశనమవుతాయని అన్నాడు.

మా జమానాలో యోయో టెస్టును తప్పనిసరి చేసుంటే చాలామంది దిగ్గజ ఆటగాళ్లు విఫలం అయ్యేవారని, వారికి జట్టులోస్థానం కూడా దక్కేది కాదన్నాడు. తాము క్రికెట్ ఆడే రోజుల్లో బిసిసిఐ స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టిసారించేదని ఇపుడు పరిస్థితి మరోలా ఉందన్నాడు. క్రికెటర్లుమ ంచి రన్నర్‌లు కావాలనుకుంటేక్రికెట్ ఆడాల్సిన పనిలేదని, వారితో మారథాన్‌లు ప్రాక్టీస్‌చేయిస్తే చాలని ఛలోక్తివిసిరాడు. ఆటగాళ్లు ఏవిభాగంలో అయినా రాణించాలంటే స్కిల్ డెవలప్‌చేసుకుంటే సరిపోతుందని, వెయిట్ లిఫ్టింగ్; రన్నింగ్ సిక్స్‌ప్యాక్ బాడీలపై అధికంగా ఫోకస్‌పెడితే గాయాలబారినపడి కెరీర్ అర్థంతంరగా ముగుస్తుందని సెహ్వాగ్ అన్నాడు. జిమ్‌లో సాధన, అధికబరువులు మోయడం వల్ల కెరీర్‌స్పాన్‌పెరుగుతుందనుకుంటే పొరపాటేనన్నాడు. దీనివల్ల గాయాలు మరింతపెరుగుతాయని వీరూ చెప్పాడు.

# మెస్సీకి ఫ్యాన్స్ తెచ్చిన తంటాలు



**బ్యూనస్‌ఎరీస్:** అర్జెంటీనా స్టార్ ఫుట్‌బాలర్ లియోనల్ మెస్సీకి చేదు అనుభవం ఎదురైంది. రెస్టారెంట్‌నుంచి ఇంటికివెళ్లే క్రమంలో ఒకేసారి అభిమానులు మీద పడటంతో ఆయన కాస్త ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. ఆ తర్వాత బౌన్సర్లు వారిని చెరదగొట్టడంతో మెస్సీ అక్కడినుంచి వెళ్లిపోయాడు. మెస్సీ తన భార్య పిల్లలతోకలిసి అర్జెంటీనా రాజధాని బ్యూన్ ఎరీస్‌లోని డాన్ జులియో రెస్టారెంట్‌వకు వచ్చాడు. తనకిష్టమైన ఫుడ్‌ను తిని అక్కడినుంచి బయలుదేరాననుకున్నాడు. అయితే అప్పటికే మెస్సీ వచ్చిన విషయం తెలుసుకున్న అభిమానులు రెస్టారెంట్ బయట గుమికూడారు రెస్టారెంట్‌నుంచి కారిడార్‌లోకి వచ్చిన మెస్సీ వారికి అభివాదంచేసాడు. ఈలోగా బయటకు వచ్చిన మెస్సీని అభిమానులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. దీనితో ఉక్కిరిబిక్కిరికి గురైన మెస్సీ భయపడి రెస్టారెంట్ లోపలికి వచ్చేసాడు. తర్వాత లోకల్‌పోలీసులు అక్కడికి చేరుకుని అభిమానులను చెదరగొట్టారు. తర్వాత పోలీసుల సాయంతో మెస్సీ అక్కడినుంచి వెళ్లిపోయాడు. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. మెస్సీ ఆడుతున్న పారిస్ సెయింట్ జెర్మన్ వరుస ఓటములు చవిచూస్తోంది. పార్‌క డెస్‌ప్రిన్సెస్ టోర్నీలో రెనెస్‌తో మ్యాచ్‌లో 2:0తో ఓటమి పాలయింది దీనికితోడు పిఎస్‌జీ మేనేజర్‌తో మెస్సీకి గొడవలు ఉన్నాయంటూ త్వరలోనే మెస్సీ పిఎస్జీ క్లబ్‌ను వీడనున్నట్లు వార్తలు వెల్లువలా వస్తున్నాయి.



# పాక్‌లో భారత్‌జట్టు ఆడేందుకు మోడీని రిక్వెస్ట్‌చేస్తా


## -మాజీ కెప్టెన్ షాహీన్ ఆఫ్రిదీ

**కరాచి:** ఆసియాకప్ 2023కి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుండగా పాక్‌గడ్డపై అడుగుపెట్టేందుకు బిసిసిఐ విముఖత వ్యక్తంచేస్తోంది. భారత క్రికెట్‌జట్టు తమ దేశంలో ఎలాగైనా అడుగుపెట్టాలని పాకిస్థాన్ కోరుతోంది. బిసిసిఐని ఒప్పించేందుకు పాక్‌క్రికెట్‌బోర్డు, మాజీ క్రికెటర్లు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. మాజీ ఆల్‌రౌండర్ షాహీన్ ఆఫ్రిది మాట్లాడుతూ భారత ప్రధానిమోడీని తాను అభ్యర్థిస్తానని చెప్పాడు. బిసిసిఐ ఎంతో బలమైన క్రికెట్‌బోర్డు అన్న ఆఫ్రిదీ భారత్ పాక్‌మధ్య సంబంధాలు సాధారణ స్థితికి వచ్చేందుకు బిసిసిఐ బాధ్యత తీసుకోవాలని కోరాడు. రెండుదేశాలమధ్య క్రికెట్‌మ్యాచ్‌కోసం తానుప్రధాని మోడీకి విజ్ఞప్తిచేస్తానని ఖతార్‌లోనిర్వమించిన లెజెండ్స్ లీగ్‌క్రికెట్ సందర్భంగా ఆఫ్రిదీ అన్నాడు. పిసిబి బలహీనంగా లేదన్న ఆఫ్రిదీ బిసిసిఐనుంచి కొన్ని జవాబులు రావాలన్నాడు. తన దృష్టిలో క్రికెట్ అత్యుత్తమ దౌత్యం అని రెండుజట్లు ఒకరికొకరు మద్దతిచ్చుకోవాలని ఆఫ్రిదీ ఆకాంక్షించాడు.

తనకు ఇప్పటికీ భారత జట్టులో మిత్రులున్నాన్న ఆఫ్రిదీ మేం కలిసినపుడు అనేక అంశాలను చర్చించుకుంటామన్నాడు. ఇటీవలే రైనాను కలిసినపుడు తనకు ఓ బ్యాట్ కావాలని అడిగితే ఆతడు ఇచ్చాడని పాక్ మాజీ కెప్టెన్ చెప్పాడు. తమదేశంలో భద్రతా సమస్యలు లేవని, ఇప్పటికే పలు విదేశీ జట్లు ఎలాంటి సమస్యల్లేకుండా పాక్‌లోపర్యటించాయని గుర్తుచేసాడు.

# చోక్సీపై 'రెడ్‌కార్నర్' పునరుద్ధరణకు సిబిఐ

**ముంబై, మార్చి 21:** పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.13వేల కోట్ల రుణం మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటూ పరారీలో ఉన్న మోహుల్ చోక్సీకి సంబంధించి కీలక పరిణామం కలకలం రేపింది. ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు లిస్ట్ నుంచి చోక్సీ పేరును తొలగించింది. దీంతో అతనిని స్వదేశానికి రప్పించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్న భారత దర్యాప్తుసంస్థలకు, ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బేనని విమర్శలు వెల్లువెత్తాయి. 2018 డిసెంబర్‌లో జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసును ఇంటర్‌పోల్ ఇప్పుడు ఉపసంహరించుకోవడం విశేషం. అంటే మోహుల్ చోక్సీ విదేశీ గడ్డపై దొరికితే అరెస్ట్ చేసే అధికారాన్ని భారత ప్రభుత్వం కోల్పోయినట్టే. అయితే తాజా పరిణామంపై సిబిఐ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన జారీచేయలేదు. పిఎన్‌బి స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మోహుల్ చోక్సీ దేశం విడిచి పారిపోయిన సంగతి విదితమే. పరారీలో ఉన్న మోహుల్ చోక్సీ పేరు ఇంటర్‌పోల్ డేటాబేస్ ఆఫ్ రెడ్ నోటీసుల నుంచి తొలగించారు. లియోన్ హెడ్ క్వార్టర్ల ఏజెన్సీకి చోక్సీ అప్పీల్ మేరకు చోక్సీ పేరును రెడ్‌లిస్ట్‌లో చేర్చిన నాలుగేళ్ల తర్వాత ఇంటర్‌పోల్ తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ పరిణామంపై కాంగ్రెస్ కేంద్రంపై విమర్శలు గుప్పించింది. అయిదేళ్ల నుంచి పరారీలో ఉన్న చోక్సీని ఇండియాకు ఎప్పుడు రప్పిస్తారంటూ కాంగ్రెస్ ట్విట్టర్ ద్వారా మోడీ ప్రభుత్వంను ప్రశ్నించింది. 2018లో డిసెంబరు రెడ్ కార్నర్ నోటీసు జారీఅయింది. నాలుగేళ్ల తర్వాత మోహుల్ చోక్సీని రెడ్ కార్నర్ నోటీసును ఇంటర్‌పోల్ తొలగించింది. తాజా నివేదికల ప్రకారం ఆ నోటీసు ఇప్పుడు ఇంటర్‌పోల్ వెబ్‌సైట్‌లో అందుబాటులోలేదు. మంగళవారం ఉదయం 8 గంటల నాటికి, మొత్తం రెడ్ నోటీసుల సంఖ్య 7023కి చేరింది. ఇంటర్‌పోల్‌లో 195 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. ఇంటర్‌పోల్ రెడ్ నోటీసు అనేది అప్పగించడం, లొంగిపోవడం లేదా ఇలాంటి చట్టపరమైన చర్యలు పెండింగ్‌లో ఉన్న వ్యక్తిని గుర్తించి, తాత్కాలికంగా అరెస్టు చేయమని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చట్టాన్ని అమలు చేసేవారికి చేసే అభ్యర్థన. రెడ్ నోటీసు అరెస్ట్ వారెంట్‌తో సమానం కాదు. అయితే సంబంధిత వ్యక్తిని అరెస్టు చేయాలా వద్దా అనేదానిపై సభ్యదేశాలు తమ స్వంత చట్టాలను వర్తింపచేయాలి. అనేక సందర్భాల్లో నిందితుడిని కోరుకున్న దేశానికి అప్పగిస్తారు.



# ముంద్రా పివిసి ప్రాజెక్టుపై అదానీ క్లారిటీ

**ముంబై, మార్చి 21:** హిండెన్‌బర్గ్ నివేదిక విడుదల తర్వాత అదానీ గ్రూపు కంపెనీల్లో ఏర్పడిన సంక్షోభం అందరికీ తెలిసిందే. లక్షల కోట్ల మేర నష్టపోవాల్సి వచ్చింది. వివిధ డీల్స్‌ను స్వయంగా వదులు కోవాల్సిన పరిస్థితి దాపురించింది. ఈ నేపథ్యంలో ముంద్రాలో చేపట్టిన పివిసి ప్రాజెక్టు నుంచి కూడా అదానీ గ్రూపు తప్పుకుంటోందని కూడా సమాచారం. అయితే దీనిపై కంపెనీ ప్రతినిధి వివరణ ఇచ్చారు. ముంద్రా పెట్రో కెమికల్స్ లిమిటెడ్‌కు సంబంధించిన గ్రీన్ పివిసి ప్రాజెక్టును పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నట్లు అదానీ గ్రూప్ తెలిపింది. ఫైనాన్షియల్ కోజర్ వల్ల సైట్‌లో నిర్మాణ కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేసినట్లు స్పష్టం చేసింది. ఈ వ్యవహారం ఆర్థిక సంస్థల వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించింది. ముందుగా నిర్ణయించిన సమయానికే కంప్లీట్ చేయనున్నట్లు చెప్పింది. 2021 గుజరాత్‌లోని కచ్ జిల్లాలో అదానీ పోర్ట్స్, స్పెషల్ ఎకనామిక్ జోన్ వద్ద గ్రీన్ ఫీల్డ్ కోల్-టు-పివిసి ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ అనుబంధసంస్థ ముంద్రా పెట్రోకెమ్ లిమిటెడ్‌ను నెలకొల్పింది. అయితే గ్రూప్‌పై వచ్చిన ఆరోపణల వల్ల దాదాపు 35వేల కోట్ల విలువైన పెట్రో కెమికల్ ప్రాజెక్టును ఆపేస్తున్నట్లు తెలిసింది. ఇటీవల మార్కెట్ పరిణామాల ఆధారంగా ఇంజినీరింగ్ డిజైన్, ఫైనాన్షియల్ క్లోజర్ సహా ఇతర కార్యకలాపాలను సాధ్యమైనంత త్వరగా కొనసాగించాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు కంపెనీ ప్రతినిధి తెలిపారు. మరో 6 నెలల్లో అక్కడ పనులు ప్రారంభం అవుతాయని భావిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో మార్కెట్లో రూమర్లకు చెక్ పెట్టినట్లయింది.



# అదానీ గ్రూప్ స్టాక్స్ ర్యాలీ

**ముంబై, మార్చి 21:** అదానీ గ్రూప్ షేర్లు మంగళ వారం భారీగా పెరిగాయి. గ్రూప్‌లోని 10 లిస్టెడ్ స్టాక్స్ బూమ్‌తో ట్రేడవుతున్నాయి. జనవరిలో హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చిన తర్వాత అదానీ గ్రూప్ చాలా నష్టపోయింది. నివేదిక వచ్చిన తర్వాత, గ్రూప్‌లోని కొన్ని షేర్లు 80శాతం వరకు పడిపోయాయి. ఈ స్టాక్‌లలో తర్వాత రికవరీ కనిపించినప్పటికీ పూర్తిస్థాయిలో రికవరీ కాలేదు. ఇటీవల అదానీ గ్రూప్ గుజరాత్‌లో రూ.34,900 కోట్ల విలువైన కెమికల్ ప్రాజెక్టు పనులను నిలిపివేయాల్సి వచ్చింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 0.71శాతం, అదానీ గ్రీన్ 5.0శాతం, అదానీ పోర్ట్స్ 0.19 శాతం, అదానీ పవర్ 1.6శాతం అదానీ ట్రాన్స్‌మిషన్ 0.6శాతం, అదానీ విల్మార్ 0.3శాతం, అదానీ టోటల్ గ్యాస్ 0.7శాతం, ఎసిసి సిమెంట్ 1.27శాతం, అంబుజా సిమెంట్ 1.22శాతం, ఎన్‌డిటివి 1.03శాతం పెరిగింది. అదానీగ్రూప్ కంపెనీలకు సంబంధించి హిండెన్‌బర్గ్ లేవనెత్తిన అంశాలపై విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీ హిండెన్‌బర్గ్ లేవనెత్తిన అంశాలపై విచారణ చేపట్టింది. అదానీ గ్రీన్ స్టాక్ మంగళవారం అప్పర్ సర్క్యూట్‌లో లాక్ అయింది. ఈ స్టాక్ జనవరిలో 60శాతం మేర కుప్పకూలింది. జనవరి 10న ఈ స్టాక్ రూ.2,176 ఉంది. హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత రూ.462లకు పడిపోయింది. ఈ స్టాక్‌లో ఇప్పుడు రికవరీ కనిపిస్తోంది. ఈ స్టాక్ ప్రస్తుతం రూ.891 వద్ద కొనసాగుతోంది.



# 14లక్షలకు పెరిగిన పిఎఫ్ చందాదారులు

**న్యూఢిల్లీ, మార్చి 21:** పిఎఫ్ చందాదారులుగా కొత్తగా 14.86 లక్షల మంది చేరారు. ఇందుకు సంబంధించి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ప్రకటన చేసింది. ఈ 14.86 లక్షల మంది సభ్యులలో దాదాపు 7.77 లక్షల మంది కొత్త సభ్యులు ఉన్నారు. కొత్తగా చేరిన సభ్యులలో, అత్యధికంగా 2.26 లక్షల మంది సభ్యులు 18-21 సంవత్సరాల వయస్సు గల వారు ఉన్నారు. 22-25 సంవత్సరాల వయస్సు గలవారు 2.06 లక్షల మంది ఉన్నారు. దాదాపు 3.54 లక్షలమంది సభ్యులు ఇపిఎఫ్ఒ పరిధికి దూరంగా ఉన్నారని, ఇది గత నాలుగు నెలల్లో కనిష్టస్థాయి అని మంత్రిత్వ శాఖ వివరించింది. 2023 జనవరిలో 2.87 లక్షల మంది మహిళా సభ్యులు నమోదు చేసుకున్నారని, అందులో 1.97 లక్షల మంది కొత్త సభ్యులుగా ఉన్నారని మంత్రిత్వ శాఖ పేర్కొంది. మొత్తం మహిళా సభ్యుల్లో 68.61 శాతం మంది మహిళలు తొలిసారిగా ఇపిఎఫ్ఒ పరిధిలోకి వచ్చారని పేర్కొంది. మహారాష్ట్ర నుంచి ఇపిఎఫ్ఒ కొత్తగా చేరినవారిలో ఎక్కువగాఉన్నారు. ఈ రాష్ట్రం జనవరి నెలలో ఇపిఎఫ్ఒ వాటాదారుల ఖాతా కు మొత్తం 22.73 శాతం సభ్యులుచేరారు. ఆ తర్వాత కర్ణాటక రెండో స్థానంలో ఉంది. జనవరి నెలలో ఇపిఎఫ్ఒ చందాదారులుగా చేరిన వారిలో మ్యాన్ పవర్ సప్లయర్లు, సాధారణ కాంట్రాక్టర్లు, సెక్యూ రిటీ సర్వీసెస్, మిక్స్‌డ్ యాక్టివిటీస్ ఉన్న ఉద్యోగులు 40.64శాతంగా ఉన్నారు. ఇక చాలా మంది ఉద్యోగులు ఉద్యోగం మారినప్పుడు పిఎఫ్‌కు సంబంధించి కొత్త ఖాతా తెరుస్తారని, అలాంటి సందర్భాల లో పాత పిఎఫ్ ఖాతాను కొత్త ఖాతాతో అనుసంధానించుకోవాలని సూచిస్తున్నారు. పిఎఫ్ వడ్డీని ప్రభుత్వం చెల్లిస్తోంది. అయితే ఇప్పటికీ చాలా మందికి వడ్డీ జమకాలేదు. దీనిపై చాలా మంది సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేస్తు న్నారు.




# పెరుగుతూ పోతున్న పసిడి ధరలు

**ముంబై, మార్చి 21:** బంగారం ధరలు గత కొద్ది రోజులుగా పెరుగుతూ రూ.60వేల మార్కును దాటింది. అయితే మంగళవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారానికి రూ.200, 24 క్యారెట్ల బంగారానికి రూ.220 మేర పెరిగింది. ఇక అంతర్జాతీయ మార్కెట్లోనూ పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. దేశీయంగానూ బంగారం ధరలు కొనుగోలు చేయలేనంతగా పెరిగిపోతున్నాయి. హైదరాబాద్‌లో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారానికి రూ.55వేలు, 24 క్యారెట్లకు రూ.60లుగా కొనసాగుతోంది. ఢిలీలలో 22క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,150, 24 క్యారెట్ల బంగారానికి రూ.60,150గా ఉంది. ముంబైలో 10 గ్రాములు 22 క్యారెట్ల బంగారానికి రూ.55వేలుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.60వేలుగా కొనసాగుతోంది. ఇక విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, తిరుపతిలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55 వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60 వేలుగా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,050గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,050లుగా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగా రం ధర 55,700 రూపా యలుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,770లుగా ఉంది. చెన్నైలో మాత్ర మే కాకుండా కోయంబత్తూరు, మధురై, సేలం, తిరుచ్చి, వేల్లూరు, తిరుపూర్, తిరునవ్వేలి, ఈరోడ్‌లలో కూడా 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 60,770రూపాయలుగా నమోదైంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.